**మంచిమాట**

నీ జీవితంలో రంగులు వెలిసిపోయినప్పుడు నీ చుట్టూ ఉన్నవాళ్ళ అసలు రంగు బయటపడుతుంది. తట్టుకుని నిలబడు చాలు. నీ జీవితంలో ఇంద్రధనుస్సు తప్పక విరుస్తుంది.

నిజాల నిగ్గు తేల్చే

# చర్చ

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 28 సంచిక : 94 మంగళవారం, డిసెంబర్ 30, 2025 , పేజీలు - 12 వెల : 2/-

# తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

**హాజరైన సిఎం రేవంత్, విపక్షనేత కెసిఆర్**

**కెసిఆర్‌కు నమస్కరించి ఆరోగ్యంపై సిఎం వాకబు**

**కెసిఆర్‌ను కలిసి పలకరించిన మంత్రులు**

**కెసిఆర్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు**

**అసెంబ్లీ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు**



**హైదరాబాద్,డిసెంబర్ 29 :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముందుగా సంతాప తీర్మానాలు ప్రవేశపెట్టారు. దివంగత నేత రాంరెడ్డి, దామోదర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డికి సభ సంతాపం ప్రకటించింది. మరోవైపు పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మాజీ సర్పంచ్‌లు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అసెంబ్లీ ముట్టడికి మాజీ సర్పంచ్‌లు ముట్టడిస్తారనే సమాచారంతో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. అలాగే అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో మూ డంచెల భద్రత ఏర్పాటు చేశారు. దాదాపు వెయ్యి మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ సమావేశాలకు సీఎం రేవంత్‌రెడ్డి, ప్రతిపక్ష నేత కేసీఆర్ తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. కేసీఆర్ వద్దకు రేవంత్‌రెడ్డి వెళ్లి బాగున్నారా అని పలకరించారు. ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ ఆయనకు పలకరించి అభివాదం మిగతా2లో...




## ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో మంటలు

**విశాఖపట్నం,డిసెంబర్ 29:** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి వద్ద ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో విశాఖ నుంచి విజయవాడ వైపు వెళ్లే పలు రైళ్లతో పాటు విశాఖకు రావాల్సిన మరికొన్ని ఆలస్యంగా నడుస్తున్నాయి. విశాఖ నుంచి విజయవాడ వైపు వెళ్లాల్సిన ఉదయ్ ఎక్స్‌ప్రెస్, పూరీ-తిరుపతి, ఈస్ట్‌కోస్ట్, బెంగళూరు హంసఫర్, షాలిమార్-చర్లపల్లి(18045), విశాఖ-లింగంపల్లి (12805), విశాఖ-గుంటూరు మిగతా2లో...

## ఆరావళిపై ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రం స్టే

**కొత్తకమిటీతో ఆరావళిపై అధ్యయనానికి ఆదేశం**



**న్యూఢిల్లీ,డిసెంబర్ 29:** ఆరావళి పర్వత శ్రేణుల్లో మైనింగ్ వివాదంపై సిజెఐ జస్టిస్ సూర్యకాంత నేతృత్వంలో సోమవారం విచారణ సందర్భంగా కీలక నిర్ణయం ప్రకటించింది. గతంలో ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కు తీసుకుంది. ఇటీవల ఆరావళి కొండలకు ఆమోదించిన నిర్వచనాలకు సంబంధించిన కొన్ని వివరణలు అవసరమని సుప్రీం కోర్టు సోమవారం పేర్కొంది, అదే సమయంలో ఈ అంశంపై గత నెలలో జారీ చేసిన తీర్పుపై స్టే విధించింది. గతంలో అధికారులతో కూడిన కమిటీ చేసిన సిఫార్సుల పర్యావరణ ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి మిగతా2లో...


## కొండగట్టుకు రానున్న పవన్ కళ్యాణ్

**3న డిప్యూటీ సిఎం షెడ్యూల్ ఖరారు**

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం**




## ప్రాణాంతకంగా చైనా మాంజా



చైనా మాంజా తగిలి యువకుడి గొంతుకు గాయం

**హైదరాబాద్,డిసెంబర్ 29:** హైదరాబాద్ నగరంలో చైనా మాంజా ఆందోళన కలిగిస్తోంది. చైనా మాంజాలు ప్రాణాలు తీస్తున్నాయనే మిగతా2లో...



## వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్ పోటీలు

**సత్తా చాటిన కోనేరు హంపి, అర్జున్ ఎరిగైసి**

**ఎక్స్ వేదికగా అభినందించిన సిఎం చంద్రబాబు**

**అమరావతి,డిసెంబర్ 29 :** ఎఫ్ఐడీఈ వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన చెస్ క్రీడాకారులు కోనేరు హంపి, అర్జున్ ఎరిగైసి తమ సత్తా చాటారు. ఈ పోటీల్లో వీరు కాంస్య మిగతా2లో...

## పాలమూరుకు బీఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం

**పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో నిర్లక్ష్యం**

**డీపీఆర్ ఆమోదం పొందకముందే రూ. 20,641 కోట్లు ఖర్చు**

**పైగా 90శాతం పనులు పూర్తయ్యాయనే దుష్ప్రచారం**


**సాగునీటి జలాలపై చర్చలో మండిపడ్డ మంత్రి ఉత్తమ్**



**హైదరాబాద్,డిసెంబర్ 29 :** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన తీరుపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు బీఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం జరిగిందని, ఇప్పుడు తమ ప్రభుత్వంపై బురద జల్లడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సాగునీటి జలాలపై చర్చ జరిగింది. చర్చలో భాగంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు.ప్రాజెక్టు నిర్మాణంలో బీఆర్ఎస్ ప్రభుత్వ చేతకానితనాన్ని మంత్రి ఎండగట్టారు. 2015లో ఈ ప్రాజెక్టు కోసం జీవో జారీ చేసినప్పటికీ, కేంద్ర జల సంఘానికి డీపీఆర్ సమర్పించడానికి నాటి ప్రభుత్వానికి ఏడేళ్ల మూడు నెలల సమయం పట్టిందని ఎద్దేవా చేశారు. ఆశ్చర్యకరంగా, డీపీఆర్ ఆమోదం పొందకముందే రూ. 20,641 కోట్లు ఖర్చు చేశారని, ఇది వారి పాలనలోని అస్తవ్యస్త విధానాలకు నిదర్శనమని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం లక్ష కోట్లు ఖర్చు పెట్టి, దాని సామర్థ్యాన్ని 2 టీఎంసీల నుంచి 3 టీఎంసీలకు పెంచిన కేసీఆర్.. పాలమూరు రంగారెడ్డి విషయంలో మాత్రం వివక్ష చూపారని ఉత్తమ్ ఆరోపించారు. మిగతా2లో...

## తిరుమలలో భారీగా ఏర్పాట్లు

**మరోమారు పరిశీలించిన ఛైర్మన్**



**తిరుమల,డిసెంబర్ 29:** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని తిరుమలలో ఉత్తర ద్వార దర్శనానికి తితిదే విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. వేకువజామునే వివిఐపిల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.నేటి నుంచి శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించనున్నారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా తిరుమలకు రానున్నారు. ఈ నేపథ్యంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. తితిదే సీవీఎస్వో, జిల్లా ఎస్పీ, చీఫ్ ఇంజినీర్, పలు విభాగాల అధికారులు బీఆర్ నాయుడు వెంట ఉన్నారు. శిలాతోరణం, కృష్ణతేజ, ఏటీజీహెచ్ క్యూలైన్ మిగతా2లో...

## యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో సంక్షేమ పథకాలు

**ప్రతి గడపకు చేరేలా బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్'**

**అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి కోమటిరెడ్డి**



**హైదరాబాద్,డిసెంబర్ 29 :**ఇవాళ తెలంగాణ గర్వించదగ్గ రోజు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'ప్రజా ప్రభుత్వం' దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఒక అద్భుతమైన ప్రయోగానికి శ్రీకారం చుట్టిందని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ ఎలా చేరుతున్నాయో ప్రపంచానికి చాటిచెప్పే బాధ్యతను మన యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో పెట్టాం అన్నారు.తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహించిన ఈ 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్' కేవలం ఒక పోటీ మాత్రమే కాదు.. ఇది మన యువత మేధస్సుకు, సృజనాత్మకతకు ఒక గొప్ప వేదికన్నారు. రాష్ట్రం నలుమూలల నుండి, ముఖ్యంగా మారుమూల గ్రామాల నుండి వచ్చిన ఎంట్రీలను చూస్తుంటే నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. మిగతా2లో...

## ఫిరాయింపు ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్‌లో డోర్స్ క్లోజ్

**సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ**

**అందుకు ఎంపిటిసి, జడ్పిటిసిలపై వెనకడుగు**

**తెలంగాణ తెచ్చిన నేతగా కెసిఆర్‌ను గౌరవించాలి**

**మీడియా చిట్‌చాట్‌లో బిఆర్ఎస్ నేత కెటిఆర్**



## ఆరావళిపై ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రం స్టే

(మొదటి పేజీ తరువాయి)

నిపుణుల కమిటీ ఏర్పాటు చేస్తామని కోర్టు పేర్కొంది. ఆరావళి కొండల నిర్వచనంపై దాఖలైన సమస్యపై సుమోటో కేసులో కోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. 100 మీటర్లలోపు ఎత్తు ఉన్న ఆరావళి పర్వతాల వద్ద మైనింగ్‌కు గతంలో అనుమతులు ఇచ్చింది సుప్రీంకోర్టు. తాజాగా గతంలో ఇచ్చిన ఆదేశాలపై స్టే విధిస్తూ నేడు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. పర్యావరణపరంగా పలు రాష్ట్రాలకు రక్షణ కవచంగా ఉన్న ఆరావళి పర్వతాలపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిర్వచనానికి సుప్రీంకోర్టు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. అయితే ఈ కొత్త నిర్వచనం జాతీయస్థాయిలో దుమారం రేపుతోంది. ఈ క్రమంలో తాజాగా సుప్రీంకోర్టు స్పందించింది. గత నెల తాను ఇచ్చిన ఆదేశాలను సోమవారం నిలిపివేసింది. 'కోర్టు ఆదేశాలు, కమిటీ సిఫార్సులు నిలిపివేయడం అవసరమని మేం భావిస్తున్నాం. కొత్త కమిటీ ఏర్పాటయ్యేవరకు ఈ స్టే అమల్లో ఉంటుంది' అని ధర్మాసనం పేర్కొంది. కొత్త నిపుణుల బృందాన్ని ఏర్పాటుచేయాలని ఆదేశించడంతో పాటు కేంద్ర ప్రభుత్వం, సంబంధిత రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జనవరి 21కి వాయిదా వేసింది. దేశంలోనే అతిపురాతన పర్వతశ్రేణి ఆరావళి. ఇక్కడ అక్రమంగా పొందిన అనుమతులతో అడ్డగోలుగా మైనింగ్ జరుగుతోందని ఎప్పటినుంచో ఆందోళన ఉంది. ఇలాంటి సమయంలో 100 మీటర్లు... అంటే 328 అడుగుల కంటే ఎక్కువ ఎత్తున్నవి మాత్రమే పర్వతాలంటూ కేంద్రం కొత్త నిర్వచనం చెప్పింది. 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న కొండల్లో మైనింగ్‌కు అనుమతించింది. దీనివల్ల హరియాణా, రాజస్థాన్, గుజరాత్, దిల్లీకి ముప్పు తప్పదని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆరావళి పర్వత శ్రేణులు ఉన్న రాష్ట్రాలు కొత్తగా మైనింగ్ లీజులేవీ ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిషేధం విధించింది. గుజరాత్ నుంచి జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) వరకూ విస్తరించి ఉన్న ఆరావళి పర్వత శ్రేణుల సమగ్రతను పరిరక్షించేందుకు, గనుల అక్రమ తవ్వకాలను అడ్డుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్న సంగతి తెలిసిందే.

విచారణ సందర్భంగా తాత్కాలిక దరఖాస్తు దారుల ప్రవర్తనపై సీజెఐ తీవ్ర అసంతృప్తి చెందారు. ఆరావళి పర్యతాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని, పర్యావరణ ముప్పునకు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని కమిటీకి సూచించింది.

ఈ కేసు ను జనవరి 21న వివరణాత్మకంగా విచారణ చేపట్టా లని కోర్టు ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసి టర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు.

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. సంతాప తీర్మానాల అనంతరం కేసీఆర్ సభ నుంచి వెళ్లిపోయారు. జీహెచ్‌ఎంసీలో ఓఆర్ఆర్ పరిధిలోని మున్సిపాలిటీల విలీనం, జీహెచ్ఎంసీ పరిధి పెరిగినందున వార్డుల సంఖ్య 150 నుంచి 300కి పెంపు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపు, తెలంగాణ జీఎస్టీ సవరణ, ఉద్యోగుల హేతుబద్ధీకరణ తదితర అంశాలకు చట్టబద్ధత కల్పించనున్నారు. తొలిరోజు సభ వాయిదా అనంతరం బీఏసీ సమావేశం నిర్వహించనున్నారు. శాసనసభ, మండలి ఎన్నిరోజులపాటు నిర్వహించాలనేదానిపై నిర్ణయం తీసుకోనున్నారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. సభ ప్రారంభమైన ఐదు నిమిషాల్లోనే బీఆర్ఎస్ అధినేత తిరుగుపయనం అయ్యారు. సంతాప తీర్మానాలు ముగిసిన వెంటనే కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. కాగా.. కేసీఆర్ సోమవారం ఉదయం నందినగర్‌లోని నివాసం నుంచి అసెంబ్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎంకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. ఆపై కేసీఆర్‌ను ఎమ్మెల్యేలు సభలోకి తీసుకెళ్లారు. కేసీఆర్ వెళ్లిన కాసేపటికే తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. మిగతా సభ్యులు అందరికంటే ముందుగానే కేసీఆర్ వెళ్లి తన చైర్‌లో కూర్చున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ హాల్లోకి రాగానే కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. అలాగే సీఎం తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. ఆపై సభ ప్రారంభం కాగానే కొద్దిసేపు మాత్రమే సభలో ఉన్నారు కేసీఆర్. తర్వాత మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు బయటికి వచ్చారు. అనంతరం అసెంబ్లీ నుంచి తిరిగి నందినగర్ నివాసానికి గులాబీ బాస్ వెళ్లిపోయారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కేసీఆర్ దగ్గరకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ దగ్గరికి వెళ్ళి బాగున్నారా అని సీఎం పలకరించగా.. తిరిగి బాగున్నాను అంటూ రేవంత్‌కు కేసీఆర్ సమాధానం ఇచ్చారు. అలాగే కేసీఆర్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, ఆది శ్రీనివాస్ పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సీపీఐ ఎమ్మెల్యే కునమనేని సాంబశివరావు కలిసి కరచాలనం చేశారు. దక్షిణ తెలంగాణకు జీవనాడి అయిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు గురించి అసెంబ్లీలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, అవసరమైతే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని ప్రధాన ప్రతిపక్షం డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో అధికార పక్షం అప్రమత్తమైనట్టు తెలిసింది. సాగునీటిపై షార్ట్ డిస్కషన్‌ను అనుమతించి సాధ్యమైనంత వరకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరణతోనే నెట్టుకురావాలని నిర్ణయించినట్టు తెలిసింది. అసెంబ్లీ సమావేశాలను ఎక్కువ రోజులు సాగదీయకుండా రెండు, మూడు రోజుల్లోనే ముగించాలనే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. ఇదిలా ఉండగా, అసెంబ్లీ చరిత్రలో మొదటిసారిగా జ్యుడీషియరీ క్యాడర్ నుంచి వచ్చిన అధికారి ఆర్ తిరుపతి అసెంబ్లీ కార్యదర్శి హోదాలో శాసనసభను నడిపించబోవడం విశేషం. ఇప్పటి వరకు అసెంబ్లీ

## పాలమూరుకు బీఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం

(మొదటి పేజీ తరువాయి)

పాలమూరు సామర్థ్యాన్ని 2 టీఎంసీల నుంచి 1 టీఎంసీకి తగ్గించారని దుయ్యబట్టారు. అంతేకాకుండా, ప్రాజెక్టు పనులను ఉద్దేశపూర్వకంగానే నెమ్మదిగా చేయాలని నాటి రాజకీయ పెద్దలు అధికారులకు ఆదేశాలు ఇచ్చారని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే నాటికి 90 శాతం పనులు పూర్తయ్యాయని ఆ పార్టీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని మంత్రి ఖండించారు. అసలు ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 70,000 కోట్లకు పైగా ఉంటే, బీఆర్ఎస్ హయాంలో జరిగింది కేవలం రూ. 27,000 కోట్ల పనులు మాత్రమే. ఇది 90 శాతం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. పెండింగ్ ప్రాజెక్టులైన కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా వంటి వాటిని కూడా తొమ్మిదిన్నరేళ్లలో పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎన్ని ఆటంకాలు సృష్టించినా, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును తమ ప్రభుత్వం 90 టీఎంసీల సామర్థ్యంతోనే పూర్తి చేసి తీరుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటి వరకు తాము అధికారంలోకి వచ్చాక 11 పంపుల ఇన్‌స్టాలేషన్ పూర్తి చేశామని, ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో మాజీమంత్రి హరీశ్‌రావుపై మంత్రి ఉత్తమ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇరిగేషన్‌లో తానే మాస్టర్‌నని ఆయన అనుకుంటున్నారని విమర్శించారు. హరీశ్‌రావుకు అంత అహంకారం ఎందుకని ప్రశ్నించారు. ఎవరి హయాంలో ఏం జరిగిందో అంతా బయటపెడతామని స్పష్టం చేశారు. కృష్ణా జలాల్లో తాము 90టీఎంసీలు డిమాండ్ చేశామని చెప్పుకొచ్చారు. తాము 45 టీఎంసీలు మాత్రమే అడిగామని హరీశ్‌రావు దుష్ప్రచారం చేశారని ౖ÷ర్ అయ్యారు. అబద్దాల పునాదులపై బీఆర్ఎస్ బతుకుతోందని ఎద్దేవా చేశారు. ఒక అబద్దాన్ని పదే పదే చెబుతూ.. అదే నిజం అవుతుందనుకుంటున్నారని మండిడ్డారు. సీడబ్ల్యూకి రాసిన లేఖలో ఓ పేరాగ్రాఫ్‌ను అవుటాఫ్ కాంటెక్స్ట్ తీసుకొస్తున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా తానెందుకు లేఖ రాస్తానని ప్రశ్నించారు. సీడబ్ల్యూకి రాసిన లేఖలో ఒక భాగాన్నే చూపిస్తున్నారని.. కృష్ణా బేసిన్‌పై అసెంబ్లీలో ప్రెజెంటేషన్‌కు తాము సిద్ధమని స్పష్టం చేశారు. మేడిగడ్డ పునర్నిర్మాణం పనులకు డెడ్‌లైన్ పెట్టామని పేర్కొన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీఆర్ఎస్ నేతల చేతకాని తనాన్ని తమపై రుద్దవద్దని హితవు పలికారు. వారు ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. సాగునీటి జలాలపై డీపీఆర్‌ను కేంద్రానికి పంపడానికి ఏడేళ్ల సమయం ఎందుకు తీసుకున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. డీపీఆర్ పంపే సమయానికి రూ. 21 వేల కోట్లు ఖర్చు చేశారని చెప్పుకొచ్చారు. ఉమ్మడి పాలమూరు, నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు.. అన్యాయం చేస్తున్నామంటూ బీఆర్ఎస్ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్‌లో డోర్స్ క్లోజ్

**హైదరాబాద్,డిసెంబర్ 29 :** అసెంబ్లీ శీతాకాల సమావేశాల వేళ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎటూ కాకుండా పోయారని విమర్శించారు. వారు ఏ పార్టీలో ఉన్నారో కూడా చెప్పుకోలేకపోతున్నారని అన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్‌లో డోర్స్ క్లోజ్ అయ్యాయని స్పష్టం చేశారు. ఫిరాయించిన ఎమ్మెల్యేల స్థానంలో కొత్తవారికి అవకాశమిస్తామని కేటీఆర్ తెలిపారు. గ్రౌండ్‌లో బీఆర్ఎస్‌కు మంచి పట్టు ఉందని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలిందని పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 40 శాతం ఫలితాలు వచ్చాయని గుర్తుచేశారు. పాలమూరు-రంగారెడ్డి విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి రంధ్రాన్వేషణ వల్ల రాష్ట్రానికే నష్టమని కేటీఆర్ అన్నారు. అనుమతులు దృష్టిలో ఉంచుకుని తాగునీటి పేరుతో పనులు చేశామని చెప్పారు. కేసీఆర్ చిత్తశుద్ధిని కాళేశ్వరం విషయంలో చూడాలన్నారు. పార్టీని వదిలి వెళ్లిన నేతలను మళ్లీ తీసుకోవాల్సిన అవసరం లేదన్నది తన అభిప్రాయమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఆర్ఎస్‌ను కాదని భాజపాలోకి వెళ్లిన నేతల నియోజకవర్గాల్లో ఎన్ని సర్పంచ్ స్థానాలు గెలిచారో చూశాం కదా! నేతల బలం లేకున్నా మా కార్యకర్తలు సర్పంచ్‌లను గెలిపించుకున్నారు. 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని న్యాయస్థానంలో పోరాడుతున్నాం.. వారితో మాకేం సంబంధం?వారి విషయంలో సీఎం మాటలు విడ్డూరంగా ఉన్నాయి. ఫైనాన్స్ కమిషన్ నిధుల కోసమే తప్పనిసరి పరిస్థితుల్లో మున్సిపల్ ఎన్నికలు అంటున్నారు. ప్రజల్లో ప్రభుత్వ పరిస్థితి బాగోలేదు. కడియం నా గురించి ఏం మాట్లాడతారు? వాస్తవాలు దాచలేరు కదా! పోచారం ఈ వయసులో ఏం సాధించారు? గౌరవం నిలబెట్టుకోవాలి కదా అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మాజీ సీఎం కేసీఆర్‌ను సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో పలకరించడంపై కేటీఆర్ స్పందించారు. తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కేసీఆర్ పట్ల తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్కరికి గౌరవం ఉంది. ముఖ్యమంత్రి సభలో కేసీఆర్‌ను కలిసేంత సంస్కారం ఉంటే చాలు. ఇదే సంస్కారం బయట మాటల్లో ఉంటే బాగుంటుంది. రాజకీయ ప్రత్యర్థులు ఒకరినొకరు పలకరించుకునేంత సానుకుల వాతావరణం ఉంటే మంచిదేనని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## కమ్యూనిస్టులను లేకుండా చేసే కుట్ర

### - కేంద్రం తీరుపై మండిపడ్డ కూనంనేని



**హైదరాబాద్,డిసెంబర్ 29:** కమ్యూనిస్టులు లేకుండా చేయాలనే కుట్రతో కేంద్రంలోని పాలకులు యోచిస్తున్నారని, అందుకే మావోయిస్టులను సైతం డెడ్‌లైన్ పెట్టి మరీ చంపుతున్నారని సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. ప్రకృతి సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టడం దుర్మార్గంమైన చర్యని, కేంద్రంలోని మోదీ సర్కార్ ప్రజల కోసమా అదానీ, అంబానీలాంటి కుబేరుల కోసమా తేల్చాలని కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆపరేషన్ల పేరుతో సాగిస్తున్న నిర్బంధాలపై ప్రజా తిరుగుబాటు ఉద్యమాలు తప్పవన్నారు. మతాలు, కులాల పేరుతో కాషాయం పార్టీ దేశంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తూ ప్రజల మాన, ప్రాణాలతో చెలగాటం ఆడుతోందన్నారు. అడవుల్లో నిక్షిప్తమైన అపార ఖనిజ సంపదను కాజేసేందుకు, అధికారాన్ని అడ్డుపెట్టుకుని బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తూ మావోయిస్టు నేతలను హతమార్చడం సరైంది కాదన్నారు. శాంతి చర్చలకు సిద్ధమని చెబుతున్నప్పటికీ ఈ మారణ హోమానికి తెగబడటం పైచాచికమని, మావోయిస్టుల హత్యలపై న్యాయ విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో మంటలు

(మొదటి పేజీ తరువాయి)

(17240) ఎక్స్‌రైళ్లు 3-4 గంటలు ఆలస్యమయ్యాయి. విశాఖకు రావాల్సిన గోదావరి, తిరుపతి-హావ్‌డా కూడా ఆలస్యంగా నడుస్తున్నాయి. ఎలమంచిలిలో ఆగే రైళ్లను అధికారులు విశాఖలో నియంత్రించి పంపుతున్నారు. ఎలమంచిలిలో స్టాప్ లేని వాటిని యథావిధిగా పంపిస్తున్నారు. వందేభారత్, జన్మభూమి సూపర్‌ఫాస్ట్ రైళ్లు విశాఖ నుంచి యథావిధిగా బయల్దేరాయి. పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తుండటంతో అనకాపల్లి రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. సింహాద్రి, జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌ల కోసం పెద్ద ఎత్తున నిరీక్షిస్తున్నారు. ఎలమంచిలిలో జనరల్ టికెట్లను రైల్వే అధికారులు నిలిపివేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ప్రయాణికులకు సూచించారు. రైలు ప్రమాదం నేపథ్యంలో పలు స్టేషన్లలో హెల్ప్‌లైన్ నంబర్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఏర్పాటు చేశారు. రైళ్ల సమాచారానికి సంబంధించిన వివరాలను కాల్ చేసి తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

## కొండగట్టుకు రానున్న పవన్ కళ్యాణ్

**జగిత్యాల,డిసెంబర్ 29:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టును సందర్శించనున్నారు. జనవరి మూడో తేదీన డిప్యూటీ సీఎం కొండగట్టుకు రానున్నారు. ఈ సందర్భంగా ఆయన కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ మేరకు పవన్ కళ్యాణ్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. తన పర్యటనలో భాగంగా కొండగట్టులో ఆలయ అభివృద్ధికి సంబంధించి కీలక కార్యక్రమాలను ఆయన చేపట్టనున్నారు. టీటీడీ నిధులతో సుమారు రూ. 35 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేయనున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు ఆలయ మౌలిక వసతులు, భక్తుల సౌకర్యాలను మరింత మెరుగుపరచే దిశగా ఉండనున్నాయి. కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక అనుబంధం ఉంది. గతంలో ఏపీ రాజకీయాలకు సంబంధించి ఎన్డీఏ కూటమి పార్టీలతో పొత్తు పెట్టుకుంటున్నట్లు పవన్ కళ్యాణ్ ఇదే ఆలయం నుంచి ప్రకటన చేశారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ కొండగట్టు అంజన్న ఆలయానికి వస్తుండటంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఏపీలో సార్వత్రిక ఎన్నికల్లో కూటమి భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. కొండగట్టుకు వచ్చి అంజన్న స్వామిని దర్శించుకోవడం పవన్ కళ్యాణ్ విశేషంగా భావిస్తున్నారు. ఈ పర్యటన రాజకీయంగా, ఆధ్యాత్మికంగా కూడా ఎంతో ప్రాధాన్యం సంతరించుకుంది. పవన్ కళ్యాణ్ రాకతో కొండగట్టు ప్రాంతంలో భక్తులు, ఆయన అభిమానుల భారీగా తరలి వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్ పోటీలు

(మొదటి పేజీ తరువాయి)

పతకాలను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా వీరికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలియజేశారు. తన ఎక్స్ ఖాతా వేదికగా వీరిద్దరికి వేర్వేరుగా ఆయన అభినందనలు తెలిపారు. ఎఫ్‌ఐడీఈ వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం గెలుచుకున్న కోనేరు హంపికి అభినందనలు చెప్పారు. ఒక ఫలితంతో ఛాంపియన్‌లను నిర్వచించరని.. అత్యున్నత స్థాయిలో మళ్లీ మళ్లీ పోటీ పడే ధైర్యం ద్వారా నిర్వచించవచ్చునని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ వేదికపై కాంస్య పతకం సాధించడం ద్వారా నిజమైన ప్రతిభ ప్రతిబింబించిందన్నారు. స్థిరమైన మీ ప్రయాణం లక్షలాది మంది భారతీయులకు గర్వ కారణమే కాకుండా స్ఫూర్తిదాయకమని కోనేరు హంపీపై సీఎం చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. ఎఫ్‌ఐడీఈ వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం గెలుచుకున్న అర్జున్ ఎరిగైసికి సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ప్రముఖ చెస్ ఛాంపియన్ గ్రాండ్ మాస్టర్ విశ్వనాథ్ ఆనంద్ తర్వాత ఈ ఘనత సాధించిన ఏకైక భారతీయ పురుష ఆటగాడు అర్జున్ ఎరిగైసి అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ పుత్రుడైన అర్జున్ భారతదేశ విశిష్ట చెస్ వారసత్వానికి మరో గర్వకారణమైన అధ్యాయనానికి శ్రీకారం చుట్టారంటూ అర్జున్‌ను సీఎం చంద్రబాబు ప్రశంసించారు.

## యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో సంక్షేమ పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్' అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం సోమవారం రవీంద్ర భారతిలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి... రాష్ట్ర టూరిజం, కల్చరర్,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై విజేతలను ప్రకటించి,అవార్డులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి 3లక్షలు,రెండో బహుమతి 2లక్షలు,మూడో బహుమతి 1లక్ష.. షార్ట్ ఫిల్మ్,బతుకమ్మ వీడియో విభాగాలకు వేరు వేరుగా నగదు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ మీరంతా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఒక చైతన్యవంతమైన వారధిలా నిలిచారు. పల్లెల్లో ఉన్న అపారమైన ప్రతిభను ఈ వేదిక ద్వారా ప్రపంచానికి పరిచయం చేయడం సినిమాటోగ్రఫీ మంత్రిగా నాకు ఎంతో గర్వకారణం. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క యంగ్ ఫిల్మ్ మేకర్ కు నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను. గెలుపొందిన విజేతలకు నా ప్రత్యేక శుభాకాంక్షలు. మీ ప్రయాణం ఇక్కడితో ఆగిపోకూడదు.. తెలంగాణ భవిష్యత్తును మీ కళాత్మక దృష్టితో మరింత గొప్పగా తీర్చిదిద్దాలని కోరుకుంటున్నానని మంత్రి పేర్కొన్నారు. తాను గతంలో దిల్ రాజు నిర్మించిన బలగం సినిమా చూసాను.. ఇటీవల వచ్చిన 'దండోరా' సినిమా చూసాను..సమాజానికి మంచి మెసేజ్ ఇచ్చేలా,హృదయానికి దగ్గరయ్యే విధంగా ఉన్నాయి అని అన్నారు. అదేవిధంగా తెలంగాణలో సినిమాలు తీసుకోవడానికి లోకేషన్స్ పరంగా కూడా టూరిజం డెవలప్మెంట్ చేస్తున్నామని, దక్షిణకాశీగా పేరుగాంచిన శ్రీశైలం మల్లన్న దర్శనానికి ఘాట్ రోడ్డు,అటవీ మార్గాన వెళ్లే బాధలు తప్పించేందుకు 8వేల కోట్లతో మన్ననూర్ - శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్నాం. ఇది సినిమా, షార్ట్ ఫిలిమ్స్ కు మంచి లొకేషన్ అవుతుంది' అని అన్నారు. కార్యక్రమంలో ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, :ఎఫ్‌డిసి ఛైర్మన్ సీహెచ్.ప్రియాంక, దర్శకులు హరీష్ శంకర్,తనికెళ్ళ భరణి,దశరథ్,రాహుల్ సిప్లిగంజ్,అశోక్ కుమార్,శ్రీలక్ష్మి,పీ.జీ. విందా,మంగ్లీ,సంగీత దర్శకుడు చరణ్ అర్జున్ తోపాటు పెద్ద సంఖ్యలో యువ దర్శకులు, కళాకారులు, సినీ ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రాణాంతకంగా చైనా మాంజా

(మొదటి పేజీ తరువాయి)

కారణంతో దాని వాడకంపై ప్రభుత్వం నిషేధం విధించింది. అయినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం, నిఘా లేకపోవడం వల్ల దానిని అందరూ యథేచ్ఛగా వినియోగిస్తున్నారు. చాలా తక్కువ ధరకే దొరుకుతుండడంతో అందరూ పతంగులు ఎగరేయడానికి చైనా మాంజానే వినియోగిస్తున్నారు. అయితే ఇది చాలా మంది ప్రాణాలు తీస్తోంది. ఇప్పటికే హైదరాబాద్‌లో ఒక వ్యక్తి చైనా మాంజా వల్ల గొంతు కోసుకుపోవడంతో ప్రాణాలు కోల్పోయాడు . తాజాగా మరో వ్యక్తి చైనా మాంజా వల్ల తీవ్ర గాయాలపాలయ్యాడు. హైదరాబాద్ పాతబస్తీ నవాబ్ సాబ్ కుంటకు చెందిన జమీల్ అనే యువకుడు చార్మినార్ వైపు బైక్ వెళుతున్నాడు. శంషీర్ గంజ్ ప్రాంతంలో చైనా మాంజా అతడి గొంతుకు తగిలి కోసుకు పోయింది. దీంతో అతడు తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు వెంటనే అతడిని హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం.

## తిరుమలలో భారీగా ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

ఎంట్రీ పాయింట్స్ వద్ద క్షేత్రస్థాయిలో సదుపాయాలను వారు పరిశీలించారు. వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి డిసెంబర్ 30, 31, జనవరి 1 తేదీల్లో 1.89 లక్షల టోకెన్లను ఈ-డిప్ ద్వారా తితిదే కేటాయించింది. టోకెన్లు ఉన్న భక్తులకే ఆ మూడు రోజుల్లో దర్శనం కల్పించనున్నారు. ఎంట్రీ పాయింట్స్ వద్ద టోకెన్ స్కానింగ్ పక్రియను ఛైర్మన్‌కు అధికారులు వివరించారు.

నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక

మంగళవారం,
డిసెంబర్ 30, 2025



# టి.పి.సి.సి. లీగల్ సెల్ కన్వీనర్‌గా కూడలి శ్రీధర్ నియామకం



**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ (ఆర్టీఐ %ఌ% హ్యూమన్ రైట్స్) రాష్ట్ర కన్వీనర్‌గా కరీంనగర్‌కు చెందిన ప్రముఖ న్యాయవాది కూడలి శ్రీధర్ నియమితులయ్యారు. ఈ మేరకు టి.పి.సి.సి. లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. గురువారం హైదరాబాద్‌లో శ్రీధర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టి.పి.సి.సి. అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్, లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్, మాజీ హౌజ్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తిలకు కూడలి శ్రీధర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి మరియు కాంగ్రెస్ శ్రేణులకు న్యాయపరమైన సలహాలు, సహకారం అందించడంలో నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. శ్రీధర్ నియామకం పట్ల కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, న్యాయవాద మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం... ఇద్దరు మృతి..
## గాయపడిన ముగ్గురుని ఆసుపత్రికి తరలించిన తల్లాడ పోలీసులు





**చర్చ :వైరా :**ఈరోజు తెల్లవారుజామున 5:30 గంటల సమయములో తల్లాడ మండలం, మిట్టపల్లి సమీపంలోని శంకర్ డాబా వద్ద కల్లూరు నుండి తల్లాడ వైపు వస్తున్న కారు తల్లాడ నుండి కల్లూరు వైపు వెళ్తున్న లారీ డీ కొన్న ప్రమాదంలో ఇద్దరు అక్కడికి అక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న స్థానిక తల్లాడ ఎస్సై (2) వెంకటేష్, పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన మరో ముగ్గురిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కారులో చనిపోయి ఇరుక్కుపోయిన మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం మొత్తం మార్చురీ తరలించారు. కారులో ఉన్న వ్యక్తులు పూరి జగన్నాథ యాత్ర చేసుకొని వస్తునట్లు సమాచారం.. కారులో చనిపోయిన వ్యక్తుల వివరాలు: 1)చిల్లర బాలకృష (కార్ డ్రైవర్)2) రాయల అనిల్ వీరి స్వగ్రామం జాఫర్ గాడ్ జనగాం గా గుర్తించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తులు అజయ్, కొల్లిపాక క్రాంతి, గట్టు రాకేష్. ఈ ముగ్గురి స్వగ్రామం స్టేషన్ ఘన్పూర్ ఉప్పుగల్లు గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు.

# ఘర్షణలో వ్యక్తి మృతి



**చర్చ, సత్తుపల్లి:**ఖమ్మం జిల్లా వేంసూర్ మండలం చౌడారం వద్ద రాజుగూడెం గ్రామంలో ఇద్దరి మధ్య జరిగిన ఘర్షణలో ఒకరు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.
గ్రామానికి చెందిన మార్కపూడి వెంకట్రావు (50), బొల్లిపోగు వెంకటేశ్వరరావు ల మధ్య ఇంటి ముందు కట్టేసిన గేదెల విషయమై ఇద్దరి మధ్య వివాదం నెలకొంది.
ఈ క్రమంలో వాగ్వాదం తీవ్రస్థాయికి చేరగా, బొల్లిపోగు వెంకటేశ్వరరావు కర్రతో మార్కపూడి వెంకట్రావు పై దాడి చెయ్యగా..వెంకట్రావు గుండె సంబంధిత వ్యాధిగ్రస్థుడు కావడంతో అక్కడే కుప్పకూలిపోయాడు. ఆసుపత్రికి తరలించారు.దాడిలో బయటకు కనపడని దెబ్బలకు చికిత్స పొందుతూ వెంకట్రావు మృతి చెందాడు.
అనంతరం మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వెంకట్రావు మృతి చెందినప్పటికీ పోలీసులకు ఎలాంటి పిర్యాదు అందలేదని, ప్రాథమిక దర్యాప్తు చేస్తున్నామని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్తి లింగం తెలిపారు.

## అక్రమ ఇసుక తరలింపులను అడ్డుకున్న గ్రామస్తులు

- సర్పంచ్ పై వార్డ్ మెంబర్లు ఆగ్రహం
- అక్రమ ఇసుక తరలింపులకు నియంత్రణ కావాలని అర్జీ
- ఇసుక నియంత్రణకు టోకెన్ సిస్టం ప్రవేశపెడతానన్న సర్పంచ్



**చర్చ భద్రాద్రి కొత్తగూడెం :** లక్ష్మీదేవి పల్లి మండలం, పెనుబల్లి గ్రామపంచాయతీ పరిధిలో అక్రమంగా ఇసుక దందా జోరుగా సాగుతున్నది. ట్రాక్టర్లలో, అర్ధరాత్రి వేళ లారీలలో ఇసుకను మైనర్ డ్రైవర్లను నియమించి అత్యంత వేగంగా ఇసుక రవాణా చేస్తున్నారు. ఎవరికి వారే స్వయం ఉపాధి పద్ధతి లాగా ఇసుక దందాలు జరుపుతున్నారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న కేటుగాళ్ళు మేము ఫలానా రాజకీయ నాయకుడి మనుషులమంటూ, స్థానికులను బెదిరిస్తూ వాగులు ఎండిపోయేలా చేస్తున్నారు. దుబ్బని కూడా తోడి నిరుపయోగంగా రోడ్ల పక్కన కుప్పలుగా పోసి వృథా చేస్తున్నారు. ఆగ్రహించిన స్థానికులు కొత్తగా నియామకం చేపట్టిన సర్పంచ్ ను ప్రశ్నించడమే గాక, వార్డు మెంబర్లు కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పందించిన సర్పంచ్ మాట్లాడుతూ, అక్రమ ఇసుక రవాణాలను అడ్డుకుంటానని, టోకెన్ పద్ధతిలోనే ఇసుకను అమ్మకాలు చేసేలా చేస్తానని, ఇసుక దందా అరికట్టడానికి తగు చర్యలు తీసుకుంటానని, పంచాయతీలో తీర్మానం చేస్తానని హామీ ఇచ్చారు.

## గొల్లపూడి వృద్ధాశ్రమంలో దుప్పట్ల పంపిణీ



**చర్చ:వైరా :** వైరా మండలం గొల్లపూడి గ్రామంలో విశ్వాస వృద్ధుల ఆశ్రమంలో వైరా లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ మిట్టపల్లి నాగేశ్వరరావు దేవి జ్యువెలర్స్ అధినేత అయిన కీర్తిశేషులు మిట్టపల్లి ధనలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు వృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేశారు ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని వృద్ధులను ఆదుకోవడంలో గత ఐదు సంవత్సరాలుగా వారు చేస్తున్న సేవా కార్యక్రమాలకు అభినందిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు ఈరోజు వృద్ధాశ్రమంలో వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు ఆధ్వర్యంలో మిట్టపల్లి నాగేశ్వరావు వారి అమ్మవారి జ్ఞాపకార్థం 20 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం పట్ల వారి సంతోషం వ్యక్తం చేశారు ముందు కూడా అనేక కార్యక్రమాలు చేస్తూ వైరా లయన్స్ క్లబ్బు దినదినాభివృద్ధిగా అభివృద్ధి చెందాలని మనసారా కోరుకుంటున్నామని వారు ఆకాంక్షించారు . వారి క్లబ్ ఆధ్వర్యంలో పుట్టినరోజులు పెళ్లి రోజులు పురస్కరించుకొని మా వృద్ధాశ్రమలు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆ దేవుని కృపకు పాత్రులు అయ్యారని తెలిపారు ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణిలో ఎస్ఎన్పిసి సెక్యూరిటీ నియామకాలపై ఆరోపణలు

- కాంట్రాక్టు పెంపు నేపథ్యంలో అక్రమాలకు పాల్పడుతున్నారన్న విమర్శలు
- 2 లక్షల బేరానికి 12 మంది మెడికల్ కి సిద్ధం
- కళ్ళు మూసుకోని పాలు తాగే పద్ధతిని ప్రదర్శిస్తున్న సింగరేణి
- కాల్ రికార్డింగ్స్ తో ఆరోపణలకి మరింత బలం




**చర్చ, సింగరేణి :**సింగరేణి కాలరీస్ సంస్థకు అనుబంధంగా పనిచేస్తున్న ఎస్ఎన్పిసి సెక్యూరిటీ విభాగంలో నియామకాల వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సింగరేణి కార్పొరేషన్‌లో అవినీతి ఆరోపణలు కొత్తవి కాదని విమర్శకులు అంటుండగా, ఎస్ఎన్పిసి సంస్థలో జరుగుతున్న పరిణామాలు ఆ విమర్శలకు మరింత బలం చేకూరుస్తున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఎస్ఎన్పిసి సెక్యూరిటీ కాంట్రాక్టు ఫిబ్రవరిలో ముగియనుండగా, మరో మూడు నెలల పాటు కాంట్రాక్టును పొడిగించిన నేపథ్యంలో, కొంతమంది సెక్యూరిటీ సూపర్వైజర్లు నియామకాల ప్రక్రియలో అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా 60 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్లు ఇంకా సూపర్వైజర్లుగా విధులు నిర్వహిస్తూ, కొత్త రిక్రూట్‌మెంట్‌ను ప్రభావితం చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి.సెక్యూరిటీ నియామకాల్లో ఈవెంట్లు నిర్వహించి, నిబంధనల ప్రకారం ఎంపిక చేయాల్సి ఉండగా, ఒక్కో పోస్టును రెండు లక్షల నుంచి మూడు లక్షల రూపాయల వరకు తీసుకుని అమ్ముకుంటున్నారన్న ఆరోపణలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ వ్యవహారానికి సంబంధించి కాల్ రికార్డింగ్స్ ఉన్నాయన్న ప్రచారం కూడా జరుగుతోంది.
ఇక రానున్న రోజుల్లో పదుల సంఖ్యలో అభ్యర్థులకు మెడికల్ పరీక్షలు నిర్వహించి, జనవరిలో వి.టి.సి శిక్షణ పూర్తిచేసి, ఫిబ్రవరిలో విధుల్లోకి తీసుకునేలా ముందస్తు ప్రణాళిక రూపొందించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ మొత్తం వ్యవహారం యూనియన్ నాయకుల అండదండలతోనే సాగుతోందన్న విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి.
ఈ నేపథ్యంలో సింగరేణి విజిలెన్స్ విభాగం తక్షణమే స్పందించి, ఎస్ఎన్పిసి సెక్యూరిటీ నియామకాలపై సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలను వెలికి తీయాలని, దోషులపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అలాగే నియామకాల ప్రక్రియలో పారదర్శకతను పాటించాలని, సంస్థ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలను అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# కొత్త సంవత్సరం సంతోషంగా సాగాలి

- నిర్లక్ష్యం తో విషాదంగా మారొద్దు
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
- వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే ఉపేక్షించం.
- జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్త్, పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు.
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**చర్చ, జగిత్యాల:** కొత్త సంవత్సరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకొవాలని, నిర్లక్ష్యం మూలంగా విషాద సంఘటనలకు తావివ్వొద్దని, కొత్త ఏడాది మొత్తం సంతోషం గా సాగేలా ఏడాది మొదలునే జరుపుకోవాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కోరారు. 31 డిసెంబర్ ను పురస్కరించుకొని మీడియా తో ఎస్పీ మాట్లాడారు.ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం పక్కా కార్యాచరణతో ముందస్తు చర్యలు చేపడుతొందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. పిల్లలు, పెద్దలు అందరూ కుటుంబ సభ్యులతో కలిసి తమ ఇండ్లలోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సరం ఆనందంగా ప్రారంభం కావాలి గానీ, నిర్లక్ష్యం వల్ల విషాదంగా మారకూడదు" అని ఎస్పీ పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండి, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్‌తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలీసుల అనుమతి లేకుండా ఎక్కడా నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. డిసెంబర్ 31 ని పురస్కరించుకొని ఎస్పీ పలు సూచనలు చేశారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు ప్రజ జీవనానికి భంగం కలిగించే విదంగా ఉంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని డీజే లు నిషేధం, వినియోగిస్తే సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు. ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలుంటాయాన్నారు. మద్యం దుకాణాలను నిరీత సమయంలో క్లోజ్ చేయాలని, మైనర్లకు మద్యం అమ్మరాదన్నారు.బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతామని హెచ్చరించారు.మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తామని ఎస్పీ వెల్లడించారు.ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఏర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలని సూచించారు. పోలీస్ అంక్షలను ఎవరైన అతిక్రమించినా, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా పోలీస్ శాఖ కు జిల్లా ప్రజల సహకరించాలని ఎస్పీ కోరారు. 2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరపున ఎస్పీ అశోక్ కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# నా కొడుకు బువ్వ పెడుతలేడు

- ఇందిరమ్మ బిల్లు ఇప్పించండి
- ప్రజావాణిలో ధరఖాస్తుల వెల్లువ
- ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్ వేణు



**చర్చ:పెద్దపల్లి:**అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి దరఖాస్తు లు పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణు అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి పట్టణం 25వ వార్డు ఉదయ నగర్ కు చెందిన ఎన్. జ్యోతి తనకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు లేఖ రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన ఎన్. కాంతమ్మ రాజయ్య దంపతులు తమ పెద్ద కుమారుడు, కోడలు ఇరవై సంవత్సరాల నుంచి బాగోగులు చూడడం లేదని, పోలీస్ స్టేషన్ నందు తప్పుడు కేసులు పెడుతున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారికి సూచిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.పాలకుర్తి మండలం రామారావు పల్లె గ్రామానికి చెందిన మల్లమ్మ ప్రభుత్వం తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, పునాది వరకు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నామని, 3 నెలలు గడిచిన బిల్లులు మంజూరు కావడం లేదని, తమ బిల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారుప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ 56వ ఆవిరావే దినోత్సవ వేడుకలు

- విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ.
- దేశంలో శాస్త్రీయ విద్యా విధానం అమలుకై పోరాడుదాం.
- విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం కావాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు శనిగారపు రజనీకాంత్







**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 56వ ఆవిరావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కరీంనగర్ నగరంలోని తెలంగాణ చౌక్ నుండి మహాత్మ జ్యోతిరావు పూలే గ్రౌండ్ వరకు భారీ ర్యాలీ తీసి ఆవిరావే సభ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ ఆశయాలు అయిన స్వాతంత్రం ప్రజాస్వామ్యం, సోషలిజం జెండాను జిల్లా కార్యదర్శి గజ్జల శ్రీకాంత్ ఎగరవేసి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు శనిగరపు రజనీకాంత్ ముఖ్య అతిథులుగా హాజరయి మాట్లాడారు. ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ పురుడు పోసుకొని 55 ఏళ్ళు పూర్తిచేసుకుని 56వ సం..లో అడుగు పెట్టిందన్నారు. విద్యారంగ సమస్యలపై దేశంలో నిరంతరం సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందనీ, శాస్త్రీయ విద్యా విధానం, అందరికీ విద్యా ఉపాధి అవకాశాలు కల్పించాలని, కుల, మత, ప్రాంతాలకు అతీతంగా సమానమైన విద్యను అందించడం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటాలు చేస్తుందని తెలిపారు. 56 సంవత్సరాల్లో ఎంతోమంది విద్యార్థులు అసువులు బాసారని, వారి సూర్తితో నేడు ప్రభుత్వాలపైన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉద్యమాలు, పోరాటాలు చేయడమే కాకుండా అనేక విజయాలు సాధించిన ఘనత ఎస్ఎఫ్ఐదని అన్నారు. బిజెపి ప్రభుత్వం ఉన్నత విద్య నియంత్రణ కోసం వికసిత భారత్ శిక్షా అధిష్ఠాన్ -2025 పేరుతో నూతన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తెస్తోందని, దేశంలోని వైద్య, న్యాయ విద్య మినహా మిగిలిన అన్ని ఉన్నత విద్యా సంస్థలకు ఒక గొడుగు సంస్థలా పనిచేస్తుందని అన్నారు. ఇందులో చైర్‌పర్సన్‌తో పాటు పన్నెండు మంది సభ్యులు ఉంటారని, ఈ చట్టం ద్వారా ఏర్పడే వికసిత భారత్ శిక్షా వినియమన్ పరిషద్ (నియంత్రణ) బీ వికసిత భారత్‌శిక్షా గుణవత్తా పరిషద్ (అక్రిడిటేషన్)బీ వికసిత భారత్ శిక్షా మానక్ పరిషద్ (ప్రమాణాలు) మొదలైన పదజాలం ఉన్నత విద్యను కాషాయీకరించే రాజకీయ దృక్పథాన్ని తెలియజేస్తాయని ఆరోపించారు. తక్షణమే దీనిని వెనక్కి తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ విద్యలో కులాన్ని, మతాలను చొపించే ప్రయత్నం చేస్తుందని, నూతన విద్యా విధానం 20-20ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.
ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లాలో అనేక పోరాటాలు చేసి అనేక విజయాలు సాధించిన ఘనత ఎస్ఎఫ్ఐది అని కరీంనగర్ జిల్లా కార్యదర్శి గజ్జల శ్రీకాంత్ కొనియాడారు. సంక్షేమ హాస్టల కోసం ప్రభుత్వ విద్య కోసం అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించామన్నారు. ఈ 56వ ఆవిరావే దినోత్సవం సందర్భంగా భవిష్యత్తులో విద్యారంగ సమస్యల పైన పోరాటాలకు విద్యార్థులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేసారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆసంపల్లి వినయ్ సాగర్ , జిల్లా సహాయ కార్యదర్శి గట్టు ఆకాష్ జిల్లా కమిటీ సభ్యులు రాకేష్ సందేశ్ మానస సంజన సన్నీ అక్షయ్. నాయకులు రఘు అశ్విని అమూల్య రమ్య మనోజ్ నవీన్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# “భూభారతి చట్టంతో రైతులకు మేలు చేసేదెప్పుడు”

రెవెన్యూ శాఖను తొలగిస్తే తప్ప దేశం బాగుపడదని హైకోర్టు 2025 నవంబర్ 5న ఘాటు వాఖ్యాలు చేసింది. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం అడవిమల్లెల శివారులోని సర్వే నంబర్ 11,12,13, 29,30,31 లలోని తమ భూములను “మిషన్ కాకతీయ పథకం”లో చేర్చడాన్ని సవాలు చేస్తూ బి. కృషా?రెడ్డి తదితరులు పిటిషన్ ను దాఖలు చేశారు.దానిపై జస్టిస్ జూకంటి అనిల్ కుమార్ ధర్మాసనం విచారణను చేపట్టింది.చెరువు (ఎఫ్టీల్/ ఫుల్ ట్యాంక్ లెవెల్)మద్యలో ఉన్న భూములకు పట్టాలు ఎలా ఇస్తారని హైకోర్టు ప్రశ్నించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువుల ఎఫ్టీల్ నిర?యించని కారణంగానే సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని వ్యాఖ్యానించింది.ఖమ్మం జిల్లా కలెక్టర్ ను కౌంటర్ దాఖలు చేయమని ఆదేశించింది.2025 ఆగస్టులో తమ భూములకు పట్టాలు మంజూరు చేయడంలోకామారెడ్డి జిల్లా తాడ్వాయి తహశీల్దార్ నిర్లక్ష్యంగావ్యవహరిస్తున్నారని ఎల్లారెడ్డి కామారెడ్డి ప్రధానరహదారిపై రైతులు “రాస్తా రోకో” చేశారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ మొఖా మీదికి వచ్చి రిపోర్ట్ సమర్పించి ఏడాది గడుస్తున్నా పట్టాలు ఇవ్వడం లేదని ఆరోపించారు.అన్నదాతలకు న్యాయం చేయని తహశీల్దార్ వద్దంటూ నినదించారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలానికి చెందిన రైతులు లంచాలుఅడుగుతున్నారని ఆరోపిస్తూ కలెక్టరేట్ ముందు ధర్నా చేశారు. విరాసత్ చేయడానికి లంచాలు



తెలంగాణ ప్రభుత్వం
తహశీల్దారు కార్యాలయం, వి.సైదాపూర్ మండలం, కరీంనగర్ జిల్లా
12వ నమూనా
[22(3) వ నియమం చూడండి]
జిల్లా : కరీంనగర్ మండలం : వి.సైదాపూర్
// Issued under RTI Act 2005 //
తహశీల్దార్

అడుగుచున్నారని పిర్యాదు చేశారు.శంకరపట్నంమండలం “యరడపల్లి”శివారులోని సర్వే నంబర్ 200/2 లో 0.38 గుంటల పట్టా భూమిని “ఖారిజ్”ఖాతా భూమిగా నమోదు చేసిన భూమికి పట్టాఇవ్వాలని చేసుకున్న దరఖాస్తును మూడు సార్లు ఇచ్చిన నిరాకరించారు.ఆఖరికి “సీసీఎల్ఎ”(చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్)ఖారిజ్ ఖాతాఅంటే ప్రభుత్వ భూమి కాదని స్పష్టత ఇచ్చినా ప్రతికూలంగా వ్యవహరించారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ ఎమ్మార్వో కె. విజయా రెడ్డిపై తన కార్యాలయంలోనే 2019 నవంబర్ 4న గౌరెల్లి గ్రామానికి చెందిన కె. సురేశ్ అనే రైతు పెట్రోల్ పోసి నిప్పంటించాడు.మంటలను ఆర్పే ప్రయత్నంలో అటెండర్ చంద్రియా,డ్రైవర్ గురునాథానికి కూడా తీవ్ర గాయాలైనవి. తహశీల్దార్ కె.విజయా రెడ్డి సంఘటన స్థలంలోనే మరణించగా,డ్రైవర్ గురునాథం చికిత్స పొందుతూ చనిపోయాడు.ఎరేశ్ కుటుంబ సభ్యులు చెప్పిన వివరణ ప్రకారం 30 కుటుంబాలకు చెందిన 110 ఎకరాల భూవివాదం కేసు కోర్టులో ఉందని,మతి స్థిమితంకు చెందిన కె. సురేశ్ ఈ దారుణానికి పాల్పడినాడని తెలిపారు. భూవివాదాల వలన జరిగినఘర్షణలలో చాల మంది రైతులు నష్టపోతున్నారు. చనిపోతున్నారు.దీనికి కారణం రైతులను ఆదుకుని సులువుగా పరిష్కరించే చట్టాలు, ప్రభుత్వ యంత్రాంగం లేకపోవడం వలననే అశాంతి సాగుచున్నది. అందుకే 2023 నవంబర్ 30న జరిగిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో రైతుల భూవివాదాల సమస్య ఎన్నికల మేనిఫెస్టోగా తెరమీదకు వచ్చింది.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే “ధరణి పోర్టల్ “ ను రద్దు చేసి,రైతులకు మేలు చేసేచట్టాన్ని తెస్తామని హామీ ఇచ్చింది.అనుకున్నట్టుగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. డిసెంబర్ 7న ముఖ్యమంత్రిగా ఎ.రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు.కొత్తగా “తెలంగాణ రాష్ట్ర భూభారతి చట్టం(భూమిపై హక్కుల రికార్డు)2025”ఏప్రిల్ 14 న ప్రారంభించారు.మూడు దశలలో రెవిన్యూ సదస్సులు నిర్వహించారు.జూన్ 21న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులతో సమావేశం జరిపారు.భూసమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులలో రైతులు పెట్టుకున్న 8.50 లక్షల దరఖాస్తులను పరిశీలించి ఆగస్ట్ 15 నాటికి పరిష్కారం చేస్తామని భరోసా ఇచ్చాడు.కాని ఇప్పటి వరకు రైతులు ఇచ్చిన దరఖాస్తులను కనీసం పరిశీలించిన దాఖలాలు కూడా కానరావడం లేదు.

ఎమ్మార్వోలు/తహశీల్దార్ లు, రెవెన్యూ ఉద్యోగులు కనీస బాధ్యత లేకుండావిధులు నిర్వహిస్తూ రైతుల కష్టాలకు,కన్నీళ్లకు



కారణమవుతున్నారు.బొగ్గు, కరంటు ఉత్పత్తి చేసే ఉద్యోగులు, కార్మికులు ప్రయాణికుల బస్సు,రైలు విమానం నడిపే డ్రైవర్ లు రాత్రింబవళ్లు విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేస్తున్నారు.అలాంటిది రెవెన్యూ ఉద్యోగులు, అధికారులు ఎందుకు సక్రమంగా విధులు నిర్వహిస్తాలేరని రైతులు ప్రశ్నిస్తున్నారు. అయినా ప్రభుత్వం ఆలకించడం లేదు. ఎమ్మెల్యేలు, ఎంపీలు చట్ట సభలలో ప్రశ్నించి రైతులకు అండగా ఉండటం లేదు.కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం తహశీల్దార్ కార్యాలయంలోతప్పుడు పత్రాలతో రైతుల భూములను అక్రమ పట్టాలు చేసి సొమ్ము చేసుకుంటూ రైతులను ఇబ్బంది పెడుచున్నారు.”సమాచార హక్కు చట్టం 2005”ద్వారా తీసుకున్న సమాచారంతో సైదాపూర్ మండల తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది అవినీతి వెల్లడైంది. దుద్దెనపల్లి శివారులోని సర్వేనంబర్ 645/అ, విస్తీరం ఏడున్నర గుంటలు, కీర్తిశేషులు ఠాకూర్ బాన్ సింగ్ దగ్గర సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసిన భూమిని ఆర్ఓఆర్ (రికార్డ్స్ ఆఫ్ రైట్స్)పట్టా చేయమని కేశవేని కనకయ్య సైదాపూర్ తహశీల్దార్ కు దరఖాస్తు పెట్టుకున్నాడు.దానికి కార్యాలయ రికార్డ్స్ అయిన (1)ఆఫీస్ నోట్ ఫైల్ నెంబర్ బి.5050/2017,తేది 30/12/2017 విషయంలో సర్వేనంబర్ 645/అ , విస్తీరం 0.04 గుంటలుగా నమోదు చేశారు.కాని సమర్పణలో 0.7.5/ఏడున్నర గుంటలుగా నమోదు చేశారు.(2) అర్జీదారు వాంగ్మూలంలో దుద్దెనపల్లి శివారులోని 645/అ, విస్తీర?ం 0.04 గుంటల భూమి సాదా బైనామా ద్వారా కొనుగోలుగా నమోదు చేశారు. కాని హద్దుల దిశలను నమోదు చేయలేదు. ద ృవీకరణగా “తహశీల్దార్, రెవెన్యూ పరిశీలకుడి సంతకాలు లేవు.(3) పంచనామాలో 0.04 గుంటలభూమిని 7 గుంటలుగా దిద్దారు. ద ృవీకరణగా


తెలంగాణ ప్రభుత్వం
తహశీల్దార్ వారి కార్యాలయము, వెన్నంపల్లి-సైదాపూర్ మండలం - 505472
No.B/424/2023 తేది: 06.05.2023
:::మెమో:::
విషయం: ప్రజావాణి- వి సైదాపూర్ మండలం – దుద్దెనపల్లి గ్రామ శివారు సర్వే నం.645/అ (0.05) గుంటల భూమి అక్రమ పట్టా చేసిన వారి పై చర్యలు తీసుకొని తిరిగి పట్టా మార్పిడి చేయుటకు అర్జీ సమర్పించిన దాని గురించి.
తెలియజేయనైనది.
తహశీల్దార్
వి సైదాపూర్ మండలము
To. శ్రీ మేరుగు రాజయ్య తండ్రి బుచ్చయ్య నివాసం దుద్దెనపల్లి గ్రామం గారికి.
దీని ప్రతి శ్రీయుత జిల్లాకలెక్టర్,కరీంనగర్ గారికి సమాచార నిమిత్తం సమర్పించనైనది.

తహశీల్దార్, రెవిన్యూ పరిశీలకుడి సంతకాలు లేవు. (4) మెమోలో నెంబర్.బి/2016/ఆర్ఓఆర్ దుద్దెనపల్లి శివారులోని సర్వేనంబర్ 645/అ, విస్తీర?ం ఏడున్నర గుంటలు, సాదా బైనామా ద్వారా ఠాకూరు బాన్ సింగ్ నుండి కొనుగోలు చేయడం జరిగింది.తహశీల్దార్ సంతకం ద ృవీకరణగా ఉంది.(5)11వ,నమూనా 22(3)వ నియమంలో ఫైల్ నెంబర్ లేదు.1971 ఆంధ్రప్రదేశ్ హక్కుల పట్టాదారుపాసు పుస్తకాల చట్టం 5ఎ విభాగంలోని (1)వ ఉపవిభాగం కింద తహశీల్దార్ ఎదుట పరిశీలనచేపట్టడం జరుగుతుంది.భూమి విస్తీరం 0.04 గుంటలుగా నమోదు చేశారు.తహశీల్దార్ ద ృవీకరణ సంతకం ఉంది.(6)12వ,నమూనా 22(3)వ, నియమంలో దుద్దెనపల్లి శివారులోని సర్వేనంబర్ 645/అ, విస్తీరం ఏడున్నర గుంటల భూమిని కేశవేనికనకయ్య అను అతను తహశీల్దార్ ఎదుట దాఖలుచేసిన విషయంలో చట్టంలోని 5ఎ విభాగం వద్ద విచారణ జరుగుతుంది.కాని ప్రదేశం,తేది,ఫైల్ నెంబర్ నమోదు చేయలేదు.తహశీల్దార్ ద ృవీకరణ సంతకం ఉంది.(7)సాదా బైనామా ద్వారా భూమినిఅమ్మిన వారి వాంగ్మూలంలో భూమి విస్తీర?ం ఏడున్నర గుంటల భూమిని కీర్తిశేషులు ఠాకూర్ బాన్ సింగ్ తండ్రి రతన్ సింగ్ పేర భూమి ఉంది. కాని అతను “మరణించినందున”నేను అనగా ఠాకూరు గంగారాం సింగ్ తండ్రి చాంద్ సింగ్ నైనా నేను కేశవేని కనుకయ్యకు సాదా బైనామా ద్వారా అమ్మినాను. ద ృవీకరణగా తహశీల్దార్, రెవెన్యూ పరిశీలకుడి సంతకాలు లేవు.(8)10వ, నమూనా 22(2)వ, నియమంలో “”ఆస్తిని అమ్మిన వ్యక్తి ఠాకూరు బాన్ సింగ్ తండ్రి రతన్ సింగ్,”వ ృత్తి మరణం”అని నమోదు చేశారు. కాని ఆర్ఓఆర్ పట్టాను మాత్రం “మేరుగు నారాయణ తండ్రి బుచ్చయ్య పేర పట్టా ఉన్న దుద్దెనపల్లి శివారులోని సర్వేనంబర్ 645/ఆ, విస్తీర?ం 0.05 గుంటల భూమిని అక్రమంగా కేశవేని కనకయ్య పేర పట్టా నమోదు చేశారు.2023 మే1నాటి ప్రజావాణిలోకరీంనగర్ జిల్లా కలెక్టర్ కు “సైదాపూర్ మండల తహశీల్దార్ సిబ్బందిపై చర్యలు తీసుకుని మేరుగు నారాయణ పేర సర్వే నంబర్ 645/ఆ,విస్తీర?ం 0.05 గుంటల భూమిని పట్టా నమోదు చేయాలని విన్నవించినప్పటికీ చర్యలు తీసుకోలేదు.సైదాపూర్మండల తహశీల్దార్ మాత్రం “మెమో నెంబర్ బి.424/2023, తేది06/05/2023 ద్వారా మొఖామీద విచారణ జరుపగా దుద్దెనపల్లి శివారులోని సర్వేనంబర్ 645/అ విస్తీరం 0.05 గుంటల భూమిని మేరుగు నారాయణనే వరి పంట సాగు చేసి కోత అయింది. కాని ఆఫీస్ రికార్డ్స్ లో కేశవేని కనకయ్య పేర పట్టా ఉన్నందున ప్రస్తుతం “ధరణిలో”పట్టా దారుడిని రద్దు చేయుటకు వీలు కానందున “సివిల్కోర్టు”కు పోయి పరిష్కరించుకోగలరని సలహా ఇస్తూ మెమో ఇచ్చాడు.మరల భూభారతి చట్టం 2025 మార్గదర్శకమున నిర్వహించిన సదస్సులో కూడా దరఖాస్తు ఇవ్వడం జరిగింది.ఇప్పటి వరకు కనీస స్పందన కూడా లేదు.తహశీల్దార్/మండల రెవెన్యూ ఆఫీసర్(ఎమ్మార్వో )అంటే “ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ “,రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్(ఆర్డీవో)అంటే “సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్”, కలెక్టర్ అంటే పాలనాధికారి,“ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్” లుగా ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్,ఆదాయ సేకరణ,భూమి రికార్డుల వివాదాలు, మ్యూటేషన్,శాంతి భద్రతలు,కార్యనిర్వహణ , మెజిస్ట్రీయల్ అధికారాలు కలిగిన ప్రభుత్వ యంత్రాంగం రైతుల భూమి హక్కుల రికార్డులనుఎందుకు సక్రమంగా నమోదు చేయడం లేదు.అవినీతి, అక్రమాలు జరుగుచున్న చర్యలు తీసుకోకుండా ఎందుకు ఉదాసీనంగా ఉంటున్నారు.చట్టాలను రూపొందించే చట్ట సభలు రైతుల కష్ట నష్టాల గురించి ఎందుకు చర్చించి చర్యలకు ఉపక్రమించడం లేదని రైతులు ఆందోళన చెందుచున్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన తెలంగాణ భూభారతి చట్టం 2025 “ను సక్రమంగా అమలు చేసి రైతుల భూవివాదాలను, తప్పుడు నమోదులను సరిదిద్ది రైతులకు మేలు చేయాలని కోరుకుంటున్నారు.



కృతజ్ఞతలతో, మీ భవదీయుడు
మేరుగు రాజయ్య
సెల్ నంబర్ 9441440791.

# రజక జర్నలిస్టులకు ఆత్మీయ సన్మానం

**చర్చ,గోదావరిఖని:** గోదావరిఖని ప్రెస్క్లబ్ సంయుక్త కార్యదర్శులుగా రజక జాతికి చెందిన మామిడి అశోక్,పైడాకుల బిక్షపతిలు ఇటీవల ఎన్నికైన నేపథ్యంలో రజక సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా సోమవారం తిలక్నగర్లోని విశ్వం ఫంక్షన్ హాల్లో గోదావరిఖని రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రజక జాతికి చెందిన జర్నలిస్టులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమంను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ నేతలు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ సమాజాభివ ృద్ధికి ముఖ్యపాత్ర పోషిస్తున్నారని అభిప్రాయపడ్డారు. రజక జాతికి చెందిన పాత్రికేయులు పదవులు దక్కించుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. తదనంతరం నూతనంగా ఎన్నికైన పైడాకుల బిక్షపతి, మామిడి అశోక్లకు శాలువాలు కప్పి సన్మానం చేశారు. విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రెస్క్లబ్ సభ్యులకు క ృతజ్ఞతలు తెలుపుతూ, సమాజం, ప్రజల కోసం మరింత నిబద్ధతో పనిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంక్షేమ సంఘం అధ్యక్షులు బండి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి రాగుల రవిందర్, వడ్లూరి దేవయ్య, ములుకుంట్ల రాజేశం, దామనపల్లి రాజేశం, పైడి రాజయ్య ,ముక్కెర శ్రీనివాస్, తిరుపతి ,ఎలబోతారం సదానందం, బిజ్జిగిరి వెంకటరాజం, మామిడి మహేందర్, తోటపల్లి శ్రీనివాస్,పసునూటి రాజేందర్,నగునూరి



రాజేశం, పైతరి సురేష్, కొల్లూరి గోపాల్, నడిగొట్టు పోశం,సూరి శంకర్,కంచర్ల సారయ్య, పోలంపల్లి సారయ్య,గుండ్రాతి నారాయణ,కాసర్ల సురేష్,పైండ్ల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు

## యూరియా కోసం తల్లాడలో రైతులు రాస్తారోకో
## వ్యవసాయ అధికారి తాజుద్దీన్ హామీతో శాంతించిన అన్నదాతలు




**చర్చ: వైరా :** రబీ సీజన్ కు యూరియా కావాల్సిన అన్నదాతలు సోమవారం తల్లాడ వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళన నిర్వహించారు. యూరియా లేక పంటలు సాగు చేయలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నుండి ఎటువంటి హామీ ఇవ్వకపోవడంతో అన్నదాతలు తల్లాడలోని ప్రధాన రహదారి వద్ద రాస్తారోకో చేపట్టారు. యూరియా లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని, పంటలు చేతికొచ్చే పరిస్థితి లేదని తక్షణమే యూరియాను తెప్పించాలని డిమాండ్ చేశారు. దీంతో భారీగా ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న తల్లాడ వ్యవసాయ అధికారి ఎండి తాజు ద్దీన్ ఉన్నతాధికారులతో మాట్లాడి యూరియాను రైతులందరికీ అందే విధంగా తెప్పిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన రాస్తారోకోను విరమించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

## ఏ ఐ సి సి ఇంచార్జ్ సుభాస్ కి స్వాగతం పలికిన : జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ



**చర్చ: వైరా :** కి వచ్చిన ఏఐసిసి ఇంచార్జ్ సుభాష్ యాత్ర కి సోమవారం అయ్యప్ప స్వామి ఆలయం వద్ద స్వాగతం పలికిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ శాలువా కప్పి సన్మానించారు అనంతరం అయ్యప్ప స్వామి నిర్వహి. అనంతరం నిర్వహి స్వామి ఆలయంలో పూజలు నిర్వహించినారు .స్వాగతం పలికిన వారిలోపిసిసి మెంబర్ మహమ్మద్ జావిద్, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ,వైరా మార్కెట్ చైర్మన్ బోళ్ళ రంగారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, డాక్టర్ కాపా మురళీక ృష? ,రంగా జనార్ధన్, పమ్మి అశోక్ ,వీరంశెట్టి సీతారాములు, వెంగళ క ృష పెద్దపోలు లక్ష్మయ్య, మరికంటి రామ్ గోపాల్ ,పల్లపు కొండలు తదితరులు ఉన్నారు

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**చర్చ:వైరా :**వైరా మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డులో ఇటీవల మరణించిన యూత్ కాంగ్రెస్ నాయకుడు ఇజ్జగాని సత్యం (నిప్పు) దశ దిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన మాజీ శాసనసభ్యులు లావు డియా రాములు నాయక్ ,అనంతపురం సత్యం (నిప్పు )కుటుంబ సభ్యులు పరామర్శించి పిల్లలను ఓదార్చి నా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్

## నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ



**చర్చ: వైరా :**నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన కేంద్ర మాజీ మంత్రి రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి గారు. వైరా కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేచర్ల నాగేశ్వరరావు, వెంకటేశ్వరి గార్ల దంపతులు ముద్రించబడిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను కేంద్ర మాజీ మంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి గారు హైదరాబాదులో వారి నివాసంలో ఆవిష్కరించడం జరిగింది. 2026 సంవత్సరంలో రైతులు,రైతు కూలీలు మరియు ప్రజానీకం అందరూ సుఖసంతోషాలతో జీవనాన్ని కొనసాగించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, కట్ల సంతోష్, కట్ల. నాగరాజు, రేచర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఐపిఎస్ విద్యార్థులు



**చర్చ,సుల్తానాబాద్:** రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ క ృష?ప్రియ తెలిపారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ క ృష?ప్రియ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కరీంనగర్లో షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి సీనియర్ స్త్రీ,పురుషుల షూటింగ్ బాల్ పోటీలలో తమ విద్యార్థులు పాల్గొన్నారని, వీరిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ పోటీలు ఈనెల 30,31, జనవరి 1వ తేదీలలో వరంగల్ జిల్లా అన్నారం షరీఫ్లో రాష్ట్రస్థాయి పోటీలు జరగనున్నాయి. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని,క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, శివ, సతీష్,మమత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
డిసెంబర్ 30, 2025



## రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ జిల్లా కమిటీ ఎన్నిక..
## జిల్లా అధ్యక్షునిగా సట్టు కనకయ్య,ప్రధాన కార్యదర్శిగా ఎండి.సమీఉల్లాకన్



**చర్చ:పెద్దపల్లి:**రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా కమిటీ ఎన్నికల్లో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా రెండవసారి సట్టు కనకయ్య,ప్రధాన కార్యదర్శిగా ఎండి.షమీ ఉల్లాకన్, ఉపాధ్యక్షులుగా అనాసి.జ్యోతి, ఆర్థిక కార్యదర్శి రమణారెడ్డి, గౌరవ అధ్యక్షులుగా మల్యాల శంకరయ్య, గౌరవ సలహాదారు కే.సత్యనారాయణ, రాష్ట్ర ప్రతినిధిగా జి.రవి,ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు ఎండి.అబ్దుల్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ టెట్ పండితులకు వారి భాషలలోనే నిర్వహించాలి,పెన్షనర్స్ కు బకాయిలు వెంటనే చెల్లించాలని, పెండింగ్ డీఏ లను వెంటనే ప్రకటించాలని, ప్రాథమిక పాఠశాలలో తెలుగు పండిత్ పోస్టులను మంజూరు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి ఎన్.బిక్షపతి,రాష్ట్ర ప్రతినిధి జహంగీర్,పలు భాష పండితులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు అడిగితే అక్రమ అరెస్టులా...


- ప్రజా ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారు.
- మాజీ సర్పంచ్ జేఏసీ జిల్లా అధ్యక్షులు కనవేన శ్రీనివాస్.




**చర్చ,రామగిరి:**గతంలో తాము చేసిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరితే అక్రమ అరెస్టులకు పాల్పడటం విడ్డూరంగా ఉందని మాజీ సర్పంచ్ జేఏసీ జిల్లా అధ్యక్షులు కనవేన శ్రీనివాస్ విమర్శించారు. పెండింగ్ బిల్లుల కోసం చేపట్టిన ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమ నేపథ్యంలో మంథని పోలీసులు పలువురు సర్పంచ్‌లను ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలను పట్టించుకోకుండా ఎలాంటి అభివ ృద్ధి చేయలేదని విమర్శించారు. సామాన్య ప్రజలను అక్రమ కట్టడాల పేరుతో ఇండ్లు కూల్చివేస్తూ కాలం వెల్లదీస్తోందని ఆయన దుయ్యబట్టారు. తమకు రావాల్సిన బిల్లుల కోసం ఎన్నిసార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని, చివరకు ఛలో అసెంబ్లీ ముట్టడికి శ్రీకారం చుడితే అక్రమంగా అరెస్టులకు పాల్పడతోందని ఆయన అన్నారు. అభివ ృద్ధి, సంక్షేమంపై నిర్లక్ష్యం చేస్తున్న ప్రజాప్రభుత్వానికి ప్రజలే బుద్ది చెప్పే రోజులు వస్తాయని ఆయన అన్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో గాజులపల్లి సర్పంచ్ కరెంగుల సుధాకర్. మల్లేపల్లి మాజీ సర్పంచ్ ఎరుకల తిరుపతమ్మ రవి ఉన్నారు.

## రోడ్ల పై కేజీ వీల్స్ ట్రాక్టర్స్ నిషేధం..

- నిబంధనలు అతిక్రమిస్తే బారీ జరిమాన తప్పదు
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష హెచ్చరిక



**చర్చ: పెద్దపల్లి :**రోడ్ల పై తిరిగే ట్రాక్టర్లు కేజీ వీల్స్ వాడకం నిషేధించామని, ఎవరు కూడా కేజీ వీల్స్ తో ట్రాక్టర్ల ను రోడ్లపై నడపరాదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేజీ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్డు పై నడపడం వల్ల రోడ్లు శాశ్వతంగా పాడవుతున్నాయని, గుంతలు అధికంగా ఏర్పడటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. రోడ్ల పై కేజీ వీల్స్ వాడకాన్ని పూర్తి స్థాయిలో నిషేధించామని కలెక్టర్ తెలిపారు. రోడ్ల పై కేజీ వీల్స్ ట్రాక్టర్ తో ప్రయాణిస్తూ దొరికితే మొదటిసారి 5000 రూపాయలు, రెండవసారి 10000 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని, మూడవసారి దొరికితే సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి వాహనం సీజ్ చేయడం జరుగుతుందని, దీని పై రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ రోడ్ల పైకి వచ్చిన కేజీ వీల్స్ ను వెంటనే జరిమానా విధిస్తూ, సంబంధిత చట్టం కింద కేసులు నమోదు చేయాలని, కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## స్వయం ఉపాధి కొరకు ట్రాన్స్ జెండర్లు దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వెల్లడి



**చర్చ: పెద్దపల్లి :**జనవరి 10 లోపు స్వయం ఉపాధి కొరకు ట్రాన్స్ జెండర్లు దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెద్దపెల్లి జిల్లాలో నివసిస్తున్న ట్రాన్స్ జెండర్ లకు స్వయం ఉపాధి, పునరావాసం కొరకు రాష్ట్ర ప్రభుత్వం చే వికలాంగులు వయోవ ృద్ధులు ట్రాన్స్ జెండర్ సంక్షేమ శాఖ ద్వారా మన జిల్లాకు 2 యూనిట్ల ద్వారా లక్ష యాభై వేల రూపాయలు మంజూరు కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గుర్తింపు కార్డు ఉన్న 18 నుంచి 55 సంవత్సరాల వయసు గల ట్రాన్స్ జెండర్ లు స్వయం ఉపాధి యూనిట్ల కొరకు జనవరి 10 లోపు ఐడిఓసి రూమ్ నెంబర్ 114 లో గల జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో దరఖాస్తుల సమర్పించాలని, ఇతర వివరాలకు 994949461, 9440852495 నెంబర్ నందు సంప్రదించాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## బండ ప్రకాష్ ఆధ్వర్యంలో ముదిరాజులను బీసీ ఏ,లో చేర్చాలని



**చర్చ:- హుస్నాబాద్:** తెలంగాణ రాష్ట్రంలోనిముదిరాజ్ లను బీసీ డి నుండి బీసీ ఏ కు చేర్చాలని సోమవారం రోజు హైద్రాబాద్ లోని బీసీ కమిషన్ కార్యాలయం లో బీసీ కమిషన్ ఛైర్మెన్, సభ్యులను కలిసిన శాషనమండలి డిప్యూటీ ఛైర్మెన్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బండా ప్రకాష్ ముదిరాజ్ నెత్రుత్వంలో రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన ముదిరాజ్ లతో కలిసి విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో నియోజక వర్గ గౌరవ అధ్యక్షులు పెండేల ఐలయ్య ముదిరాజ్, నియోజకవర్గ అధ్యక్షులు చొప్పరి శ్రీనివాస్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ హుస్నాబాద్ మండల అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్ ముదిరాజ్, బైరి చిరంజీవి లు పాల్గొన్నారు.

## పొట్లపల్లి దేవస్థానం అభివృద్ధి పనులు త్వరగా చేపట్టాలి





**చర్చ:- హుస్నాబాద్:** శ్రీ స్వయంభు రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులను హుస్నాబాద్ శాసనసభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్ రెండు సంవత్సరాలు గడిచిన రెండు అడుగుల అభివ ృద్ధి చేయనీ పొట్లపల్లి స్వయంభు రాజ రాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి పనులుమీరు ఇచ్చిన హామీ రెండు సంవత్సరాలు గడుస్తున్న పనులు వెంటనే అమలు చేయాలి ఫిబ్రవరిలో శివరాత్రి వస్తున్న పాలకవర్గం ఏది అభివ ృద్ధి ఏది ఇచ్చిన హామీలు నీటి మూటలేనావెంటనే పాలకవర్గము ఏర్పాటు చేయాలి అభివ ృద్ధి పనులు చేపట్టాలి భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి డిమాండ్
నిర్లక్ష్యం చూపిస్తున్న మంత్రి వైఖరికి నిరసనగా దేవస్థానం నందు భక్తులతో హిందూ సంఘాలతో ఆందోళన చేపడతాం
18 కోట్ల ప్రతిపాదనలు ఎక్కడికి పోయే గోశాల ఎక్కడికి పోయే దేవస్థానం లోపల సిమెంట్ రోడ్లు ఎక్కడికి పాయే దేవస్థానము ముందర ఆర్చి ఎటుపాయేనీ పాలన రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఎందుకు పూర్తి చేయించలేదు ఇంత నిర్లక్ష్యమా హిందూ దేవాలయాలు అంటేహిందూ సంఘాలతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాంఇక్కడ ఎండోమెంట్ సంబంధించిన దేవదాయ శాఖ మంత్రి ఉంటే నిధులు తెచ్చి పనులు చేర్చడంలో ఎందుకు వైఫల్యం చెందినారువెంటనే వీటన్నిటి కూడా మంత్రిసమాధానం చెప్పాలి
ఇప్పటికైనా మంత్రి దేవాలయానికి వెంటనే నిధులు అమలు చేయాలి చేయాలిహామీలు కాదు అమలు చేయాలి
వెంటనే నిధులు తెప్పించి పనులు పూర్తి చేయాలని భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి డిమాండ్ చేయడం జరుగుతుంది.

## ఉపాధి హామీ నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు

- మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నిధుల దుర్వినియోగంపై మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ పై కాంగ్రెస్ నేత అని ల్ ఫిర్యాదు



**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** కరీంనగర్ కార్పొరేషన్ రెండవ డివిజన్ తీగలగుట్టపల్లికి చెందిన కాంగ్రెస్ నేత కొలగాని అనిల్ ప్రజావాణిలో బిజెపి మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ జాతీయ ఉపాధి హామీ నిధులు దుర్వినియోగం చేశారని, దీనిపై వెంటనే విచారణ చేపట్టి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ కి లేఖ అందజేశారు. నిధుల నుండి రూ.లు 50,00,000/- (అక్షరాల యాబది లక్షల రూపాయలు) నగునూరు గ్రామ అభివ ృద్ధి మంజూరి గురించి అయ్యాయని, మంజూరు అయిన నిధులను నగునూరు గ్రామ ప్రజల అభివ ృద్ధి కొరకు వినియోగించకుండా 1వ (ప్రస్తుత 2వ) డివిజన్ బి.జె.పి. తాజా మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ తన స్వంత ఫామ్ హౌజ్, వ్యవసాయ భూముల కొరకు సి.సి. రోడ్డు మరియు డ్రైనేజిని నిర్మాణం కోసం ఖర్చు చేసినట్టు తెలిసిందని, సరియైన సమగ్ర విచారణ జరిపారని లేఖలో పేర్కొన్నారు. నిధులను దుర్వినియోగానికి పాల్పడినట్లయితే మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ మరియు అతనికి సహకరించిన వారిపై, రోడ్డు వేసిన కాంట్రాక్టర్లపై తగు చర్యలు తీసుకోవాలని 2వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలగాని అనిల్ జిల్లా కలెక్టర్ కి రాసిన ఫిర్యాదు లేఖలో పేర్కొంటూ, ఇందుకు సంబంధించిన ఎంబి రికార్డ్ ఆధారాలను సమర్పించాలని విజ్ఞప్తి చేశారు.

## వేడుకల పేరుతో ప్రజల భద్రతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

- ఆనందోత్సాహాల మధ్య న్యూ ఇయర్ వేడుకలు శాంతియుతంగా జరుపుకుందాం.
- డిసెంబర్ 31న జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.
- మద్యం సేవించి ర్యాష్ డ్రైవింగ్ , బైక్ రేసింగ్, ట్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ తొలగించి వాహనాలు నడుపుతే కఠిన చర్యలు.
- డీజేలు, అధిక శబ్ద పరికరాలపై పూర్తి నిషేధం, ఉల్లంఘిస్తే కేసులు తప్పవు.
- మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే,వాహనాల యజమానులపై, తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తాం.
- న్యూ ఇయర్ వేడుకల పేరుతో ప్రజా భద్రతకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవు:

ఎస్పీ మహేష్ బి.గితే.

**చర్చ, సిరిసిల్ల:-** ఆనందోత్సాహాల మధ్య కుటుంబ సభ్యులతో కలసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే. సూచించారు. డిసెంబర్ 31న పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విస్త ృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించనున్నట్లు, నూతన సంవత్సరం సందరరేగా నిర్వహించే ఏ కార్యక్రమమైనా తప్పనిసరిగా పోలీసుల నుంచి ముందస్తు అనుమతులు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డీజేలు,అధిక శబ్దం వచ్చే బాక్సులు ఏర్పాటు చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని హెచ్చరించారు.

### పోలీసుల సూచనలు..

డిసెంబర్ 31న టపాసులు, మైకులు వినియోగించి ప్రజలను ఇబ్బంది పెట్టితే కఠిన చర్యలు తీసుకుంటామని, డిసెంబర్ 31న జిల్లావ్యాప్తంగా డీజేలు పూర్తిగా నిషేధించామని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తే డీజేలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్ చేయడం, వాహనాల సైలెన్సర్ తొలగించి శబ్ద కాలుష్యం స ృష్టించినా, ట్రిబుల్ రైడింగ్ చేయడం లాంటి చర్యలకు పాల్పడితే కేసులతో పాటు జైలు శిక్ష విధించబడుతుందనిఅన్నారు. ఇళ్లు, ప్రైవేట్ ఆస్తులు, వీధి దీపాలపై రాళ్లు వేయడం, ఆస్తులను ధ్వంసం చేయడం, మహిళలను ఇబ్బంది పెట్టడం లేదా అసభ్యంగా ప్రవర్తిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నూతన సంవత్సర వేడుకలలో నిషేధిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగానికి పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే, వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ప్రమాదం జరిగితే సంరక్షకులపై కూడా చర్యలు ఉంటాయన్నారు. నిబంధనల ఉల్లంఘనలపై ప్రజలు వెంటనే డయల్ 100 కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు స్పందించి కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు.

## జనవరి 4న వైజాగ్ లో జరిగే బహిరంగ సభకు కార్మికులంతా తరలిరండి

- జనవరి 4 చలో వైజాగ్ బహిరంగ సభ జయప్రదం చేయండి.
- జిసిసి కార్యాలయం నుండి కుక్కునూరు మెయిన్ రోడ్ వరకు కార్మిక ప్రదర్శన నిర్వహించిన సిఐటియు
- సిఐటియు జిల్లా కార్యదర్శి సాయికిరణ్ పిలుపు




**చర్చ : ప్రతినిధి కుక్కునూరు డిసెంబర్ 29 :** జనవరి 4న సిఐటియు జాతీయ మహాసభలు సందరరేగా విశాఖపట్నంలో జరిగే భారీ బహిరంగ సభ,ప్రదర్శనను కార్మికులంతా జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్ పిలుపునిచ్చారు. సోమవారం నాడు మహాసభలు జయప్రదం కోరుతూ కుక్కునూరు జిసిసి కార్యాలయం నుండి మెయిన్ రోడ్ వరకు సిఐటియు ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందరరేగా సాయికిరణ్ మాట్లాడుతూ... సిఐటియు ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా విశాఖపట్నం నగరంలో 18వ సిఐటియు అఖిల భారత మహాసభలు జరుగుతున్నాయి అని అన్నారు. మూడేళ్ళుగా కార్మికులకు వ్యతిరేక విధానాలపై,సమస్యలు పై చర్చించి నూతన ప్రణాళికలు సిద్ధం చేయడం కోసం మహాసభలు జరుగుతున్నాయి అని అన్నారు. దేశం నలుమూలల నుండి ఈ మహాసభకు ప్రతినిధులకు హాజరుకానున్నారు అని, మహాసభ చివరి రోజు జనవరి 4వ తేదిన ఆర్.టి.సి ద్వారక బస్ స్టాండ్ నుండి ఆర్.కె.బీచ్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించి అనంతరం ఆర్.కె.బీచ్ లో లక్ష మంది కార్మికులతో సిఐటియు జాతీయ అధ్యక్షులు హేమలత అధ్యక్షతన జరిగే బారి బహిరంగ సభలో ముఖ్య అతిధులుగా సిఐటియు జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్ సేన్,మాజీ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.ఏ.గపూర్,రాష్ట్ర అధ్యక్షులు ఏ.వి.నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఆర్.వి.నరసింగరావు తదితరులు పాల్గొని మహాసభలో తీసుకున్న నిర?యాలు కార్మికులు అందరికి తెలియజేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ ప్రదర్శన, బహిరంగ సభకు కార్మికులంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సాయికిరణ్ పిలుపునిచ్చారు. ఈ ప్రదర్శనలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి నాగేంద్రావు సిఐటియు మండల కో కన్వీనర్ కుంజా నాగలక్ష్మి నాయకులు బాడీసా సుజాత,కాక బాప నమ్మ,పాముల అన్నపూర, కమల,కారం నాగలక్ష్మి,గొంది దుర్గమ్మ,అర్థ నాగమణి, శ్రావణి,పద్మ,మంగ, పున్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ మార్చాలని తహసిల్దార్ కు వినతి పత్రం

**చర్చ:- కోహెడ :** మండలంలో సోమవారం రోజున 998 సర్వే నంబర్ కోహెడ డంపింగ్ యార్డ్ ను మార్చాలనికోహెడ తహసీల్దార్ వినతిపత్రం సమర్పించిన సామాజిక కార్యకర్త, వేంకటేశ్వరపల్లి గ్రామస్థుడు పిడిశెట్టి రాజు కోహెడ లో ఉన్న డంపింగ్ యార్డ్ ను వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి మార్చాడాన్ని తక్షణమే రద్దు చేయాలనీ కోరుతూ సామాజిక కార్యకర్త, కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు ఈరోజు కోహెడ తహసీల్దార్ కీ వినతిపత్రం సమర్పించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూఅక్కడ మార్కెట్ కమిటీ ఆఫీస్ గోదాం మిషన్ భాగీరథకు సంబంధించిన వాటర్ స్టోరేజ్ సంపు,పెద్దమ్మ తల్లి దేవాలయం ,చేపల చెరువు,పబ్లిక్ వుండే దగ్గర్లో మరియు చుట్టూ వ్యవసాయం చూసుకొని బ్రతికే వారు వ్యవసాయ కూలీలు, గోదాంలో మండల రైతులు పండించిన పంటను అమ్ముకునే రైతులు మిషన్ భగీరథ అధికారులు,మార్కెట్ అధికారులు,జనాలు తిరుగే సమీపంలో కోహెడ గ్రామనికి చెందిన డంపింగ్ యార్డ్ చేస్తే భయంకరంగా వుంటుంది. వెంకటేశ్వపల్లి గ్రామం వరకు కాలుష్యం, దుర్వాసన వస్తుంది. ఇట్టి డంపింగ్ యార్డుకు ఒక్క కిలోమీటరు దూరంలో కోహెడ క్రాసింగ్ వుంటది అక్కడ వున్న కుక్కలు వెంకటేశ్వరపల్లి కుక్కలు చెత్త చెదారం తిని కుక్కలకు ఎర్రి లేసి మనుషులకు పిల్లలకు దగ్గర్లో వుండే వ్యవసాయ కూలీలకు, గొదాంలో వుండే రైతులకు పబ్లిక్ కీ ప్రాణ భయం ఉంటుందివెంకటేశ్వరపల్లి నివాసుల పక్షాన కోరుతున్నాం దయచేసి మా గ్రామంలో కోహెడ గ్రామానికి చెందిన డంపింగ్





పెట్టవద్దని దీనిని తక్షణమే మార్చాలని వెంకటేశ్వర పల్లి గ్రామ స్థుల అందరి పక్షాణ వెడుకుంటున్నామని రాజు పేర్కొన్నారు.

# నిజాయితీ నత్త నడక నడుస్తుందా

**పెండింగ్ కేసులపై క్రైమ్ మీటింగ్ల ప్రభావం ఏమిటి**

**చర్చ భద్రాద్రి కొత్తగూడెం:** కొత్తగూడెం 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని న్యూ గొల్లగూడెం ప్రాంతంలో జరిగిన బంగారు చోరీ కేసులో నాలుగు నెలలు గడుస్తున్నా పురోగతి లేకపోవడంపై బాధితుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.న్యూ గొల్లగూడెం ఏరియాకు చెందిన బ్రహ్మాండభేరి కిరణ్ కుమార్ రాజు అనే వ్యక్తి ఇంట్లో ఆగస్టు నెలలో సుమారు రెండున్నర తులాల బంగారు చైన్ చోరీ జరిగినట్లు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, తాను ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నానని, ఇంట్లో సీసీ కెమెరాల నిర్మాణం నిమిత్తం ముగ్గురు వ్యక్తులకు పని అప్పగించానని చెప్పారు. అదే రోజు మధ్యాహ్నం భోజనం కోసం ఇంటికి వచ్చి, మెడలో ఉన్న బంగారు చైన్‌ను థ్రెడ్ మిల్ డాష్ బోర్డుపై పెట్టి వాష్‌రూమ్‌కు వెళ్లిన అనంతరం భోజనం చేసి తిరిగి ఆఫీసుకు వెళ్లిపోయానని తెలిపారు. ఆఫీసుకు చేరుకున్న తర్వాత చైన్ లేనట్టు గమనించి తిరిగి ఇంటికి వచ్చి వెతికినప్పటికీ అది లభించలేదని పేర్కొన్నారు.ఇంట్లో పని చేస్తున్న సీసీ కెమెరా సాంకేతిక సిబ్బందిని ప్రశ్నించగా తమకు తెలియదని వారు సమాధానం ఇచ్చారని, అయితే బయట ఉన్న సీసీ కెమెరాల ఫుటేజ్ పరిశీలించగా వారి కదలికలపై అనుమానం కలిగిందని బాధితుడు ఆరోపించారు. దీంతో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి విచారణ





**FIRST INFORMATION REPORT**
(Under section 173 and 176 BNSS)
T.S.P.M. Orders 470,500

1. District Bhadradri Kothagudem P.S. Kothagudem 3 Town Year 2025 FIR No. 198/2025 Date 14-08-2025
2. Acts & Section(s): 305 BNS
3. a) Occurrence of Offence: Day Wednesday Date & Time From 06-08-2025 16:00:00
   Date & Time To 06-08-2025 19:00:00 Prior To Time Period 0
   b) Information Received at P.S.: Date & Time 14-08-2025 18:00:00
   General Diary Reference: Entry No 18 Date & Time 14-08-2025 18:00:00
4. Type of Information: Written
5. Place of Occurrence:
   a) Distance and Direction From P.S.: 1 km, West Beat No.
   b) Address Place Newgollagudem Area/Mandal Kothagudem Street/Village New Gollagudem
   City/District BHADRADRI KOTHAGUDEM State Telangana PIN
   c) In case, outside the limit of this Police Station, then
   Name of P.S. District
6. Complainant / Informant:
   a) Name Kiran kumar raju Bramandabheri
   b) Father's /Husband's Name Thulasiraju
   c) Date/Year of Birth Age 35 Years
   d) Nationality India e) Caste Bhatraju
   f) Passport No Date of Issue Place of Issue
   g) Occupation Private Employee Mobile No. 9642555727
   h) Address House No Newgollagudem Area/Mandal Kothagudem Street/Village New Gollagudem
   City/District BHADRADRI KOTHAGUDEM State TELANGANA PIN 507101
7. Details of known/suspected/unknown accused with full particulars:
   Serial No : 1
   a) Name Unknown
   b) Father's /Husband's Name
   c) Occupation

ప్రారంభించినట్లు తెలిపారు.
అయితే, నాలుగు నెలలు గడుస్తున్నా కేసులో ఎలాంటి పురోగతి కనిపించకపోవడం తనకు తీవ్ర మానసిక వేదన కలిగిస్తోందని బాధితుడు వాపోయాడు. ఇదిలా ఉండగా, కొంతమంది పైరవీ కారులు మధ్యలోకి వచ్చి "డబ్బు ఇస్తే పని చేస్తాం" అంటూ ఆశ చూపుతూ పోలీసులపై అనుమానాలు కలిగేలా మాట్లాడుతున్నారని ఆరోపించారు.బాధితుడు మాట్లాడుతూ, "ఈ రోజుల్లో పోలీసులపై ప్రజల్లో ఎన్నో అనుమానాలు ఉన్నాయి. నా చైన్ తిరిగి వస్తుందన్న నమ్మకం కూడా తగ్గిపోతోంది" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. త్రీ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నిజాయితీ పరుడని అందరూ చెబుతున్నప్పటికీ, ఆ నిజాయితీ పనిచేయని నిజాయితీగా మారిందాఅనే సందేహం కలుగుతోందని అన్నారు.ఇప్పటికే మూడు సార్లు జరిగిన నెలవారీ క్రైమ్ మీటింగ్‌లలో ఈ కేసుపై సమీక్ష జరిగిందాపెండింగ్ కేసులపై పై అధికారులు ద ృష్టి సారించరాస్టేషన్ అధికారులను ప్రశ్నించే వ్యవస్థ లేదాఅని బాధితుడు ప్రశ్నించారు.ఈ విషయంపై తాను ఉన్నతాధికారులను సంప్రదించి మరోసారి ఫిర్యాదు చేయడానికి సిద్ధంగా ఉన్నానని బాధితుడు స్పష్టం చేశారు.

# సురక్ష హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**చర్చ:- హుస్నాబాద్:** మండలంలో సోమవారం రోజున జరిగిన ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరంలోఉచిత వైద్య శిబిరం
జాతీయ సేవా పథకం ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ వారి ఆధ్వర్యంలో సురక్ష హాస్పిటల్స్ హుస్నాబాద్ వారిచే సుందరగిరి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం నాడు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడిందిఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కంది తిరుపతి రెడ్డి గ్రామ సర్పంచి జంగా శిరీష రమణారెడ్డి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు విద్యార్థులు శీతాకాల శిబిరంలో అందిస్తున్న సేవలను ప్రశంసించారు. విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం చాలా మంచి విషయమని తెలుపుతూ, విద్యార్థుల సేవా కార్యక్రమాలలో తమ వంతు తోడ్పాటు మరియు సహకారం ఉంటుందని తెలిపారుఈ శిబిరంలో ఉచితముగా రక్త పరీక్ష, రక్తపోటు, షుగర్ పరీక్షలు చేయడమే కాకుండా ఉచితంగా మందులను అందజేయడం జరిగింది






డాక్టర్ పి. సతీష్ , జనరల్ ఫిజీషియన్ చే అన్ని రకాల రోగాలకు చికిత్స చేయడమే కాకుండా జీవనశైలిలో వచ్చే మార్పుల వల్ల కలిగే వ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగిం దిడాక్టర్ ఎం సాయి శ్రీ స్త్రీలకు సంబంధించిన అన్ని రకాల గర్భకోశ వ్యాధులను పరీక్షించి, స్త్రీలు ఎక్కువగా రక్తహీనత బాధపడుతున్నారని మరియు గర్భకోశ వ్యాధుల పట్ల అవగాహన పెంచుకోవాలని తెలిపారురోజువారి నడక, ధ్యానం, ఉప్పును మితంగా వాడడం, ఆకుకూరలు మరియు గింజ ధాన్యాలను ఆహారంలో ఎక్కువగా తీసుకోవడం ద్వారా రక్త పోటు మరియు మధుమేహ సమస్యలు తగ్గించుకోవచ్చునని వైద్యుల బ ృందం గ్రామ ప్రజలకు వివరించారు.
వైద్య శిబిరంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు
ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇందిర నైనా దేవి సమన్వయకర్తగా వ్యవహరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కంది తిరుపతిరెడ్డి, గ్రామసర్పంచి జంగా శిరీష రమణారెడ్డి, ఉప సర్పంచ్ మే డబోయిన రాజు, వార్డ్ మెంబర్లు, సురక్ష హాస్పిటల్ యాజమాన్యం, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, అధ్యాపకులు డాక్టర్ అనిల్ కుమార్, బాలరాజు, సదానందం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలో యూరియా కొరత లేదు

**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** జిల్లాకు అవసరమైన యూరియా ఎరువులు సరిపడా నిల్వలు ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. కరీంనగర్ జిల్లాలో సోమవారం వరకు 4246 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాకు 22,368 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా ప్రతి సేల్ కౌంటర్ వద్ద షామియానా, త్రాగు నీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఉదయం 6.00 గంటల నుండి కౌంటర్ వద్ద యూరియా సేల్స్ ప్రారంభించాలని ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న యూరియా నిల్వలు మొక్క జొన్న సాగుకు సరిపోతాయని, అవసరాన్ని బట్టి, సరఫరా లోపం రాకుండా ఎరువులు అందుతున్నాయని రైతులకు భరోసానిచ్చారు. యూరియా పంపిణీపై సంబంధిత అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.క ృత్రిమ కొరత స ృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఎవరైనా యూరియా సరఫరాలో సమస్యలు ఎదుర్కొంటే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా, శాస్త్రీయ పద్ధతిలో వినియోగించాలని రైతులను కలెక్టర్ కోరారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి వల్ల పేద ప్రజలకు లబ్ధి



- హెల్ప్ డెస్క్ ద్వారా సహాయం అందిస్తున్నాం
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరంగా మారిందని, అనారోగ్యంతో బాధపడుతూ, ఆసుపత్రులలో చికిత్స పొందిన వారిని ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ లోని స్థానిక సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో సోమవారం చెక్కులు పంపిణీ చేశారు. మూడు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ప్రజల
సమస్యలకు పరిష్కార వేదిక అయ్యిందని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో మందిని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకున్నామన్నారు. ఇప్పటికి దాదాపు ఐదు వందలకు పైగా కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరిందని నరేందర్ రెడ్డి తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో లేదా సుడా కార్యాలయంలో బాధితులు
సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఊటూర్ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు "మోడీ కానుక" సైకిల్ల పంపిణీ






**చర్చ :- మానకొండూర్ :** ఈరోజు మానకొండూర్ మండలంలోని ఊటూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ సహకారంతో "మోడీ కానుకగా" సైకిల్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు సైకిల్లు అందించారు. సందర్భంగా విద్యార్థులు బండి సంజయ్ కుమార్ కి క ృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా అధికారి మధుసూదనాచారి, బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, రంగు భాస్కరాచారి, బిజెపి మాజీ మండల అధ్యక్షులు లక్ష్మీపూర్ ఉప సర్పంచ్ రాపాక ప్రవీణ్, ఊటూర్ సర్పంచ్ వెలిశెట్టి కళ్యాణి-కిషోర్, మాజీ ఎంపీటీసీ గోపు శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ సాదా శ్రీనివాసరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రమాదేవి, బిజెపి నాయకులు: పోచంపల్లి శ్రీనివాస్, గంగాదేవి శ్రీనివాస్, ముద్దసాని వెంకటరాజు రెడ్డి, ముత్యం వినయ్, సింగారపు కుమారస్వామి, ఉప్పు రవీందర్, వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.


# ఓపెన్ జిమ్ ల మరమ్మతు చేయండి

**- ప్రజావాణి లో మున్సిపల్ కమీషనర్ కి కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్ వినతి**



**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** కరీంనగర్ నగర పలక సంస్థ పరిదిలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్లను మరమత్తు చేయాలనీ ప్రజావాణిలో నగర పాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ కి కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్ వినతి పత్రం అందచేసారు. కరీంనగర్ నగర ప్రజల ఆరోగ్య పరిరక్షణకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ ల నిర్వహణ బాధ్యత కాంట్రాక్టర్ దా లేక నగరపాలక సంస్థదా తెలియడం లేదని అన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 3.60 కోట్లతో నగరంలో పలుచోట్ల యుద్ధ ప్రాతిపాదికన 30 జిమ్ములు ఏర్పాటు చేసారని.. ఒక్కో ఓపెన్ జిమ్ కు 12 లక్షల వ్యయం చేసి, వాటి నిర్వహణను మాత్రం గాలికి వదిలేశారని మండిపడ్డారు. చలికాలం కావడంతో ఎక్కడ చూసినా ఓపెన్ జిమ్ లు కిటకిటలాడుతున్నాయని, వ్యాయామం చేసే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని అన్నారు. ఓపెన్ జిమ్ముల వద్ద పరికరాలు చెడిపోయి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు నగరపాలక సంస్థ అధికారులకు నిర్వహణ విషయం తెలియజేసిన పట్టించుకోవడం లేదన్నారు. ఓపెన్ జిమ్ లు గత పాలక వర్గం నగర ప్రజల ఆరోగ్యం కోసం పెట్టారా... కమిషన్ల కోసం పెట్టారా అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికైనా వాటిని మరమత్తు చేసి, నగర ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు.

# అంగన్వాడీ కేంద్రాలను ఉపయోగించుకోవాలి : గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి



**ఖమ్మం జిల్లా :** వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు గ్రామంలో ఉన్న అంగనవాడి కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం శెట్టిపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామములోని చిన్న పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలకు అంబన్వాడీలకు పంపించాలని కోరారు. ప్రభుత్వం చిన్నారులకు ఎదిగేందుకు మంచి పౌష్టిక ఆహారం అందిస్తుందని,వాటితో పిల్లల ఆరోగ్యాలు మెరుగు పరుస్తాయని అన్నారు. అలాగే ప్రభ్యుత్వం విద్యార్థులకు బాలామ ృతం, యూనిఫామ్ లు అందిస్తుందని ఇట్టి కేంద్రాలను గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలను కోరారు.

# సిఐటియు జిల్లా కమిటీ సభ్యులుగా కోలీకపోగు సర్వేశ్వరరావు



**చర్చ, సత్తుపల్లి:** ఖమ్మం జిల్లా సిఐటియు 12వ మహాసభలో ఈ నెల 27, 28 తేదీల్లో ఖమ్మం పట్టణంలో మంచికంటి భవన్ లో ఘనంగా నిర్వహించటం జరిగింది. రెండు రోజులపాటు జరిగిన ఈ మహాసభలు అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది సత్తుపల్లి పట్టణానికి చెందిన సిఐటియు నాయకులు కోలికపోగు సర్వేశ్వరరావు ను సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, గత కొద్ది సంవత్సరాల నుంచి అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి అంచ అంచలుగా ఎదిగిన కార్మిక నేత గా ఎల్లప్పుడూ కార్మిక పక్షాన పోరాడుతూ గుర్తింపు తెచ్చుకున్నారు కొలిగాపోగు సర్వేశ్వరరావు ఈ ఎన్నిక పట్ల పలు ప్రజా సంఘాలు సామాజిక సంఘాలు పట్టణ ప్రముఖులు, వివిధ కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని ని పరామర్శించిన తుంబూరు దయాకర్ రెడ్డి



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో కాలుకు శస్త్ర చికిత్స చేయించుకున్న పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు ను సోమవారం రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డ్ ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జి తుంబూరదయాకర్ రెడ్డి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరు, ప్రస్తుత ఆరోగ్య స్థితిగతులపై అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# కేవలం ఐదు నిమిషాలే అసెంబ్లీ నుంచి వెళ్లిపోయిన కేసీఆర్



**హైదరాబాద్, డిసెంబర్ 29:** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. సభ ప్రారంభమైన ఐదు నిమిషాల్లోనే బీఆర్ఎస్ అధినేత తిరుగుపయనమయ్యారు. సంతాప తీర్మానాలు ముగిసిన వెంటనే కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. కాగా.. ఈరోజు (సోమవారం) ఉదయం నందినగర్‌లోని నివాసం నుంచి అసెంబ్లీకి చేరుకున్నారు కేసీఆర్. ఈ సందర్భంగా మాజీ సీఎంకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. ఆపై కేసీఆర్‌ను ఎమ్మెల్యేలు సభలోకి తీసుకెళ్లారు. కేసీఆర్ వెళ్లిన కాసేపటికే తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. మిగతా సభ్యులు అందరికంటే ముందుగానే కేసీఆర్ వెళ్లి తన చైర్‌లో కూర్చున్నారు.సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ హాల్లోకి రాగానే కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. అలాగే సీఎం తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. ఆపై సభ ప్రారంభం కాగానే కొద్దిసేపు మాత్రమే సభలో ఉన్నారు కేసీఆర్. తర్వాత మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు బయటికి వచ్చారు. అనంతరం అసెంబ్లీ నుంచి తిరిగి నందినగర్ నివాసానికి గులాబీ బాస్ వెళ్లిపోయారు.కసీఆర్‌ను కలిసిన సీఎం రేవంత్ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కేసీఆర్ దగ్గరకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ దగ్గరికి వెళ్ళి బాగున్నారా అని సీఎం పలకరించగా.. తిరిగి బాగున్నాను అంటూ రేవంత్‌కు కేసీఆర్ సమాధానం ఇచ్చారు. అలాగే కేసీఆర్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, ఆది శ్రీనివాస్ పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సీపీఐ ఎమ్మెల్యే కునమనేని సాంబశివరావు కలిసి కరచాలనం చేశారు.

# చైనీస్ మాంజ వినియోగం, విక్రయంపై నిషేధం




**నల్లగొండ, డిసెంబర్ 29 :** నల్లగొండ జిల్లాలో చైనీస్ మాంజ (నైలాన్/ప్లాస్టిక్ పూతతో తయారు చేసిన ప్రమాదకర దారం) వినియోగం, నిల్వ, విక్రయాలపై పూర్తిస్థాయి నిషేధం అమలులో ఉందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఈ నిషేధాన్ని ఉల్లంఘించే వ్యాపారులపై ఎలాంటి సడలింపు లేకుండా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చైనీస్ మాంజ కారణంగా చిన్నపిల్లలు, యువకులు, పాదచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర గాయాలకు గురవుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, ముఖ్యంగా మెడ, ముఖం, చేతులకు ప్రాణాంతక గాయాలు సంభవిస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా పక్షులు, విద్యుత్ తీగలు, ప్రజా ఆస్తులకు కూడా భారీ నష్టం జరుగుతోందన్నారు.చైనీస్ మాంజ విక్రయాలు పూర్తిగా అరికట్టేందుకు జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణాలు, గ్రామాల్లో ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి, దుకాణాలు, గోదాములు, తాత్కాలిక స్టాళ్లు, రహస్య నిల్వలు అదేవిధంగా ఆన్‌లైన్ విక్రయాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తనిఖీల్లో చైనీస్ మాంజ విక్రయాలు లేదా నిల్వలు బయటపడితే మాంజను వెంటనే స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, అవసరమైతే అరెస్టులు కూడా చేస్తామని హెచ్చరించారు. అలాగే నిషేధాన్ని ఉల్లంఘించిన వ్యాపారుల లైసెన్సులు రద్దు చేయించడంతో పాటు, దుకాణాలు, గోదాములను సీజ్ చేయడానికి రెవెన్యూ, మున్సిపల్ శాఖలతో సమన్వయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చిన్నపిల్లలకు చైనీస్ మాంజ అందించినా, బహిరంగ ప్రదేశాల్లో చట్ట విరుద్ధంగా మాంజ ఎగరేసినా లేదా ప్రమాదాలకు కారణమైనా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. చైనీస్ మాంజ విక్రయాలు జరుగుతున్నట్లు ఎక్కడైనా తెలిసిన వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రజల ప్రాణ భద్రతే పోలీస్ శాఖకు ప్రధాన లక్ష్యమని, చైనీస్ మాంజ విషయంలో చట్టం అమలు ఖచ్చితమని, ఎలాంటి మినహాయింపులు ఉండవని ఎస్పీ తేల్చి చెప్పారు.

# అసెంబ్లీలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఫస్ట్ స్పీచ్



**హైదరాబాద్, డిసెంబర్ 29:** తెలంగాణ శాసనసభ శీతాకాల సమావేశాలు ప్రారం భమయ్యాయి. ఈ సమావేశాల్లో అందరి దృష్టిని ఆకర్షించిన అంశాల్లో మొదటి ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభకు హాజరు కావటం అయితే.. రెండోది జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఘనవిజయం సాధించి తొలిసారి ఎమ్మెల్యేగా సభలో అడుగుపెట్టిన నవీన్ యాదవ్ . ఎమ్మెల్యే హోదాలో తన మొట్ట మొదటి ప్రసంగంతోనే నియోజకవర్గ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చి నవీన్ యాదవ్ తనదైన ముద్ర వేశారు. సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. నవీన్ యాదవ్ భావోద్వేగానికి గుర య్యారు. 'నాపై నమ్మకంతో అవకాశం ఇచ్చి గెలిపించిన గౌరవ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు. రెండేళ్ల క్రితం ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో నా పేరును ప్రస్తావించారు. ఇప్పుడు అదే సభలో ఆయనతో పాటు తోటి సభ్యుడిగా కూర్చోవడాన్ని నా అదృష్టంగా, గౌరవంగా భావిస్తున్నాను' అని వ్యాఖ్యానించారు. సభ మర్యాదలను కాపాడుతూ.. ముఖ్యమంత్రి సూచనలతో జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ప్రతిజ్ఞ చేశారు.కేవలం రాజకీయ కృతజ్ఞతలకు పరిమితం కాకుండా.. తన నియోజకవర్గంలోని దీర్ఘకాలిక సమస్యలను నవీన్ యాదవ్ సూటిగా ప్రభుత్వం ముందుంచారు. వర్షాలు కురిసిన ప్రతిసారీ కృష్ణానగర్ ప్రాంతం జలమ యమవుతోందని.. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటం వల్ల సామాన్య ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని తెలిపారు. దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. జూబ్లీహిల్స్ పరిధిలోని పలు బస్తీల్లో ఇళ్లకు అతి సమీపంలో ఉన్న హైటెన్షన్ విద్యుత్ తీగల వల్ల ఇప్పటివరకు పదుల సంఖ్యలో మరణాలు సంభవించాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ లైన్లను భూగర్భ కేబుల్స్‌గా మార్చాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో పేద విద్యార్థుల కోసం ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాలల అవసరం ఎంతో ఉందని వెంటనే వీటిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. కొత్త ఎమ్మెల్యే అయినప్పటికీ ఎంతో అనుభవజ్ఞుడిలా సమస్యలపై నవీన్ యాదవ్ చేసిన ప్రసంగాన్ని తోటి సభ్యులు అభినందించారు. కాగా, సంతాప తీర్మానాలు, ప్రశ్నోత్తరాల సమయం అనంతరం ఉభయ సభలు వాయిదా పడ్డాయి. తిరిగి జనవరి 2న సభలు ప్రారంభం కానున్నాయి.

# సొంత శాఖపై మంత్రిగా ఉత్తమ్‌కు ఇంకా పట్టు రానట్టుంది



**హైదరాబాద్, డిసెంబర్ 29:** మంత్రి ఉత్తమ్. ఉత్త మాటలు మాట్లాడుతున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. ఉత్తమ్‌కు సీఎం రేవంత్ రెడ్డి గాలి సోకినట్టుంది. ఉత్తమ్‌కు రేవంత్ రెడ్డి సావాస దోషం పట్టుకుందన్నారు. పాలమూరు ప్రాజెక్ట్ కోసం నేల మీద పడుకుని పని చేశాను. ఆరున్నర లక్షల ఎకరాలకు నీళ్లిచ్చాం. 90 టీఎంసీలను 45 టీఎంసీలకు తగ్గించారా..? లేదా..? ఉత్తమ్ చెప్పాలన్నారు. డీపీఆర్ వాపస్ వచ్చి ఏడాది అయినా.. మౌనం ఎందుకు..? మా హయాంలో ఏడు అనుమతులు తెచ్చాం.. రెండేళ్లలో ఒక్క అనుమతి అయినా తెచ్చారా..? అని హరీష్ రావు హరీష్ రావు ప్రశ్నించారు. పాలమూరు ద్రోహులు కాంగ్రెస్ నేతలు గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టులో కేసు వేసి అడ్డుకున్న ద్రోహి ఉత్తమ్ కుమార్ రెడ్డి అని మండిపడ్డారు. రెండు టన్నెల్స్ బీఆర్ఎస్ హాయాంలోనే పూర్తి అయ్యాయన్నారు.మిస్టర్ ఉత్తమ్ మీ చేతకాని తనాన్ని మాపై రుద్దుతున్నారు. కొడంగల్ నారాయణపేట లిఫ్ట్ కు రెండేళ్ళ క్రితం కొబ్బరికాయ కొట్టి డీపీఆర్ ఎందుకు పంపలేదని ప్రశ్నించారు. సొంత శాఖపై మంత్రిగా ఉత్తమ్‌కు ఇంకా పట్టు రానట్టుంది. ఇంకెప్పుడు జ్ఞానం పెంచుకుంటాడోనన్నారు.ఎస్ఎల్బీసీపై బీఆర్ఎస్ ప్రభుత్వం 1900కోట్లు ఖర్చు పెట్టింది. ఏడు ప్రాజెక్టులకు ఢిల్లీ నుంచి ఫైనల్ అనుమతులు తెచ్చాం. కాంగ్రెస్ హయాంలో 3 డీపీఆర్‌లు వాపస్ వచ్చాయి. రెండేళ్లలో ఉత్తమ్ ఒక్క అనుమతి కూడా తేలేదన్నారు హరీష్ రావు.సభను కనీసం 15రోజులు జరపాలి..సభను కనీసం 15రోజులు జరపాలని బీఏసీలో పట్టు పట్టాం. వారం రోజులు జరుపుతామని స్పీకర్ చెప్పారని హరీష్ రావు అన్నారు. వారం తర్వాత మళ్లీ బీఏసీని పిలుస్తామన్నారు. నదీ జలాలపై సభలో బీఆర్ఎస్ కూడా పీపీటీకి అవకాశం ఇవ్వాలని బీఏసీలో లేవనెత్తాం . కాంగ్రెస్ వచ్చాక క్వశన్ అవర్ 6 రోజులు మాత్రమే పెట్టారు. ప్రతీ రోజు క్వశ్చన్ అవర్ పెట్టాలని కోరాం. ఖాళీగా ఉన్న 16 హౌస్ కమిటీలు వేయాలని కోరాం. ఎజెండా పంపే పద్ధతి సరిగా లేదు. 24గంటల ముందే అజెండా ఇవ్వాలని కోరాం. 15 అంశాలపై సభలో చర్చించాలని పట్టు పట్టామన్నారు.

# అసెంబ్లీ వద్ద మాజీ సర్పంచ్‌లు అరెస్ట్



**హైదరాబాద్, డిసెంబర్ 29:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం (డిసెంబర్ 29) నుంచి ప్రారంభం అయ్యాయి. అయితే సమావేశాలకు ముందు అసెంబ్లీ ప్రాంగణం వద్ద ఉద్రిక్తత నెలకొంది. గత ప్రభుత్వం హయాంలో ఆయా గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని.. ఆ నిధులను వెంటనే విడుదల చేయాలంటూ మాజీ సర్పంచ్‌లు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వంపై మరింత ఒత్తిడి పెంచేందుకు.. అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం అవుతున్న సమయంలో.. అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నించారు. దీంతో అసెంబ్లీ వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.మాజీ సర్పంచ్‌లు అరెస్ట్.అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండటంతో పోలీసులు.. మాజీ సర్పంచ్‌లను అడ్డుకున్నారు. పలువురిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ క్రమంలో దాదాపు రూ. 531 కోట్ల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలంటూ.. సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు మాజీ సర్పంచ్‌లు. పాత బిల్లులు రాక రెండేళ్లుగా ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేకపోతున్నామంటూ వాపోయారు. ప్రభుత్వం ఇప్పటికైనా గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న నిధులను విడుదల చేయాలంటూ నినాదాలు చేశారు.అసెంబ్లీ ముట్టడికి మాజీ సర్పంచ్‌లు ముందుగానే పిలుపునివ్వడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. అసెంబ్లీ వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరించారు. వందలాది మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసి.. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అసెంబ్లీ పరిసరాల్లో మూడు అంచెల భద్రతను ఏర్పాటు చేసినట్లు సమాచారం. కాగా, తొలిరోజు శాసనసభ, శాసన మండలిలో ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని రద్దు చేశారు. ఉభయ సభల్లో దివంగత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సంతాప తీర్మానాలు ప్రవేశపెట్టారు. శాసనసభలో దివంగత ఎమ్మెల్యేలు రామ్ రెడ్డి, దామోదర్ రెడ్డి, కొండా లక్ష్మారెడ్డిలకు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. శాసన మండలిలో మాధవరం జగపతిరావు, అహ్మద్ పీర్ షబ్బీర్‌లకు సంతాప తీర్మానాలు ప్రవేశపెట్టారు.కేసీఆర్.. వచ్చారు, వెళ్లారు కాగా, సుదీర్ఘ విరామం తర్వాత సభకు హాజరైన తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకం చేసి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా కేసీఆర్ వద్దకు వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి.. ఆయన ఆరోగ్యం గురించి వాకబు చేశారు. ఇక కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా కేసీఆర్‌కు అభివాదం చేశారు. అయితే తొలిరోజు అసెంబ్లీ సమావేశాలకు హాజరైన కేసీఆర్.. ఇకపై జరిగే సమావేశాలకు హాజరవుతారా లేదా అనే దానిపై క్లారిటీ లేదు.


## పంటల సాగుకు సరిపడా యూరియా నిలువలు
# జిల్లాలో ఎరువుల కొరత లేదు

- రైతులు ఆందోళన చెందవద్దు
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** రాజన్న సిరిసిల్ల జిల్లాలో పంటల సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో వెల్లడించారు. యూరియా విషయమై రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ఎరువులను రైతుల పంటల సాగు విస్తీరా?నికి అనుగుణంగా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు.
వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎరువులు పక్కదారి పట్టకుండా, ఇతర అవసరాలకు వాడకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా అందుబాటులో ఉందని సూచించారు.జిల్లాలో యాసంగి సాగు కోసం మొత్తం 21 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా, ఇప్పటి దాకా 10 వేల 991 మెట్రిక్ టన్నులు పంపిణీ చేశామని వెల్లడించారు. మిగతా కావాల్సిన ఎరువులు కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రైవేట్ డీలర్లు 223, పీసీసీఎస్ షాపులు 54, డీసీఎంఎస్ 16, ఏఆర్ ఎస్ కే 13 ఎరువుల షాపులు ఉన్నాయని, అన్ని షాపులలో రోజూ ఉదయం ఆరు గంటల నుంచి విక్రయాలు మొదలు పెట్టాలని, ఎరువుల విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

# జవహర్ నగర్ పోస్టాఫీసు కరీంనగర్ హెడ్ పోస్టాఫీసులో విలీనం

### పోస్టల్ ఎస్పీ కె.శివాజీ



**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** కరీంనగర్ జ్యోతినగర్ ప్రాంతంలో ఉన్న జవహర్ నగర్ పోస్టాఫీసును కరీంనగర్ హెడ్ పోస్టాఫీసులో విలీనం చేయడం జరిగిందని, జనవరి 1వ తేది నుంచి జవహర్ నగర్ పోస్టాఫీసులో ఏలాంటి తపాలా సేవలు అందుబాటులో ఉండవని కరీంనగర్ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కె.శివాజీ ఒక ప్రకటనలో తెలిపారు. జవహర్ నగర్ బ్రాంచి పోస్టాఫీసులో ఇప్పటివరకు సేవలు పొందిన కస్టమర్లు జనవరి 1నుంచి తమ తపాలా సేవలను సమీపంలోని ముకరంపుర పోస్టాఫీసు లేదా కరీంనగర్ హెడ్ పోస్టాఫీసులో పొందాలని సూచించారు. శాఖాపరమైన పాలసీ విధానంలో భాగంగా ఈ బ్రాంచి విలీనం జరిగిందని, ఈ విలీనానికి ప్రజలు, ఖాతాదారులు సహకరించాలని పోస్టల్ ఎస్పీ శివాజీ ప్రకటనలో కోరారు.

# 100% ఉద్యోగ అవకాశాలు కల్పించే ట్రైనింగ్స్ బయలుదేరిన భద్రాద్రి జిల్లా యువత




**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం ఆద్వర్యంలో జిల్లాలో యువతీ, యువకులకు నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఎల్ఎస్సి (లాజిస్టిక్స్ స్కిల్ కౌన్సిల్) మరియు రీడింగ్టన్ ఫౌండేషన్ (సిఓఎల్టీఈ) సహకారంతో స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ %డ% 100% ప్లేస్ మెంట్ సపోర్ట్ ప్రోగ్రాం కు సెలెక్ట్ ఐన యువతి యువకులు (26) మందిని సోమవారం 28.12.2025 న కలెక్టరేట్ నుండి వారికోసం ప్రత్యేకంగా బస్ ఏర్పాటు చేసి హైదరాబాద్ ట్రైనింగ్స్ కు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని పేద కుటుంబాలకు చెందిన యువతి యువకులు ఈ లాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రపంచం లో వేగంగా అభివ ృద్ధి చెందుతూ ఎక్కువ ఉపాధి అవకాశాలను కల్పిస్తున్న రంగం లాజిస్టిక్స్, ఎక్సపోర్ట్ %డ% ఇంపోర్ట్ రంగమని, ఈ రంగంలో 100% ప్లేసెమెంట్ సపోర్ట్ ఉన్నందున ప్రతిఒక్కరు ట్రైనింగ్ తీసుకోని ఉద్యోగం పొందాలని, మీ కుటుంబ సభ్యులు గర్వ పడేలా, జిల్లాకు ఆదర్శవంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ చూచించారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు అసెంబ్లీలో దుమారం

**హైదరాబాద్, డిసెంబర్ 29:** తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అసెంబ్లీలో తీవ్ర దుమారం రేపాయి. మేడిగడ్డ ప్రాజెక్ట్ మాదిరిగానే తనుగుల చెక్ డ్యాంను బాంబులు పెట్టి పేల్చేశారంటూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపిం చారు. ఈ విమర్శతో అసెంబ్లీలో అలజడి రేగింది. కౌశిక్ రెడ్డి వ్యాఖ్య లపై కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. బాంబులు పెట్టి పేల్చారని ఆరోపణలు చేయడం ఏమిటంటూ కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ సభ్యులు ఎదురుదాడికి దిగారు. రికార్డుల నుంచి ఆ పదాలు తొలగించాలంటూ స్పీకర్‌ను కాంగ్రెస్ సభ్యుడు నాగరాజు కోరారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.2023 ఏడాది చివర్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. దీనికి కొన్ని నెలల ముందు లక్షల కోట్ల రూపాయిలు ప్రజాధనం వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ రిజర్వాయర్‌లోని పలు పిల్లర్లు కుంగాయి. ఈ అంశం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. రూ.లక్షల కోట్లు వెచ్చించి నిర్మించిన ప్రాజెక్ట్ నిర్మాణంలో లోపానికి కారణం నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మంటూ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పించింది. అంతేకాకుండా తాము అధికారంలోకి వస్తే.. దీనిపై న్యాయ విచారణ చేపడతామంటూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఓటరు పట్టం కట్టాడు. రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది.

# కామారెడ్డిలో బాంబుల కలకలం ఓ శునకం స్పాడ్ డెడ్

**నిజామాబాద్ జిల్లా, డిసెంబర్ 29:** కామారెడ్డిలో బాంబులు కలకలం రేపాయి గర్గుల్ గ్రామ శివారులోని మొగుళ్ల సాయగౌడ్ అనే వ్యక్తికి చెందిన పొలంలో బాంబు పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఓ కుక్క అక్కడికక్కడే మృతిచెందిందిబాంబు పేలుడు ఘటనతో భారీ శబ్దంతో పాటు ఒక్కసారిగా పొగలు అలుముకున్నాయి. దీంతో స్థానికులు, రైతులు ఉలిక్కిపడ్డారు. ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు తమ పొలాల్లో బాంబులు పెట్టి వెళ్లారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనంతరం ఈ ఘటనపై దేవునిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేశారు.

# హంపి, అర్జున్‌లకు సీఎం చంద్రబాబు అభినందనలు



**అమరావతి, డిసెంబర్ 29:** ఎఫ్ఐడీఈ వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన చెస్ క్రీడాకారులు కోనేరు హంపి, అర్జున్ ఎరిగైసి తమ సత్తా చాటారు. ఈ పోటీల్లో వీరు కాంస్య పతకాలను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా వీరికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలియజేశారు. తన ఎక్స్ ఖాతా వేదికగా వీరిద్దరికి వేర్వేరుగా ఆయన అభినందనలు తెలిపారు. ఎఫ్ఐడీఈ వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం గెలుచుకున్న కోనేరు హంపికి అభినందనలు చెప్పారు. ఒక ఫలితంతో ఛాంపియన్‌లను నిర్వచించరని.. అత్యున్నత స్థాయిలో మళ్లీ మళ్లీ పోటీ పడే ధైర్యం ద్వారా నిర్వచించవచ్చునని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ వేదికపై కాంస్య పతకం సాధించడం ద్వారా నిజమైన ప్రతిభ ప్రతిబింబించిందన్నారు. స్థిరమైన మీ ప్రయాణం లక్షలాది మంది భారతీయులకు గర్వ కారణమే కాకుండా స్ఫూర్తిదాయకమని కోనేరు హంపీపై సీఎం చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. ఎఫ్ఐడీఈ వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం గెలుచుకున్న అర్జున్ ఎరిగైసికి సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ప్రముఖ చెస్ ఛాంపియన్ గ్రాండ్ మాస్టర్ విశ్వనాథ్ ఆనంద్ తర్వాత ఈ ఘనత సాధించిన ఏకైక భారతీయ పురుష ఆటగాడు అర్జున్ ఎరిగైసి అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ పుత్రుడైన అర్జున్ భారతదేశ విశిష్ట చెస్ వారసత్వానికి మరో గర్వకారణమైన అధ్యాయనానికి శ్రీకారం చుట్టారంటూ అర్జున్‌ను సీఎం చంద్రబాబు ప్రశంసించారు.

# అప్సా ఎన్నికల పోలింగ్ సచివాలయంలో సందడి




**అమరావతి, డిసెంబర్ 29:** సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ అసోసియేషన్ ఎన్నికల పోలింగ్ (సోమవారం) ఉదయం ప్రారంభమైంది. ప్రత్యేక ఎన్నికల అధికారి జంపని శివయ్య పర్యవేక్షణలో పోలింగ్ జరుగుతోంది. అప్సా అధ్యక్ష పదవితో పాటు మరో ఎనిమిది కార్యవర్గ సభ్యుల పదవులకు, ఒక ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్‌కు నేడు పోలింగ్ నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. ఈ ఎన్నికల్లో ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. సాయంత్రం ఐదు గంటల నుంచి ఓట్ల లెక్కింపు, అనంతరం ఫలితాలను ప్రకటించనున్నారు. మొత్తం 1162 మంది ఓటర్లు పాల్గొననుండగా.. ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్‌కు 75 మంది ఓటర్లు ఓటు వేయనున్నారు. ఎన్నికల్లో 9 అప్సా కార్యవర్గ పదవులకు ఎన్నిక నిమిత్తం 23 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. పోలింగ్ కోసం మొత్తం ఏడు బ్యాలెట్ బాక్సులను ఏర్పాటు చేశారు. అప్సా అధ్యక్ష పదవికి జి. రామకృష్ణ, కోట్ల రాజేష్, ఎం. కాటంరాజు, వి. కోటేశ్వరరావు మధ్య పోటీ నెలకొంది. ఎన్నికల నేపథ్యంలో సచివాలయంలో సందడి వాతావరణం నెలకొంది.

# మంత్రి భావోద్వేగం రంగంలోకి సీఎం చంద్రబాబు



**అమరావతి, డిసెంబర్ 29:** సాంకేతిక అంశాలను పక్కన పెట్టి జిల్లాల పునర్విభజనను గత వైసీపీ ప్రభుత్వం చేపట్టడం వల్ల పలు సమస్యలు తలెత్తుతున్నాయి. వీటిని పరిష్కరించేందుకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి మార్పుపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రంగా రాయచోటినే ఉంచాలంటూ ఆందోళనలు, నిరసనలకు దిగారు. సోమవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి మార్పుపై మంత్రి రాం ప్రసాద్ రెడ్డి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. దాంతో ఈ సమావేశంలో కొద్ది సేపు నిశబ్దం ఆవరించింది. జిల్లా కేంద్రం మార్చుకుంటే ఎదురయ్యే సాంకేతిక ఇబ్బందులను మంత్రి రాం ప్రసాద్‌కు సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించారు. రాయచోటి అభివృద్ధిని తాను చూసుకుంటానంటూ మంత్రి రాం ప్రసాద్ రెడ్డికి సీఎ చంద్రబాబు హామీ ఇచ్చారు. అనంతరం అన్నమయ్య జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితోపాటు రాం ప్రసాద్ రెడ్డి కేబినెట్ నుంచి బయటకు వచ్చారు. మీడియా ప్రతినిధులతో మాట్లాడకుండానే రాం ప్రసాద్ రెడ్డి బయటకు వెళ్లిపోయారు.

# ఏపీలో మందుబాబులకు గుడ్ న్యూస్ అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలు!

**అమరావతి, డిసెంబరు 29 :** 2026 నూతన సంవత్సర వేడుకలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ 31 రాత్రి వేడుకలు చేసుకునే వారి కోసం రాష్ట్రవ్యాప్తంగా మద్యం విక్రయాల సమయాన్ని పొడిగిస్తూ ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పాత ఏడాదికి వీడ్కోలు చెబుతూ, కొత్త ఏడాదికి స్వాగతం పలికే క్రమంలో సామాన్యులకు, పర్యాటకులకు ఇబ్బంది కలగకుండా ఈ వెసులుబాటు కల్పించారు. గతేడాది అనుసరించిన విధానాన్నే ఈ ఏడాది కూడా కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నూతన నిబంధనల ప్రకారం, రాష్ట్రంలోని %ూ%4 మద్యం దుకాణాలు డిసెంబర్ 31 మరియు జనవరి 1వ తేదీ రాత్రుల్లో అర్ధరాత్రి 12 గంటల వరకు తెరిచి ఉంచవచ్చు. అలాగే, బార్లు, ఇన్-హౌస్ లైసెన్సులు కలిగిన హోటళ్లు, ఏపీ టూరిజం హోటళ్లు మరియు ఈవెంట్ పర్మిట్లు ఉన్న చోట రాత్రి 1 గంట వరకు మద్యం విక్రయాలకు మరియు సర్వీసులకు అనుమతి ఇచ్చారు. వేడుకల జోష్‌లో ఉన్న వారికి ఇది నిజంగానే ఊరటనిచ్చే అంశం. అయితే, సమయం పెంచడమే కాకుండా నిబంధనల విషయంలోనూ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించనుంది. ఈ వేడుకల సాకుతో అక్రమ మద్యం లేదా పన్ను చెల్లించని మద్యం అమ్మకాలు జరిగితే సహించేది లేదని ఎక్సైజ్ శాఖ హెచ్చరించింది. సరిహద్దుల నుండి అక్రమ మద్యం రాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. వేడుకలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు నిరంతరం నిఘా ఉంచాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# 2025 వార్షిక నేర నివేదిక విడుదల ఏపీ క్రైం రేట్‌పై డీజీపీ మాటల్లో




**అమరావతి, డిసెంబర్ 29:** గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఏపీలో క్రైం రేటు బాగా తగ్గిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. 2025 సంవత్సరానికి గాను వార్షిక నేర నివేదికను (సోమవారం) ఏపీ డీజీపీ విడుదల చేశారు. ఈ సందర్భ ంగా మీడియాతో మాట్లాడుతూ.. మహిళలకు రక్షణ, మత్తు పదార్థాల రవాణా, సెల్‌ఫోన్ల రికవరీ వంటి అనేక వాటిలో మంచి పురోగతి సాధించామని చెప్పుకొచ్చారు. నిరంతరం సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఈ నేరాలను మరింత తగ్గించేలా నూతన ఏడాదిలో పోలీసులు పని చేస్తారన్నారు. వచ్చే పదేళ్లల్లో పోలీసింగ్ ఎలా ఉంటుందనే దానిపై వర్క్‌షాపు నిర్వహిస్తున్నామని అన్నారు. పోలీసు విధుల్లో వచ్చిన మార్పులు, సాంకేతిక పరిజ్ఞానం, ఎలా అందిపుచ్చుకోవాలో వివరిస్తామని తెలిపారు. సంక్రాంతి పండుగ తర్వాత ఈ వర్క్‌షాపు ఉంటుందని వెల్లడించారు. చర్యలు తప్పవు. అలాగే ఇటీవల కీలక కేసులను కూడా ప్రస్తావిస్తూ.. ఎలా ఛేధించారో వివరిస్తామని తెలిపారు. సరికొత్త పోలీసింగ్ కనిపించేలా ఈ వర్క్‌షాపు ద్వారా అందరికీ తెలియచేస్తామన్నారు. అప్పా ఒక్కటే మనకు పెండింగ్‌లో ఉందని.. దానిపై త్వరలోనే ప్రకటన వస్తుందని తెలిపారు. చట్టానికి అందరూ సమానమే అని.. వ్యతిరేకంగా వెళ్లేవారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇందులో విజయం, అపజయం ఉండదని.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవమే తమ విధి అని స్పష్టం చేశారు. సేఫ్ ఏరియా అనుకుని కొంతమంది నక్సలైట్లు ఏపీలోకి వచ్చారని.. కానీ ఎప్పటికప్పుడు తాము నిఘా ఉంచి వారందరినీ పట్టుకున్నామన్నారు. అది వాస్తవం కాదు.. సైబర్ నేరాలకు సంబంధించి చైనాలో పెద్ద గ్యాంగ్స్ ఉన్నాయని తెలిపారు. మోసం జరిగిన వెంటనే ఆ దేశానికి నగదు వెళ్లిపోతుందని చెప్పారు. అందుకే ఇటువంటి కేసులలో నగదు వాపస్ అనేది చాలా కష్టమైన పని అని తెలియజేశారు. ఇటువంటి మోసాల పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కేంద్రం ఇచ్చిన నివేదిక ప్రకారం 36వ స్థానంలో ఏపీ ఉందనే వార్తలు వాస్తవం కాదని తేల్చిచెప్పారు. అది పాత సిస్టమ్ అని.. మన డేటాకు, వారి డేటాకు మధ్య ఉన్న తేడా వల్ల అలా వచ్చిందన్నారు. అప్పుడు వారి డ్యాష్ బోర్డులో తప్పు ఉందని తాము వారికి లేఖ రాశామని అన్నారు. ఇప్పుడు చూడండి.. డ్యాష్ బోర్డులో ఏపీ ఎక్కడ ఉందో తెలుస్తుందని తెలిపారు. మహిళలకు ఎల్లప్పుడూ రక్షణగా..మహిళలకు రక్షణ , గంజాయి రవాణ, నేరాల నియంత్రకు తాము ప్రాధాన్యత ఇస్తున్నామని వెల్లడించారు. అక్కడక్కడా మహిళలపై వేధింపులు కేసులు నమో దు అవుతుంటాయని.. ఆలయాల వద్దకు లక్షల్లో వెళ్లే భక్తుల్లో ఎక్కడో వేధింపు ఘటన ఉంటుందన్నారు. అన్నీ జనరలైజ్ చేసి చూడకూడదని.. కానీ తాము ఎప్పుడూ మహిళలకు రక్షణగానే ఉంటామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు.

# రాయచోటితో నాకు ప్రత్యేక అనుబంధం మంత్రి కీలక వ్యాఖ్యలు




**విజయవాడ, డిసెంబరు 29 :** అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన (సోమవారం) మంత్రివర్గ సమావేశం నిర్వహించారు. ప్రధానంగా జిల్లాల పునర్విభజనపై చర్చించారు. ఈ నేపథ్యంలో మంత్రులకు, అధికారులకు ముఖ్యమంత్రి కీలక సూచనలు చేశారు. కేబినెట్ భేటీలో రాయచోటి మార్పుపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలో రాయచోటి జిల్లా మార్పుపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. కేబినెట్ సమావేశం అనంతరం ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు మంత్రి మండిపల్లితనకు పార్టీ, రాయచోటి నియోజకవర్గ ప్రజలు రెండు కళ్లలాంటివని వ్యాఖ్యానించారు. రాయచోటి విషయంలో బాధ పడుతున్నట్లు సీఎం చంద్రబాబు కూడా చెప్పారని పేర్కొన్నారు. అక్కడ ఉన్న మూడు నియోజకవర్గ పరిస్థితులు వేర్వేరుగా ఉన్నాయని వివరించారు. రైల్వేకోడూరు ప్రజలు తిరుపతిని, రాజంపేట ప్రజలు కడపను కోరుకోవడంతో.. రాయచోటి ఏకాకి అయ్యిందని చెప్పుకొచ్చారు. నవంబర్ 27వ తేదీన వచ్చిన గెజిట్‌లో ఎక్కడ కూడా జిల్లా కేంద్రం మార్పు లేదని చెప్పుకొచ్చారు. తమకు స్వార్థం ఉంటే.. ఆరోజే రాయచోటి జిల్లాను మార్చే వాళ్లమని తెలిపారు. ఈ ముప్పై రోజుల్లో రాయచోటి జిల్లా మార్పు ప్రస్తావన రాలేదని తెలిపారు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. చివరి రెండు రోజుల్లో ఆ రెండు నియోజకవర్గ ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాల మేరకు నిర్ణయం తీసుకున్నామని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. రాయచోటికి నిజంగా అన్యాయమే జరిగిందని, అయినా.. అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. రాయచోటిపై ప్రేమ ఉంది కాబట్టే.. తనకు మంత్రి పదవి ఇచ్చానని, కొన్ని అనివార్య కారణాలతో మార్పు తప్పలేదని సీఎం చంద్రబాబు తెలిపారని అన్నారు. అయితే ఇప్పటికీ కూడా తనకు రాయచోటి జిల్లాపై ఆశ పోలేదని.. తమ ప్రజల కోరిక మేరకు రాయచోటి జిల్లాను మార్చకుండా ఉండాలనే కోరుతున్నానని తెలిపారు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. ఎన్నో దశాబ్దాలుగా తనకు, తమ కుటుంబానికి రాయచోటితో ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తుచేసుకున్నారు. తనకు అండగా నిలిచిన ప్రజలు, జేఏసీ నేతలు, తెలుగుదేశం కార్యకర్తలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం రాయచోటి నియోజకవర్గ ప్రజలు భావోద్వేగంతో ఉన్నారని అన్నారు. అటువంటి పరిస్థితుల్లో కొంతమంది వారిని రెచ్చగొట్టే ధోరణితో తనపై విమర్శలు చేస్తున్నారని చెప్పుకొచ్చారు. జగన్ హయాంలో జిల్లాల పునర్విభజన సమయంలో చాలా ఇబ్బందులు వచ్చాయని గుర్తుచేశారు. తాము అప్పుడు ఎలాంటి రాజకీయం చేయలేదని.. బాధను అర్థం చేసుకున్నానని తెలిపారు. వారి లాగా తాను విమర్శలు చేయనని అన్నారు. రాయచోటి ప్రజలకు మంచి జరగాలనే తాను కోరుకుంటున్నానని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

# ఆ ప్రాంత అభివృద్ధి రాంప్రసాద్‌కూ ముఖ్యమే



**అమరావతి, డిసెంబర్ 29:** అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి మార్పుపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర భావోద్వేగానికి గురవడం చర్చనీయాంశంగా మారింది. వెంటనే రంగంలోకి దిగిన సీఎం చంద్రబాబు.. మంత్రితో మాట్లాడారు. అలాగే రాయచోటి నియోజకవర్గాన్ని జిల్లా స్థాయి అభివృద్ధికి కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ వ్యవహా రంపై మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడారు. రాయచోటి మార్పు వ్యహా రంపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి చాలా బాధపడుతున్నారని తెలిపారు. అందుకే ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకి దిగి మంత్రి మండలి తరవాత కూడా రాంప్రసాద్ రెడ్డిని పిలిచారన్నా రు. ఆయన్ను ఓదార్చినట్లు తెలిపారు. రాయచోటిని అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని సీఎం చెప్పారని అన్నారు. ఈ సమస్యను రాంప్రాసాద్ రెడ్డి అన్ని విధాలా అధిగమిస్తారని మంత్రి తెలిపారు. ఆయనకు మెడికల్ కాలేజీ కావాలా?.. ఇంకేం ఏమన్నా కావాలా అన్న విషయాన్ని ప్రభుత్వం చూస్తుందని తెలిపారు. అలాగే రాంప్రసాద్ రెడ్డి రాజీనామా లాంటి హెస్టీ డెసిషన్‌లాంటివి తీసుకోరన్నారు. ఆయనకు కూడా తమ ప్రాంత అభివృద్ధి ముఖ్యం అని భావిస్తారని మంత్రి స్పష్టం చేశారు. అన్నమయ్య ఎక్కడ జన్మించినా శ్రీవారి సేవలో ఉన్నారని తెలిపారు. అన్నమయ్యకు ప్రాంతాలు ఉండవని... గతంలో కూడా కృష్ణా జిల్లాలో ఎన్టీఆర్ జన్మిస్తే ఎన్టీఆర్ జిల్లా ఏర్పాటు చేసి పెట్టారని మంత్రి అనగాని గుర్తుచేశారు. ఆర్థిక ఇబ్బందులున్నా అధిగమించాం: మంత్రి నాదెండ్లపరిపాలనా సౌలభ్యం కోసమే రాయచోటి నుంచి మదనపల్లికి మార్చారని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కూటమి కేంద్రం సహకారంతో ప్రభుత్వంలో చేస్తున్న అనేక కార్యక్రమాలను కేబినెట్ చివరన సీఎం తెలిపారన్నారు. అభివృద్ధి, సంక్షమం కింద రాష్ట్ర ప్రజలకు అండగా నిలిచామని.... రూ.50 వేల కోట్లు పెన్షన్ల కింద పంపిణీ చేశామని అన్నారు. సూపర్ సిక్స్ చాలా బాగా సక్సెస్ చేయగలిగామని. ఆర్థిక ఇబ్బందులున్నా దీన్ని అధిగమించగలిగామని తెలిపారు. ప్రతి గ్రామంలో పల్లె పండుగ తెచ్చి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయితీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేశారన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద పెట్టుబడి గూగుల్ విశాఖకు రావడం ఏపీకి గర్వకారణమన్నారు. గంజాయిపై తాము చేసిన యుద్ధం గురించి కూడా సీఎం కేబినెట్‌లో ప్రస్తావించారని తెలిపారు. రాయలసీమలో తిరుపతిని ఇండస్ట్రియల్ హబ్‌గా, నెల్లూరు పోర్టును ఉపయోగించుకొని 2026లో ముందుకు వెళితే స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా ముందుకు వెళతామన్నారు. పట్టుదలతో , అంకిత భావంతో బాధ్యతగా పనిచేద్దామని ముఖ్యమంత్రి చెప్పారని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# ఏపీ కేబినెట్‌లో 24 అంశాలపై చర్చ జిల్లాల పునర్వవస్థీకరణకు గ్రీన్ సిగ్నల్




**అమరావతి, డిసెంబరు 29 :** అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన (సోమవారం) మంత్రివర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిపాలనకు సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాకు వెల్లడించారు. గత 18 నెలలుగా ఏపీలో సుపరిపాలన అందిస్తున్నామని తెలిపారు. వైసీపీ హయాంలో జారీ చేసిన జీవోలు ప్రజలకు ఓపెన్ డొమైన్‌లో అందుబాటులో ఉండేవి కావని, ఇప్పుడు తమ ప్రభుత్వంలో పారదర్శక పాలన అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈరోజు నిర్వహించిన కేబినెట్ సమావేశంలో మొత్తం 24 అంశాలపై చర్చ జరిగిందని వెల్లడించారు. సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నామని, రూ.41 కోట్ల రుణాలపై వడ్డీ మాఫీకి కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పుకొచ్చారు. అలాగే స్మార్ట్ మీటర్లను ముందుగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు మంత్రి అనగాని సత్యప్రసాద్. 17 జిల్లాల్లో మార్పులు. జిల్లాల పునర్వవస్థీకరణపై ఈ సమావేశంలో కీలక చర్చ జరిగిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యానించారు. మొత్తం 26 జిల్లాల్లో 17 జిల్లాల్లో మార్పులు చేస్తున్నామని, మిగిలిన 9 జిల్లాల్లో ఎలాంటి మార్పులు చేయడం లేదని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చిన స్పందన, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకునే ఈ మార్పులు చేపట్టినట్లు వివరించారు. పోలవరం జిల్లాను రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. 17 జిల్లాల్లో మొత్తం 25 మార్పులు చేసినట్లు తెలిపారు. జిల్లాల మార్పులిలా. సామర్లకోట మండలాన్ని పెద్దాపురం నియోజకవర్గానికి మార్చినట్లు తెలిపారు. అలాగే పెనుగొండ గ్రామానికి వాసవి పెనుగొండగా పేరు మార్చినట్లు వెల్లడించారు. అద్దంకి నియోజకవర్గాన్ని బాపట్ల జిల్లా నుంచి ప్రకాశం జిల్లాకు మార్చినట్లు వివరించారు. మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, ఎర్రగొండపాలెం నియోజకవర్గాలను కలిపి మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రైల్వే కోడూరును తిరుపతి జిల్లాలోకి చేర్చామని తెలిపారు. రాజంపేటను ఎప్పటి నుంచో జిల్లా కేంద్రంగా చేయాలనే డిమాండ్ ఉన్నప్పటికీ, ప్రజల అభిప్రాయం మేరకు కడప జిల్లాలోనే కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. మదనపల్లిని జిల్లాగా చేయాలనే ప్రతిపాదన ఉన్నప్పటికీ అది సాధ్యం కాలేదని, అందువల్ల రాయచోటి నుంచి మదనపల్లికి హెడ్ క్వార్టర్ మార్చి అన్నమయ్య జిల్లాగా మార్పు చేశామని వివరించారు. సిద్దవటం, ఒంటిమిట్ట మండలాలు కడప జిల్లాలోనే ఉండేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అలాగే ఆదోనిలో పరిపాలనా సౌలభ్యం కోసం మండలాల సంఖ్యను పెంచి ఆదోని%-%1, ఆదోని%-%2గా విభజించినట్లు ప్రకటించారు. ఈ జిల్లాల, మండలాల మార్పులన్నీ 2026 జనవరి 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.

# సమావేశం నుంచి ఏడ్చుకుంటూ బయటకు వచ్చిన మంత్రి మండిపల్లి



**అమరావతి, డిసెంబరు 29 :** ఏపీలో కొత్తగా మరో మూడు జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. రంపచోడవరం, మదనపల్లె, మార్కాపురం జిల్లాల ఏర్పాటుకు ఏపీ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సోమవారం జరిగిన ఏపీ కేబినెట్ భేటీలో జిల్లాల పునర్విభజన ప్రతిపాదనలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో భాగంగా ప్రస్తుతం అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటిని కొత్తగా ఏర్పాటు చేసే మదనపల్లె జిల్లాలో కలపనున్నారు. అలాగే రాజంపేటను.. కడప జిల్లాలో కలపనున్నారు. రైల్వే కోడూరును తిరుపతి జిల్లాలో చేర్చనున్నారు. ప్రస్తుతం తిరుపతి జిల్లాలో ఉన్న గూడూరును.. తిరిగి నెల్లూరులో చేర్చనున్నారు. మరోవైపు మంత్రివర్గ సమావేశంలో రవాణా శాఖ మంత్రి, రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కన్నీరు పెట్టుకున్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటిని.. మదనపల్లె జిల్లాలో కలపాలనే ప్రతిపాదన రావటంతో ఆయన కన్నీరు పెట్టుకున్నారు. దీంతో చంద్రబాబు ఆయనను ఓదార్చారు. జిల్లా కేంద్రం మార్చడానికి గల కారణాలను వివరించారు. అలాగే రాయచోటి ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని రాంప్రసాద్ రెడ్డికి భరోసా ఇచ్చారు. అలాగే రాయచోటికి మెడికల్ కాలేజీ ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చినట్లు సమాచారం. మరోవైపు ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం పూర్తై బయటకు వచ్చే సమయంలోనూ.. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కంటతడి పెట్టుకుంటూ బయటకు వచ్చారు. మరో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితో కలిసి బయటకు వస్తూ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. మరోవైపు 2022 ఏప్రిల్ 4న అన్నమయ్య జిల్లా ఏర్పడింది. రాయచోటి జిల్లా కేంద్రంగా అన్నమయ్య జిల్లాను ఏర్పాటు చేశారు. అయితే ఇప్పుడు రాయచోటిని మదనపల్లెలో కలపాలని నిర్ణయించటంతో ఆ ప్రాంతంలో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు ఆందోళన బాటపట్టారు. వెనుకబడిన ప్రాంతమైన రాయచోటి అభివృద్ధి చెందాలంటే.. ప్రస్తుతం ఉన్న అన్నమయ్య జిల్లాను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఉన్నావో అత్యాచార దోషి సెంగార్‌కు షాక్

**ఢిల్లీ :** ఉన్నావో అత్యాచార దోషి, బీజేపీ నేత కుల్దీప్ సింగ్ సెంగార్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయనకు ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన బెయిల్‌పై సర్వోన్నత న్యాయస్థానం డిసెంబరు 29న సోమవారం స్టే విధించింది. సెంగార్‌కు ఢిల్లీ హైకోర్టు బెయిల్ ఇవ్వడాన్ని సుప్రీంకోర్టులో సీబీఐ సవాల్ చేసింది. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పోక్సో చట్టంలోని అంశాలపై ధర్మాసనం ముందు వాదనలు వాడీవేడిగా సాగాయి. అనంతరం బెయిల్‌పై స్టే విధించిన ధర్మాసనం.. కుల్దీప్ సింగ్ సెంగార్‌కు నోటీసులు ఇచ్చింది. నాలుగు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. పిటిషన్ పెండింగ్‌లో ఉండటంతో యూపీ మాజీ ఎమ్మెల్యే కుల్దీప్ సింగ్ సెంగార్‌కు ఢిల్లీ హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఢిల్లీ హైకోర్టు నిర్ణయంపై బాధిత కుటుంబం ఆందోళనకు దిగింది. దేశ రాజధాని ఢిల్లీలో నిరసనకు ప్రయత్నించిన బాధితురాలు, ఆమె తల్లి, వారి లాయర్ పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తమైంది. దోషికి బెయిల్ రావడంతో తమకు ప్రాణహాని ఉందంటూ ఉన్నావో బాధితురాలు సుప్రీంకోర్టు సైతం లేఖ రాశారు.




సెంగార్‌కు షరతులతో కూడిన బెయిల్ మంజూరై నప్పటికీ.. బాధిత మహిళ తండ్రి కస్టోడియల్ డెత్ కేసులోనూ దోషిగా తేలి శిక్ష అనుభవిస్తున్నందున జైలులోనే ఉండాల్సి వచ్చింది. కాగా, ఆ యువతి పట్ల తమకు ఉన్న బాధ్యతను న్యాయస్థానం గుర్తిస్తూ.. దర్యాప్తు, ప్రాసిక్యూషన్ నిర్వహిస్తున్న సీబీఐ.. హైకోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై నోటీసులు జారీ చేసింది. అలాగే, ఈ పిటిషన్‌లో ఉన్నావో బాధితురాలిని కూడా చేర్చడానికి సుప్రీంకోర్టు అనుమతించింది. జూన్ 2017లో వెలుగుచూసి ఉన్నావో అత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. బాధితురాలికి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి శశిసింగ్ అనే మహిళ అప్పటి ఉన్నావో ఎమ్మెల్యే, బీజేపీ నేత కుల్దీప్ సెంగర్ వద్దకు తీసుకెళ్లింది. ఎమ్మెల్యేకు స్నేహితురాలైన శశిసింగ్.. మాయమాటలు చెప్పి తీసుకొచ్చినట్టు బాధితురాలికి అర్థమైంది. మైనర్ అయిన ఆమెపై సెంగార్ అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ సమయంలో ఆ గది బయట శశిసింగ్ ఉన్నట్లు విచారణలో వెల్లడయ్యింది. అయితే, బాధితురాలిని తండ్రిపై తప్పుడు కేసు పెట్టి పోలీసులతో అరెస్ట్ చేయించగా.. ఆయన కస్టడీలోనే చనిపోవడంతో ఎమ్మెల్యే, అతడి సోదరుడిపై మరో కేసు నమోదయ్యింది. ఈ క్రమంలోనే జైల్లో ఉన్న తన బంధువును కలవడానికి వెళ్తున్న బాధిత యువతిపై మార్గమధ్యలో హత్యాయత్నం జరిగింది. ఈ ఘటనలో బాధితురాలు తప్పించుకున్నా.. ఆమె బంధువులైన ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోయారు. బాధితురాలు, లాయర్ తీవ్రంగా గాయపడ్డారు.

# ఆరావళి మైనింగ్‌పై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు

**ఢిల్లీ :** ఆరావళి పర్వత శ్రేణుల్లో మైనింగ్ వివాదంపై సిజెఐ జస్టిస్ సూర్యకాంత నేతృత్వంలో సోమవారం విచారణ జరిగింది. ఇటీవల ఆరావళి కొండలకు ఆమోదించిన నిర్వచనాలకు సంబంధించిన కొన్ని వివరణలు అవసరమని సుప్రీం కోర్టు సోమవారం పేర్కొంది, అదే సమయంలో ఈ అంశంపై గత నెలలో జారీ చేసిన తీర్పుపై స్టే విధించింది. గతంలో అధికారులతో కూడిన కమిటీ చేసిన సిఫార్సుల పర్యావరణ ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి నిపుణుల కమిటీ ఏర్పాటు చేస్తామని కోర్టు పేర్కొంది. ఆరావళి కొండల నిర్వచనంపై దాఖలైన సమస్యపై సుమోటోకేసులో కోర్టు సోమవారం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. 100 మీటర్లలోపు ఎత్తు ఉన్న ఆరావళి పర్వతాల వద్ద మైనింగ్‌కు గతంలో అనుమతులు ఇచ్చింది సుప్రీంకోర్టు. తాజాగా గతంలో ఇచ్చిన ఆదేశాలపై స్టే విధిస్తూ నేడు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ సందర్భంగా తాత్కా లిక దరఖాస్తుదారుల ప్రవర్తనపై సీజెఐ తీవ్ర అసంతృప్తి చెందారు. ఆరావళి పర్యతాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని, పర్యావరణ ముప్పునకు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని కమిటీకి సూచించింది. ఈ కేసును జనవరి 21,2026 న వివరణాత్మకంగా విచారణ చేపట్టాలని కోర్టు ఆదేశించింది. ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు.



# ఢిల్లీని కమ్మేసిన పొగమంచు- విమానాలు రద్దు, రైళ్లు ఆలస్యం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

**ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీతో పాటు నేషనల్ క్యాపిటల్ రీజియన్ (ఎన్‌సీఆర్) ప్రాంతాలను సోమవారం ఉదయం పొగమంచు, తీవ్రమైన వాయు కాలుష్యం కమ్మేశాయి. తక్కువ దృశ్యమానత కారణంగా ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఐజీఐ)లో విమాన రాకపోకలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. భద్రతా కారణాల దృష్ట్యా పలు విమానాలు రద్దుకాగా, మరికొన్ని ఆలస్యంగా నడిచాయి. మరోవైపు రోడ్డు రవాణా, రైలు సేవలపైన కూడా పొగమంచు ప్రభావం తీవ్రంగా పడింది. 50 మీటర్లకే పరిమితమైన దృశ్యమానతఆదివారం రాత్రి నుంచే ఢిల్లీలో దట్టమైన పొగమంచు కమ్ముకుంది. అనేక ప్రాంతాల్లో దృశ్యమానత 50 మీటర్లకే పరిమితమవ్వగా, కొన్ని చోట్ల పూర్తిగా కనిపించని పరిస్థితి నెలకొంది. ఆనంద్ విహార్, ధౌలా కువాన్, అక్షర్ధామ్, ద్వారక, కర్తవ్య పథ్ వంటి ప్రాంతాల్లో పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. వాహనదారులు హెడ్‌లైట్లు, పార్కింగ్ లైట్లు ఆన్ చేసి నెమ్మదిగా ప్రయాణించారు. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఉదయం వేళల్లో రెడ్ అలర్ట్ జారీ చేసింది. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని, రోడ్లపై అత్యంత జాగ్రత్తగా ఉండాలని ప్రజలను హెచ్చరించింది. ఐజీఐ విమానాశ్రయంలో విమానాల రద్దుతీవ్రంగా తగ్గిన దృశ్యమానత వల్ల ఐజీఐ విమానాశ్రయంలో




విమానాల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. ఢిల్లీ నుంచి హైదరాబాద్, ముంబయి, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, అహ్మదాబాద్, గువాహటి, వారణాసి, జోధ్‌పూర్, గోరఖ్‌పూర్ వంటి ప్రధాన నగరాలకు వెళ్లే విమానాలను పలు ఎయిర్‌లైన్స్ రద్దు చేశాయి. ఎయిర్ ఇండియా నుంచి అత్యధికంగా విమానాలు రద్దుకాగా, ఇండిగో సేవలూ ప్రభావితమయ్యాయి. తక్కువ దృశ్యమానతలో టేకాఫ్, ల్యాండింగ్ చేయడం ప్రమాదకరమని ఎయిర్‌లైన్స్ అధికారులు తెలిపారు. ప్రయాణికుల భద్రత కోసమే ఈ నిర్ణయాలు తీసుకున్నామని, ముందుగానే సమాచారం ఇచ్చామని పేర్కొన్నారు. రైళ్లు గంటల కొద్దీ ఆలస్యంపొగమంచు ప్రభావం రైలు రాకపోకలపై కూడా తీవ్రంగా కనిపించింది. న్యూఢిల్లీ, ఓల్డ్ ఢిల్లీ, ఆనంద్ విహార్, హజ్రత్ నిజాముద్దీన్ స్టేషన్లకు వచ్చే 40కిపైగా రైళ్లు గంటల కొద్దీ ఆలస్యమయ్యాయి. హౌరా న్యూఢిల్లీ రాజధాని ఎక్స్‌ప్రెస్ 5.5 గంటలకు పైగా ఆలస్యమవగా, భువనేశ్వర్ తేజస్ రాజధాని 4.5 గంటలు ఆలస్యమైంది. రాంచీ- న్యూఢిల్లీ రాజధాని నాలుగు గంటలకు పైగా ఆలస్యమైంది. వందే భారత్, శతాబ్ది, దురంతో వంటి ప్రీమియం రైళ్లు కూడా షెడ్యూల్ కంటే ఆలస్యంగా నడిచాయి. సిగ్నల్స్ స్పష్టంగా కనిపించకపోవడంతో లోకో పైలట్లు రైళ్లను నెమ్మదిగా నడపాల్సి వస్తోందని ఉత్తర రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాణికులు ఇంటి నుంచి బయలుదేరే ముందు రైలు స్థితిని పరిశీలించాలని సూచించారు. తీవ్ర స్థాయిలో వాయు కాలుష్యంసెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (సీపీసీబీ) ప్రకారం సోమవారం ఉదయం 9 గంటలకు ఢిల్లీ సగటు ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) 400కి చేరింది. ఇది సీవియర్ కేటగిరీలోకి వస్తుంది. ఆనంద్ విహార్, వివేక్ విహార్, వజీర్‌పూర్, రోహిణి, పంజాబీ బాగ్, పటపర్గంజ్ వంటి ప్రాంతాల్లో ఏక్యూఐ 430 నుంచి 455 మధ్య నమోదైంది. ఎన్‌సీఆర్‌లోని నోయిడా, గ్రేటర్ నోయిడా, గాజియాబాద్, గురుగ్రామ్‌లో కాలుష్యం తీవ్రంగానే ఉంది.

# భారతీయుల వర్క్ పర్మిట్లు రద్దు చేయాలని బంగ్లాదేశ్‌లో నిరసన

**బంగ్లాదేశ్ :** రాడికల్ నేత, ఇంకిలాబ్ మోంచా ఫౌండర్.. షరీఫ్ ఉస్మాన్ హదీ హత్య అనంతరం ఆ దేశంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ హత్యతో ఆ దేశంలో రోజు రోజుకూ హింస చెలరేగుతోంది. తమ నేత హాదీని హతమార్చిన ఇద్దరు వ్యక్తులు భారత్‌లో తలదాచుకుంటున్నారనే ఆరోపణలతో అక్కడి తాత్కాలిక ప్రభుత్వంపై ఇంకిలాబ్ మోంచా(- మండిపడుతోంది. ఈ నేపథ్యంలో భారత్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టింది. బంగ్లాదేశ్‌లో నివాసముం టున్న భారతీయుల వర్క్ పర్మిట్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. యూనస్ ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేసిందితమ నేత హదీ హత్యకు కారకులైన నిందితులను, సహకరించిన వారిని వెంటనే అరెస్ట్ చేసి.. హదీకి న్యాయం చేయాలని ఆందోళన చేస్తోంది ఇంకిలాబ్ మోంచా. మరోవైపు.. ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా(కు ఇండియా ఆశ్రయం ఇవ్వడాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. దీంతో హసీనాను తమకు అప్పగించకపోతే.. భారత్‌పై అంతర్జాతీయ న్యాయస్థానంలో కేసు వేయాలని యూనస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. ఈ నిరసనకు పెద్దఎత్తున తరలిరావాలని ఆందోళనకారులకు పిలుపునిచ్చింది ఇంకిలాబ్ మోంచా. భారత వ్యతిరేకి, ఇంకిలాబ్ మోంచా నేత ఉస్మాన్ హాదీ(32)పై ఈ నెల 12న ఢాకాలో కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన హాదీని చికిత్స నిమిత్తం సింగపూర్‌లోని ఓ ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ 18న మృతిచెందాడు. దీంతో ఆ దేశంలో తీవ్ర ఆందోళనలు చెలరేగాయి. అక్కడి మీడియా సంస్థలు, అవామీ లీగ్ కార్యాలయాలపై నిరసనకారులు దాడులు చేశారు.



# బీజేపీకి బిగ్ షాక్ స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒక్కటైన పవార్ ఫ్యామిలీ

**మహారాష్ట్ర:** రాజకీయాల్లో ఊహించని మలుపు చోటుచేసుకుంది. 2023లో ఎన్సీపీ చీలిక తర్వాత ఉప్పు-నిప్పులా విడిపోయిన బాబాయ్-అబ్బాయ్ (శరద్ పవార్, అజిత్ పవార్) మళ్లీ చేతులు కలిపారు. రాబోయే పింప్రి-చించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కోసం రెండు వర్గాలు కలిసి పోటీ చేస్తాయని ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ఆదివారం అధికారికంగా ప్రకటించారు. "రాష్ట్ర అభివృద్ధి కోసం కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. గడియారం, ట్రంపెట్ గుర్తులు ఇప్పుడు ఏకమయ్యాయి. పవార్ కుటుంబం మళ్లీ ఒక్కటైంది" అని ఆయన పేర్కొనడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. రాజకీయ వ్యూహం.. కుటుంబ బంధం! పింప్రి-చించ్వాడ్ ప్రాంతం దశాబ్దాలుగా పవార్ కుటుంబానికి కంచుకోటగా ఉంది. 1999 నుంచి 2017 వరకు ఇక్కడ పవార్ల హవానే నడిచింది. అయితే 2017లో బీజేపీ ఈ



కోటను కైవసం చేసుకుంది. అయితే ఇప్పుడు ఆ పాత వైభవాన్ని తిరిగి తెచ్చుకోవడమే లక్ష్యంగా ఇరు వర్గాలు పొత్తుకు సిద్ధం అయ్యాయి. కేవలం కుటుంబం కలవడమే కాకుండా.. ఓట్లు చీలిపోకుండా చూసి బీజేపీని దెబ్బకొట్టాలనేది వీరి మాస్టర్ ప్లాన్. సీట్ల సర్దుబాటుపై చర్చలు ఇప్పటికే ముగిశాయని.. త్వరలోనే తుది జాబితా విడుదల చేస్తామని అజిత్ పవార్ స్పష్టం చేశారు. ఇదీ చూడండి: %తీ%: మహారాష్ట్ర రాజకీయాల్లో మరో కుదుపు.. బాబాయ్‌కి అబ్బాయ్ షాక్.. ఎన్సీపీలో మరోసారి అజిత్ పవార్ చీలికఈ పొత్తుపై మహాయుతి కూటమిలోని ఇతర భాగస్వామ్య పక్షాల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. బీజేపీ నేత నవనీత్ రాణా మాట్లాడుతూ.. "అజిత్ పవార్ ఎప్పుడూ శరద్ పవార్ మాట వింటారని మాకు తెలుసు. ఇప్పుడు వారు కలవడం సంతోషకరం. త్వరలోనే శరద్ పవార్ కూడా ఎన్డీయేలో చేరుతారని ఆశిస్తున్నాను" అని వ్యాఖ్యానించారు. అయితే ఏక్‌నాథ్ షిండే శివసేన వర్గం మాత్రం దీనిని తీవ్రంగా విమర్శించింది. మహారాష్ట్ర ప్రజలు కేవలం 'ఇంటి పేరు' చూసి ఓట్లు వేయరని.. అభివృద్ధి చేసే వారికే పట్టం కడతారని షైనా ఎన్‌సి వంటి నేతలు ఎద్దేవా చేశారు.

# రష్యన్ ఆర్మీలో చేరిన 10 మంది భారతీయులు మృతి!

**న్యూఢిల్లీ, డిసెంబర్ 29:** రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో రష్యన్ ఆర్మీలో చేరిన భారతీయుల దుస్థితి మరోసారి వెలుగులోకి వచ్చింది. పంజాబ్‌కు చెందిన జగ్దీప్ కుమార్ అనే వ్యక్తి, తన తమ్ముడు మందీప్ కుమార్‌ను వెతుక్కుంటూ రష్యాకు వెళ్లి తిరిగివచ్చాడు. రష్యన్ ఆర్మీ జారీ చేసిన డాక్యుమెంట్ల ఆధారంగా కనీసం 10 మంది భారతీయులు యుద్ధంలో మరణించారని, మరో నలుగురు కనిపించకుండాపోయారని ఆయన ఆరోపించాడు. మృతుల్లో ముగ్గురు పంజాబ్‌కు చెందినవారు, మిగతా ఏడుగురు ఉత్తరప్రదేశ్, జమ్మూ ప్రాంతాల నుంచి ఉన్నారని ఆయన తెలిపారు. ఉద్యోగ ఆశతో ట్రావెల్ ఏజెంట్లు మోసం చేసి రష్యాకు పంపి, అక్కడ బలవంతంగా ఆర్మీలో చేర్చారని జగ్దీప్ చెప్పారు. తన తమ్ముడు మందీప్‌ను 2024 మార్చి తర్వాత సంప్రదించలేదన్నారు. ఈ విషయాన్ని ఆప్ రాజ్యసభ ఎంపీ బల్బీర్ సింగ్ సీచేవాల్‌కు తెలియజేశాడు జగ్దీప్. దీంతో ఎంపీ.. విదేశాంగ మంత్రి జయశంకర్‌ను కలిసి జోక్యం చేసుకోవాలని కోరారు. భారత ప్రభుత్వం సెప్టెంబర్‌లోనే రష్యాతో ఈ అంశం పై చర్చించి, భారతీయుల రిక్రూట్‌మెంట్ ఆపాలని, ఇప్పటికే చేరినవారిని విడుదల చేయాలని కోరింది. ఈ ఘటన భారతీయ యువతను మోసం చేసే ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్లను మరింత బలపరుస్తోంది. కొందరు భారతీయులు ఇప్పటికే సురక్షితంగా తిరిగి వచ్చారు, కానీ మిగతావారి కుటుంబాలు ఆందోళనలో ఉన్నాయి.



# భారత్ లోకి 30 మంది టెర్రరిస్టుల చొరబాటు

**జమ్మూ :** భారత్‌లోకి ఉగ్రవాదులు చొరబడుతున్నారన్న సమాచారం జమ్మూ ప్రాంతంలో తీవ్ర కలకలం రేపుతోంది. నిఘా వర్గాల తాజా హెచ్చరికల ప్రకారం, జమ్మూలో ప్రస్తుతం 30 మందికిపైగా పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాదులు దాక్కుని ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం అందినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సరిహద్దు భద్రతా బలగాలు పూర్తిస్థాయి అప్రమత్తతతో చర్యలు చేపట్టాయి. ఇంటెలిజెన్స్ నివేదికల మేరకు ఉగ్రవాదులు జమ్మూలోని కొండ ప్రాంతాలు, సాంద్ర అడవులు, మారుమూల లోయలను ఆశ్రయంగా చేసుకుని కదలికలు సాగిస్తున్నట్టు సమాచారం. దీంతో ఆర్మీ, బీఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్, స్థానిక పోలీసులు సంయుక్తంగా భారీ స్థాయిలో గాలింపు చర్యలు ప్రారంభించారు. అనుమానాస్పద ప్రాంతాలన్నింటినీ క్షుణ్ణంగా



తనిఖీ చేస్తూ ఉగ్రవాదుల ఆచూకీ కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అంతర్జాతీయ సరిహద్దు (ఐబీ)తో పాటు లైన్ ఆఫ్ కంట్రోల్ (ఎల్‌వోసీ) వెంట భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. రాత్రి వేళల్లో డ్రోన్ నిఘాను పెంచడంతో పాటు, కీలక రహదారులు, గ్రామాల ప్రవేశ ద్వారాల వద్ద అదనపు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే భద్రతా బలగాలకు సమాచారం అందించాలని అధికారులు సూచిస్తున్నారు. రానున్న పండుగలు, ముఖ్యమైన తేదీలను దృష్టిలో పెట్టుకుని ఉగ్రవాదులు దాడులకు కుట్ర పన్నే అవకాశముందని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. అందుకే పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ కేంద్ర ప్రభుత్వం జమ్మూ-కాశ్మీర్‌లో భద్రతను మరింత బలోపేతం చేసింది. ఉగ్రవాదుల కదలికలను పూర్తిగా అడ్డుకోవడమే లక్ష్యంగా భద్రతా బలగాలు ఆపరేషన్లను కొనసాగిస్తున్నాయి.

# యూపీలో 2.89 కోట్ల ఓటర్ల పేర్లు తొలగింపు

**లఖ్‌నవూ, డిసెంబరు 28:** ఉత్తరప్రదేశ్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్)లో భాగంగా 2.89 కోట్ల మంది ఓటర్ల పేర్లను ఎన్నికల కమిషన్ తొలగించింది. 12.55 కోట్ల మంది పేర్లు జాబితాలో ఉండనున్నాయి. బుధవారం ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేస్తామని, గురువారం నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రణదీప్ రిన్వా చెప్పారు. అభ్యంతరాలు తెలిపేందుకు నెల రోజుల సమయం ఉందని, పేర్లు లేని వారు ఫారం-7 ద్వారా వివరాలు తెలపాల్సి ఉంటుందని తెలిపారు. మరణాలు, ఇతర ప్రాంతాలకు వెళ్లిపోవడం వంటి కారణాలతో జాబితాల నుంచి పేర్లు తొలగించినట్టు చెప్పారు. ఓటర్లుగా నమోదుకు బూత్ లెవల్ ఆఫీసర్లు ఇచ్చిన ఫారాలను 8 లక్షల మంది తిరిగి ఇవ్వలేదని తెలిపారు. వాటిని సమర్పించాలని తాము ఒత్తిడి చేయబోమని అన్నారు.



# కోడి మెడ'ను 'ఏనుగు మెడ'గా మార్చాల్సిన సమయం వచ్చేసింది!

**ఢిల్లీ :** భారతదేశ భౌగోళిక చిత్రపటాన్ని ఒక్కసారి గమనిస్తే, ఈశాన్య రాష్ట్రాలను దేశ ప్రధాన భూభాగంతో కలిపే ఒక ఇరుకైన భూభాగం కనిపిస్తుంది. పశ్చిమ బెంగాల్‌లోని ఈ ప్రాంతాన్నే వ్యూహాత్మకంగా 'సిలిగురి కారిడార్' లేదా ప్రాచుర్యంలో 'చికెన్స్ నెక్' (కోడి మెడ) అని పిలుస్తారు. కేవలం 22 కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఈ సున్నితమైన ప్రాంతంపై ఇటీవల బంగ్లాదేశ్ మధ్యంతర నాయకత్వం నుంచి వస్తున్న రెచ్చగొట్టే వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా కలకలం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ ఆధ్యాత్మిక గురువు సద్గురు చేసిన విశ్లేషణ ఇప్పుడు రక్షణ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ముహమ్మద్ యూనస్ వ్యాఖ్యల వెనుక దాగి ఉన్న కుట్ర? బంగ్లాదేశ్ నేత




ముహమ్మద్ యూనస్ గతంలో చైనా పర్యటనలో చేసిన వ్యాఖ్యలను సద్గురు ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈశాన్య రాష్ట్రాలకు సముద్ర మార్గం లేదని, బంగ్లాదేశ్ మాత్రమే ఆ ప్రాంతానికి సముద్ర ద్వారమని యూనస్ చేసిన కామెంట్స్ వెనుక లోతైన భౌగోళిక రాజకీయ వ్యూహాలు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. శత్రు దేశాలు మన దేశ సార్వభౌమాధికారాన్ని నేరుగా సవాలు చేసే వరకు వేచి చూడటం తెలివైన పని కాదని, పొరుగు దేశాల నుంచి వస్తున్న హెచ్చరికల పట్ల భారత్ తక్షణమే అప్రమత్తం కావాలని సద్గురు హెచ్చరించారు. భారతదేశ విభజన సమయంలో జరిగిన చారిత్రక లోపాలను సద్గురు ఈ సందర్భంగా ఎత్తి చూపారు. కేవలం 22 కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఒక చిన్న దారిపై ఆధారపడి ఒక దేశాన్ని నిర్మించడం సరైన విధానం కాదని ఆయన అభిప్రాయపడ్డారు.

# కెసిఆర్ మాటలకు చింతకాయలు రాలేనా ?

మాటలకు చింతకాయలు రాలుతాయా అంటే..రాలుతయానే అంటారు మాజీ సిఎం కెసిఆర్. ఎందుకంటే ఆయన మాటలతోనే పదేళ్లపాటు ఓట్లు రాల్చుకున్నారు. ఇప్పుడు మళ్లీ అదే ప్రయోగానికి సిద్దం అవుతు న్నారు. రెండేళ్లుగా ఫాంహౌజ్‌కే పరిమితమైన కేసీఆర్ ఇకపై తోలు తీయడానికి తానే స్వయంగా రంగం లోకి దిగబోతున్నట్టు ప్రకటించడం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఇంతకాలం విపక్షనేతగా ఆయన విఫలం అయ్యారు. తోలు తీయడానికి ముందు గత 9 ఏళ్ల పాపాల గురించి ప్రశ్నిస్తున్న వారికి సమాధానం చెప్పివుంటే హుందాగా ఉండేది. ధరణి,ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం అక్రమాలు, ఇ- కార్ రేసింగ్ తదిరఅ వినతి కేసులు చాలానే ఉన్నాయి. వీటికి సమాధానం చెప్పడం లేదు. పైగా కెసిఆర్ కొడుకు లొట్టపీసు కేసులని బెదిరింపులకు దిగారు. ఏతావాతా రాజకీయ నేతల భాష జుగప్సాకరంగా మారింది. ఉన్నట్టుండి తెలంగాణ రాజకీయాలలో తెలంగాణ సెంటిమెంటును రగిలించడానికి కేసీఆర్ ప్రయత్నించడం కేవలం రాజకీయంగా మళ్లీ పట్టు సాధించేందుకే తప్ప మరోటి కాదు. మళ్లీ నీళ్లు,నిధులు, నియామకాలు అంటూ నినదిస్తానని ప్రకటించినట్లు సమాచారం. తెలంగాణ ఏర్పడి పన్నెండేళ్ల తరవాత ఇంకా తెలంగాణ సెంటిమెంట్‌తో ఆడుకునే వారికి ప్రజలు గుణపాఠం చెప్పాలి. తెలంగాణపై బీఆర్ఎస్‌కు మాత్రమే పెటెంట్ ఉన్నట్లుగా బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు. తమ హయాంలో పదేళ్ల మోసాలపై మాత్రం మాట్లాడడం లేదు. ఇదంతా కేవలం రాజకీయ డ్రామా అని మాత్రం ప్రజలకు కూడా తెలుసు. వరుస ఓటములతో బిఆర్ఎస్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. కంటోన్మెంట్,జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఓటమితో పాటు, పంచాయితీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఆధిక్యం చాటింది. దీంతో ఇక కెటిఆర్‌తో లాభం లేదనుకున్నాడేమో ..కెసిఆర్ స్వయంగా రంగంలోకి దిగుతానని ప్రకటించారు. గతకొంతకాలంగా బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు ఇదే ప్రకటిస్తూ వస్తున్నారు. మరోవైపు కూతురు కవిత జనంజాగృతి బాటతో బిఆర్ఎస్ నాటి పాలనా వైఫల్యాలను తూర్పారాబడుతున్నారు. ఆనాడు జరిగిన తప్పిదాలకు క్షమాపణలు కోరుతున్నారు. అభివృద్ధి, బంగారు తెలంగాణ పేరుతో జరిగిన ప్రచారమంతా డొల్ల అని ఆమె కళ్లముందే కనిపిస్తుంటే.. వలపోస్తున్నారు. ఇప్పటి వరకు ఎన్నికలు ఎప్పుడు జరిగినా తాము అధికారంలోకి వచ్చినట్టేనని భారత రాష్ట్ర సమితి నాయకులు కలలుకంటూ వచ్చారు. గత ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదు. అధికార కోల్పోయాక జరిగిన తర్వాత వచ్చిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం, సర్పంచ్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించడంతో సిఎం రేవంత్ రెడ్డి రెట్టించిన ఉత్సాహంతో కెసిఆర్‌పై విరుచుకు పడుతున్నారు. అసెంబ్లీకి రా తేల్చుకుందామని, చర్చిద్దామని సవాళ్లు విసరుతున్నారు. ఇప్పుడు కూడా మౌనంగా ఉంటే బాగండ దనో ఏమో కెసిఆర్ ..సై అంటూ సవాళ్లు విసిరారు. అందుకే కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను రేవంత్‌రెడ్డి వదులుకోవడానికి సిద్ధపడడం ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని సరికొత్త వివాదాన్ని తెర మీదకు తెచ్చారు. చంద్రబాబుతో కుమ్మక్కయి రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాకు ద్రోహం చేస్తున్నారని కేసీఆర్ వాదన మొదలు పెట్టారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కు రాజకీయంగా అవసరం వచ్చినప్పుడల్లా చంద్రబాబు బూచి చూపడం కెసిఆర్‌కు అలవాటుగా మారింది. 2018లో చంద్రబాబును బూచిగా చూపించి బొడ్లో కత్తిపెటుటుకుని తిరుగుతున్నాడని ప్రచారం చేశారు. కేసీఆర్ ప్రచారం ఫలించి రెండవ పర్యాయం అధికారంలోకి వచ్చారు. 2023 ఎన్నికల్లో అది పనిచేయలేదు. దీంతో ఇప్పుడు నీళ్ల విషయంలో చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కలిసి తెలంగాణకు,



ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని కొత్త పల్లవితో సభలు పెట్టేందుకు సిద్ధం అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ వాసి అయినందున ఆయన తన సొంత జిల్లాకు అన్యాయం చేసుకుంటారని ఎవ్వరు కూడా అనుకోరు. చంద్రబాబుతో కుమ్మక్కు అవుతారనడానికి ఆధారాలు లేవు. ఏ రాజకీయ నాయకుడైనా సొంత ప్రాంత ప్రయోజనాలను పణంగా పెట్టి రాజకీయాలు చేస్తారని అనుకోవడానికి లేదు. అందులోనూ కెసిఆర్‌ను ఇక అధికారంలోకి రానివ్వనని శపథం కూడా చేశారు. పాలమూరు రంగారెడ్డిపై చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. అందుకేనేమో కెసిఆర్ కూడా ప్రస్తుతానికి ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకోవాలని చూస్తున్నారు. నీటి అంశాలపై ప్రజలు వెంటన స్పందిస్తారి అనుకుని ఉంటారు. ప్రజల్లో సెంటిమెంటును రగిలించడానికి ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో బహిరంగ సభలు పెట్టాలని కేసీఆర్ నిర్ణయించుకున్నట్టుగా కనిపిస్తోంది. ఉంది. తెలంగాణలో పెట్టుబడులను ఆకర్షించడానికి ఫ్యూచర్ సిటీలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైజింగ్ సమ్మిట్ నిర్వహించడాన్ని ఎగతాళి చేసారు. నిజానికి తాను ద్వేషించే రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడాన్ని జీర్ణించుకోలేకనే రెండేళ్లుగా ఫామ్‌హౌజ్‌కు పరిమితం అయ్యారు. అసెంబ్లీకి కూడా రాకుండా పోయారు. తన దృష్టిలో అల్పుడైన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం కెసిఆర్ సహా బిఆర్ఎస్ శ్రేణులకు ఇప్పటికీ మింగుడు పడడం లేదు. దీనికితోడు సొంతంగా వ్యూహాలతో కాంగ్రెస్‌కు బలం చేకూరుస్తున్నారు. రాజకీయంగా తాను చేసిన పొరపాట్లను సరిదిద్దుకోవడానికి కెసిఆర్ ఏనాడూ ప్రయత్నించలేదు.పొరపాట్లను గుర్తించి సరిదిద్దుకుంటారని అనుకుంటే అలా జరగడం లేదు. అందుకే ప్రజలను మోసం చేసి రేవంత్‌రెడ్డి అధికారం లోకి వచ్చారని ప్రచారం చేస్తున్నారు. ఉద్యమ సమయంలో ప్రజల్లో ఉండే భావోద్వేగాలు ఎల్లకాలం ఉంటాయని ఇంకా కేసీఆర్ నమ్ముతున్నారు. అందుకే కృష్ణాజలాల పేరుతో రాజకీయానికి పావులు కదుపుతున్నారు. రాజకీయాల్లో అతిశయంతో పనిచేస్తే ఓటమి తప్పదు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకులగా విస్మరించారు. ఇప్పుడు ప్రజలకోసం అని బయలుదేరితే ప్రజలు నమ్ముతారని అనుకోవడం కెసిఆర్ మూర్ఖత్వమే అవుతుంది.

# హెచ్-1 వీసాలపై కక్ష సాధింపు ధోరణి

**అధికాంలోకి వచ్చిన ఏడాదిగా బెదిరింపులు**

**ట్రంప్ తీరుపై ఇంటాబయటా విమర్శలు**

**న్యూఢిల్లీ,డిసెంబర్29:** వీసా కష్టాలు ఇప్పట్లో తీరేలా లేవు. భారత విదేశాంగశాఖ అమెరికాతో సంప్రదింపులు జరిపినట్లు విదేశాంగశాఖ ప్రతినిధి తెలిపారు. అయితే ఇదంతా కేవలం భారత్ పట్ల ట్రంప్ అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరిగానే గుర్తించాలి. ప్రజలు ఇబ్బంది పడుతున్నా, టెక్ కంపెనీలు సూచించినా ట్రంప్ వైఖరిలో మార్పు రాలేదు. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత భారత్‌కు భారీ స్థాయిలో నష్టం వాటిల్లింది. ఇప్పటి వరకు ఆయన తీసుకున్న నిర్ణయాలు అన్ని రకాలుగా భారత్‌ను కష్టాల్లో పడేశాయి. హెచ్ 1 బీ వీసాల పీజు భారీగా పెంచేశారు. హెచ్ 1బీ వీసా ఫీజులను ఏడాదికి 1,00,000 డాలర్లు వరకు పెంచారు. హెచ్ 1బీ వీసాల రుసుము పెంచిన కొన్ని రోజులకు మరో దారుణమైన నిర్ణయం తీసుకున్నారు. విదేశీ చిత్రాలపై ఏకంగా 100 శాతం టారీఫ్‌లు విధించారు. అమెరికాలో భారతీయ సినిమాలకు మంచి ఆదరణ ఉంటుంది. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయంతో భారత చిత్ర పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడింది. ఇంతటితో ట్రంప్ కక్ష సాధింపు చర్యలు ఆగలేదు. భారత్‌నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే బియ్యంపై 50 శాతం టారీఫ్‌లు విధించారు. ఒకరకంగా చెప్పాలంటే 2025లో భారత్, అమెరికాల మధ్య సంబంధం టారీఫ్‌ల వివాదంతోటే గడిచిపోయింది. అవకాశం ఉన్న ప్రతీ దానిపై ట్రంప్ టారీఫ్‌లు వేసేశారు. తమ




దేశంతో వాణిజ్య ఒప్పందాలు చేసుకోలేదన్న కోపంతో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. వాణిజ్య ఒప్పందాలు చేసుకోలేదన్న కారణంతో ఆగస్టు నెలలో భారత్‌పై ఏకంగా 50 శాతం టారీఫ్‌లు వేశారు. రెండు దేశాల మధ్య చర్చలు జరిగినా ఫలితం లేకుండా పోయింది. రష్యాతో ఇండియా ఆయిల్ కొనుగోలు చేయటం ఇష్టం లేని ట్రంప్ బెదిరింపులకు దిగారు. రష్యాతో వ్యాపారం మానుకోకపోతే మరిన్ని టారీఫ్‌లు వేస్తామని హెచ్చరిరు. ఇలాంటి సమయంలో గత ఆగస్టు నెలలో ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్లారు. అక్కడ మోదీ, పుతిన్, జిన్ పింగ్ కలిశారు. పలు ఒప్పందాలు చేసుకున్నారు. ఈ ముగ్గురూ కలవటంపై ట్రంప్ తన సోషల్ మీడియా ఖాతాలో సెప్టెంబర్ 5వ తేదీన క్రిప్టిక్ మెసేజ్ పెట్టారు. డిసెంబర్ 8వ తేదీన అధ్యక్షుడు ట్రంప్ వైట్ హౌస్‌లో మాట్లాడుతూ అమెరికాలోని రైతులకోసం మల్టీ బిలియన్ డాలర్ రిలీఫ్ ఫ్యాకేజ్‌ను ప్రకటించారు. ఈ సందర్భంగా భారత్, ఇతర ఆసియా దేశాలనుంచి అమెరికాకు ఎగుమతి అవుతున్న వ్యవసాయ ఉత్పత్తులపై విమర్శలు సైతం గుప్పించారు. ఇతర దేశాలనుంచి వస్తువుల్ని అమెరికాలోకి దిగుమతి చేసుకోవటం స్థానిక ఉత్పత్తిదారులకు సవాలుగా మారిందని అన్నారు. స్థానిక ఉత్పత్తిదారులను రక్షించటం కోసం, దిగుమతులకు అడ్డుకట్ట వేయటం కోసం భారీ మొత్తంలో టారిఫ్‌లు వేస్తామని స్పష్టం చేశారు. ఆయన మాట్లాడుతూ.. 'రైతులు ఎంతో అవసరమైన జాతీయ ఆస్థి. అమెరికాకు వెన్నెముక లాంటి వారని అన్నారు. రష్యా, చైనాలను తమ దారిలోకి తెచ్చుకోవడానికి భారత్‌ను అమెరికా పావుగా వాడుకుంటోందని అమెరికాకు చెందిన రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ట్రంప్ తీసుకునే నిర్ణయాల వల్ల అమెరికాకు లాభం కంటే నష్టమే ఎక్కువగా ఉందని అంటున్నారు. ఇది ఇలాగే కొనసాగితే రాబోయే సంబంధాలు మరింత దారుణంగా దెబ్బతింటాయని హెచ్చరిస్తున్నారు. అయితే, రెండు దేశాల మధ్య భవిష్యత్ వాషింగ్టన్, ఢిల్లీ తీసుకునే నిర్ణయాలపైనే ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు. 2026లో అయినా రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని అమెరికన్లు కూడా ఆశగా ఉన్నారు. ముఖ్యంగా వీసా వ్యవహారాలపై సరైన నిర్యం తీసుకోకుంటే తక్షణ ఇబ్బందులు తప్పేలా లేవు.

# ఏ వలువల విలువలు తెలుసుకోండి

**● స్వేచ్ఛ..అంటే అర్ధనగ్న ప్రదర్శన కారాదు ● రచన: లక్ష్మీ మదన్**


**గజ్వెల్,డిసెంబర్29:** ఇంటి నుండి క్రమశిక్షణ మొదలవుతుంది. బాల్యంలో తల్లి మార్గదర్శి. ఆమె ఏం చెప్పినా పిల్లలు తప్పకుండా పాటిస్తుంటారు. ఆ తర్వాత తండ్రి పాలనలో పిల్లలు ఎన్నో నేర్చుకుంటున్నారు. ఇది మన భారతీయ సంస్కృతి. విద్య, వినయం, వస్త్రధారణ ఇవన్నీ ముందుగా తల్లి ద్వారా పిల్లలు నేర్చుకుంటారు. ముఖ్యంగా పిల్లలు తల్లిని గమనిస్తుంటారు. ఆమె కట్టు బొట్టును ఇష్టపడతారు. ఏమరు పాటులో ఎప్పుడైనా తల్లి ముఖంలో బొట్టు కనబడకపోతే చిన్నారి చేతులతో బొట్టు తెచ్చి పెడతారు. ఇది అందరికీ అనుభవమే. చీర కొంగు కాస్త పక్కకు జరిగితే, ఆ బిడ్డడు ముఖ్యంగా మగ పిల్లవాడు తల్లి కొంగు సరి చేస్తాడు. వాడికి తెలియకుండానే తల్లి బాగుండాలి అని కోరుకుంటాడు. ఇవన్నీ ఏ రాజ్యాంగం లోనూ రాసి ఉండవు. కాలక్రమేణా నేర్చుకుంటున్నాము. అనాదిగా ఆకులు కట్టుకున్న మనిషి మెల్లమెల్లగా వస్త్రాలను ధరించడం ఎలా నేర్చుకున్నాడో ,అలాగే నెమ్మదిగా ఈ తరంలో కొందరు ముందుకు వెళ్లకుండా మళ్లీ ఆదిమానవుడి వైపు వెళ్ళిపోతున్నారు. స్వేచ్ఛ అనేది ఒకరు ఇస్తే వచ్చేది కాదు. మనకి మనం నియంత్రించుకునేది. 'నీ ఇష్టం వచ్చినట్లుగా ఉండు' అని చెప్తే, పరిమితులు దాటి ఉండమని చెప్పడం కాదు. నువ్వు ఎలా ఉండాలో నిర్ణయించుకోవాలి అని అర్థం. నీ శరీరాన్ని నలుగురిలోకి వెళ్ళినప్పుడు ఎలాంటి దుస్తులతో అలంకరించుకోవాలి అనేది ఆలోచించుకోవాలి. నలుగురిలోకి వెళితే నీకు నచ్చిన బట్టలు కాదు కట్టుకోవాల్సింది. ఏ వలువ ధరిస్తే విలువ పెరుగుతుందో అది ఆలోచించు కోవాలి. అలాగని చీరలే కట్టుకోవాలి అనే సిద్దాంతం ఎక్కడా లేదు. నిండుగా ఉన్న ఏ వస్త్ర ధారణ ఏదైనా స్త్రీకి అందమే! ఇంట్లో తల్లిదండ్రులకు కూడా పిల్లల వస్త్రధారణ గురించి చెప్పే హక్కు లేదు అనడం ఎంతవరకు సబబు? రేపు ఆ పిల్లలు ఏ విధంగానైనా నష్టపోతే తల్లిదండ్రులకే కదా బాధ కలిగేది. ఇలా మాట్లాడిన వాళ్లు వచ్చి రక్షణ కల్పిస్తారా? కొందరు వితండ వాదనలు చేస్తారు. ఎన్నో ఆకృత్యాలు పిల్లలు వృద్ధుల మీద జరుగుతున్నాయి. మరి వాళ్లే దుస్తులు ధరించారని? అని. దానిని ఈ విషయంతో ముడి పెట్టవద్దు. మనిషి మృగంగా మారినప్పుడు అలాంటి ఆకృత్యాలు జరుగుతాయి. సమాజంలో ఉన్నప్పుడు మనిషి లోపల ఉన్న వికృతమైన కోరికను స్పృశించడం ద్వారా తీర్చుకోవాలని ప్రయత్నం చేస్తాడు. నా స్వేచ్ఛ నా ఇష్టం అనేది ఎవరికి వర్తించదు. ఆ స్వేచ్ఛ కావాలనుకుంటే ఇంటి వరకే పరిమిత చేసుకోవాలి. సభ్య సమాజంలో ఉన్నప్పుడు కొన్ని పరిమితులను పాటించాలి. అర్థనగ్న వస్త్రధారణ చేసుకొని, వారితోపాటు రక్షించే వారిని వెంట తీసుకొని వెళ్లాలట? ఆ వెంట తీసుకెళ్లే రక్షకుల బదులుగా నిండుగా వస్త్రం కప్పుకుంటే ఎంతో మేలు కదా! చిన్న విషయాన్ని అంత పెద్దదిగా ఎందుకు ఆలోచించాలి? విలువైన వస్తువులన్నీ లాకర్లలో పెట్టుకుంటాము. ఇంట్లో భద్రంగా దాచుకుంటాము. కానీ శరీర భాగాలు అంతకన్నా విలువ లేనివా?

# ముక్కోటి ఏకాదశి అత్యంత పవిత్రం

**వైకుంఠ ద్వారాలు తెరిచి ఉంచే రోజు**

**30న ముక్కోటి ఏకాదశి పర్వదినం**

**తిరుమల,డిసెంబర్29:** ఏడాదికి 24 ఏకాదశులు వస్తాయి. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అంటారు. సూర్యుడు ధనుస్సులో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం వరకు జరిగే 'మార్గం' మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుంది. ఈ రోజున వైకుంఠ వాకిళ్లు తెరుచుకొని ఉంటాయని వైష్ణవాలయాలలో గల ఉత్తర ద్వారం దగ్గర భక్తులు తెల్లవారుజామునే భగవద్దర్శనార్థం వేచి ఉంటారు. ఈ రోజు మహావిష్ణువు గరుడ వాహనారూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడు కనుక దీనికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందంటారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమమైన పవిత్రతను సంతరించుకున్నందువల్ల దీన్ని ముక్కోటి ఏకాదశి అంటారని కూడా చెబుతారు. ముక్కోటి ఏకాదశి నాడే హాలాహలం, అమృతం రెండూ పుట్టాయి. ఈ రోజునే శివుడు హాలాహలం మింగాడు. మహాభారత యుద్ధంలో భగవద్గీతను కృష్ణుడు అర్జునునికి ఇదే




రోజున ఉపదేశించాడని విశ్వాసం ఉంది.ఈ రోజున వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు, ప్రవచనాలు, ప్రసంగాలు ఉంటాయి. ఈ రోజున ముఖ్యమైనవి ఉపవాసం, జాగరణ. అటు తర్వాత జపం, ధ్యానం.విష్ణుపురాణం ప్రకారం ఇద్దరు రాక్షసులు తనకు వ్యతిరేకంగా ఉన్నా మహావిష్ణువు వారి కోసం తన వైకుంఠ ద్వారాలను తెరిచాడనీ, తమ కథ విని, వైకుంఠ ద్వారం గుండా వస్తున్న విష్ణు స్వరూపాన్ని చూసిన వారికి వైకుంఠం ప్రవేశం కల్పించాలనీ వారు కోరారు. అందుజేతనే ఆ రోజును వైకుంఠ ద్వారాన్ని తలపించే విధంగా వైష్ణవ ఆలయాల్లో ద్వారాలను ఏర్పాటు చేస్తారు. మామూలు రోజుల్లో దేవాలయాల ఉత్తర ద్వారాలు మూసి ఉంచుతారు. కానీ ఈ రోజు భక్తులు ఆ ఉత్తరద్వారం గుండా వెళ్ళి దర్శనం చేసుకొంటారు. తిరువతిలో కూడా ఈ రోజును వైకుంఠద్వారం పేరిట ఉన్న ప్రత్యేక ద్వారాన్ని తెరిచి ఉంచుతారు. పద్మ పురాణం ప్రకారం విష్ణువునుంచి ఉద్భవించిన శక్తి ముర అనే రాక్షసుడిని సంహరించిన రోజు వైకుంఠ ఏకాదశి. ముర అనే రాక్షసుడి దురాగతాలు భరించలేక దేవతలు విష్ణువు శరణువేడగా ఆయన వాడితో తలపడి వాడిని సంహరించేందుకు ప్రత్యేక అస్త్రం కావాలని గ్రహించి బదరికాశ్రమంలోని హైమావతి గుహలోకి ప్రవేశించాడు. అక్కడ విశ్రమిస్తున్న విష్ణువును ముర సంహరించేందుకు ప్రయత్నించగా ఆయన నుంచి ఒక శక్తి ఉద్భవించి తన కంటి చూపుతో మురను కాల్చి వేసింది. అప్పుడు విష్ణువు సంతసించి ఆమెకు ఏకాదశి అని పేరు పెట్టి వరం కోరుకోమని చెప్పాడు. ఆ రోజున ఉపవాసం ఉన్న వారి పాపాలను పరిహరించాలని ఆమె కోరింది. ధనుర్మాస శుక్ల ఏకాదశి రోజున ఉపవాసం ఉన్న వారికి వైకుంఠప్రాప్తి కలుగుతుందని విష్ణువు వరమిచ్చాడు. వైకుంఠ ఏకాదశి రోజు ముర బియ్యంలో దాక్కుంటాడని, అందుకే బియ్యంతో చేసిన ఏ పదార్థం తినకుండా ఉండాలని అంటారు. ఈ రోజున ఉపవాసం ఉంటే మిగతా 23 ఏకాదశులు ఉపవాసం ఉన్నట్టే అని విష్ణుపురాణం చెబుతోంది. ముర అంటే తామసిక, రాజసిక గుణాలకు, అరిషడ్వర్గాలకు ప్రతీక. వీటిని ఉపవాస జాగరణల ద్వారా జయిస్తే సత్వ గుణం లభించి తద్వారా ముక్తికి మార్గం ఏర్పడుతుంది. వరి అన్నంలో ముర నివాసం ఉంటాడు కనుక మందబుద్ధిని ఇచ్చిని జాగురూకతను దెబ్బతీస్తాడని అంతరార్థం.ఏకాదశినాడు ఉపవాసం ఉండి, ద్వాదశినాడు అన్న దానం చేస్తారు. ఒకరోజు భోజనం చేయక తరువాతి రోజు చేయడం వలన జిహ్వాకు భోజనం రుచి తెలుస్తుంది. గీతోపదేశం జరిగిన రోజు కనుక 'భగవద్గీత' పుస్తకదానం చేస్తారు.

# ఇక చాలు, పోయి రంజీ జట్టుకు కోచ్‌గా పనిచేయ్



మాంటీ పనేసర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారితీశాయి. గంభీర్ అభిమానులు ఆయనకు మద్దతుగా నిలుస్తుండగా, విమర్శకులు మాత్రం పనేసర్ చెప్పింది నిజమేనని అంటున్నారు. ఏది ఏమైనా, రాబోయే టెస్ట్ సిరీస్‌లలో గంభీర్ తన వ్యూహాలతో జట్టును గెలిపించి విమర్శకుల నోళ్లు మూయించాల్సి ఉంది.ఇక చాలు, పోయి రంజీ జట్టుకు కోచ్‌గా పనిచేయ్.. గంభీర్‌పై మాజీ ప్లేయర్ షాకింగ్ కామెంట్స్.. టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పదవి చేపట్టినప్పటి నుంచి జట్టు ప్రదర్శనపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో మెరుగ్గా ఉన్నప్పటికీ, టెస్టుల్లో వరుస ఓటములు గంభీర్ కోచింగ్ సామర్థ్యంపై ప్రశ్నలు రేకెత్తిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇంగ్లాండ్ మాజీ స్పిన్నర్ మాంటీ పనేసర్ గంభీర్‌కు ఒక వింతైన సలహా ఇచ్చారు. గంభీర్ ముందుగా రంజీ జట్టుకు కోచింగ్ ఇచ్చి రెడ్-బాల్ క్రికెట్‌పై పట్టు సాధించాలని ఆయన సూచించారు.టెస్టుల్లో ఎదురుదెబ్బలు.గౌతమ్ గంభీర్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత్ 0-3తో వైట్‌వాష్‌కు గురైంది. ఆ తర్వాత దక్షిణాఫ్రికా పర్యటనలో కూడా భారత్ టెస్ట్ సిరీస్‌ను కోల్పోయింది. ఈ ఓటముల నేపథ్యంలో గంభీర్ అనుసరిస్తున్న 'అగ్రెసివ్' విధానం టెస్ట్ క్రికెట్‌కు సరిపోతుందా లేదా అనే చర్చ మొదలైంది.సూర్యపై వేటు, గిల్‌కు నోఛాన్స్.. భారత టీ20 కెప్టెన్‌గా ఎవరంటే?మాంటీ పనేసర్ సలహా.ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన మాంటీ పనేసర్, గంభీర్ నేరుగా జాతీయ జట్టుకు టెస్ట్ కోచ్‌గా వ్యవహరించడంపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "టెస్ట్ క్రికెట్ అనేది వ్యూహాలతో కూడిన ఆట. గంభీర్ టీ20లలో మంచి ఫలితాలు సాధించి ఉండవచ్చు, కానీ రెడ్-బాల్ క్రికెట్‌లో కోచింగ్ అనుభవం వేరు. అతను ఏదైనా ఒక రంజీ ట్రోఫీ జట్టుకు కోచ్‌గా వ్యవహరిస్తే, ఐదు రోజుల ఆటలో వ్యూహాలను ఎలా అమలు చేయాలో మరింత బాగా అర్థమవుతుంది" అని పనేసర్ పేర్కొన్నారు.అనుభవం లేకపోవడమే లోపమా?..గంభీర్ ఐపీఎల్‌లో మెంటార్‌గా కోల్‌కతా నైట్ రైడర్స్‌ను విజేతగా నిలిపాడు. అయితే అది కేవలం 20 ఓవర్ల ఫార్మాట్ మాత్రమే. దేశవాళీ క్రికెట్‌లో లేదా మరే ఇతర ఫార్మాట్‌లో పూర్తిస్థాయి కోచ్‌గా గంభీర్‌కు గతంలో అనుభవం లేదు. ఇదే విషయాన్ని పనేసర్ నొక్కి చెప్పాడు. టెస్ట్ క్రికెట్‌లో ఆటగాళ్ల మానసిక స్థితిని, పిచ్ పరిస్థితులను అంచనా వేయడంలో గంభీర్ ఇంకా పరిణతి సాధించాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.బీసీసీఐ నిర్ణయంపై ఉత్కంఠ..వరుస ఓటముల నేపథ్యంలో బీసీసీఐ ఇప్పటికే గంభీర్‌తో సమీక్షా సమావేశాలు నిర్వహించింది. ఒకవేళ టెస్టుల్లో ఫలితాలు ఇలాగే ఉంటే, కేవలం పరిమిత ఓవర్లకే గంభీర్‌ను పరిమితం చేసి, టెస్టులకు విడిగా వీవీఎస్ లక్ష్మణ్ వంటి అనుభవం ఉన్న ఆటగాడిని కోచ్‌గా నియమించే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది.

# వామ్మో ఇదెక్కడి బాదుడు భయ్యో



ఆస్ట్రేలియా విధ్వంసకర బ్యాటర్ గ్లెన్ మాక్స్‌వెల్ మరోసారి తన పవర్‌ను ప్రపంచానికి చాటిచెప్పాడు. బిగ్ బాష్ లీగ్ లో మెల్బోర్న్ స్టార్స్ తరపున ఆడుతూ, ఒక కళ్లు చెదిరే భారీ సిక్సర్‌తో చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో బిగ్ బాష్ లీగ్ చరిత్రలోనే 150 సిక్సర్లు పూర్తి చేసుకున్న అరుదైన మైలురాయిని మాక్స్‌వెల్ చేరుకున్నాడు.బిగ్ బాష్‌లో మాక్స్‌వెల్ ప్రభంజనం.. టీ20 క్రికెట్ చరిత్రలో అత్యంత వినోదాత్మక బ్యాటర్లలో గ్లెన్ మాక్స్‌వెల్ ఒకరు. ఆస్ట్రేలియా దేశవాళీ టీ20 టోర్నీ అయిన బిగ్ బాష్ లీగ్‌లో మాక్స్‌వెల్ తన హవాను కొనసాగిస్తున్నాడు. మెల్బోర్న్ స్టార్స్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన, తాజాగా జరిగిన మ్యాచ్‌లో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. క్రీజులోకి వచ్చినప్పటి నుంచే దూకుడుగా ఆడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు.ఈ మ్యాచ్‌లో మాక్స్‌వెల్ కొట్టిన ఒక సిక్సర్ స్టేడియంలో ఉన్న ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. బౌలర్ విసిరిన బంతిని ఏకంగా 104 మీటర్ల దూరంలో ఉన్న స్టాండ్స్‌లోకి పంపాడు. ఈ భారీ హిట్టింగ్‌తో స్టేడియం మొత్తం మార్మోగిపోయింది. ప్రస్తుతం ఈ సిక్సర్‌కు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. మాక్స్‌వెల్ తన క్లాసిక్ రివర్స్ స్వీప్‌లు, లాంగ్ హిట్‌లతో బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టాడు.150 సిక్సర్ల మైలురాయి..ఈ అద్భుతమైన సిక్సర్‌తో మాక్స్‌వెల్ బిగ్ బాష్ లీగ్ చరిత్రలో 150 సిక్సర్లు పూర్తి చేసిన ఘనత సాధించాడు. బీబీఎల్ చరిత్రలో ఈ మైలురాయిని చేరుకున్న అతి కొద్దిమంది ఆటగాళ్ల జాబితాలో మాక్స్‌వెల్ చేరిపోయాడు. ఇప్పటికే వన్డేలు, అంతర్జాతీయ టీ20లలో ఎన్నో రికార్డులు తన పేరిట లిఖించుకున్న 'బిగ్ షో', ఇప్పుడు తన సొంత గడ్డపై జరుగుతున్న లీగ్‌లోనూ తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శిస్తున్నాడు.మాక్స్‌వెల్ ఫామ్‌లో ఉండటం మెల్బోర్న్ స్టార్స్ జట్టుకు పెద్ద ప్లస్ పాయింట్. కేవలం బ్యాటింగ్‌లోనే కాకుండా, ఫీల్డింగ్, బౌలింగ్‌లోనూ రాణిస్తూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. రాబోయే మ్యాచ్‌ల్లో కూడా మాక్స్‌వెల్ ఇదే తరహాలో రెచ్చిపోతే, మెల్బోర్న్ స్టార్స్ ఈసారి టైటిల్ గెలవడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు.గ్లెన్ మాక్స్‌వెల్ అంటేనే రికార్డుల వేట. 104 మీటర్ల సిక్సర్, 150 సిక్సర్ల రికార్డుతో ఆయన తన కెరీర్‌లో మరో అద్భుతమైన అధ్యాయాన్ని జోడించుకున్నాడు. ఈ విధ్వంసం ఇలాగే కొనసాగాలని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులు కోరుకుంటున్నారు.

# ఎదురులేని భారత్



తిరువనంతపురం: సొంతగడ్డపై శ్రీలంకతో జరుగుతున్న టీ20 సిరీస్‌లో భారత్ వరుసగా నాలుగో విజయం సాధించింది. ఆదివారం తిరువనంతపురం వేదికగా భారీ స్కోర్లు నమోదైన మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని టీమ్‌ఇండియా.. 30 రన్స్ తేడాతో గెలుపొంది సిరీస్‌లో ఆధిక్యాన్ని 4-0కు పెంచుకుంది. మ్యాచ్‌లో తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు వచ్చిన భారత్.. 20 ఓవర్లకు రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 221 రన్స్ చేసింది. ఓపెనర్లు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' స్మృతి మంధాన (48 బంతుల్లో 80, 11 ఫోర్లు, 3 సిక్సర్లు) తిరిగి ఫామ్‌లోకి రాగా షెఫాలీ వర్మ (46 బంతుల్లో 79, 12 ఫోర్లు, 1 సిక్స్) హ్యాట్రిక్ హాఫ్ సెంచరీతో కదం తొక్కింది.రిచా ఘోష్ (16 బంతుల్లో 40 నాటౌట్, 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) ధనాధన్ మెరుపులతో టీ20ల్లో భారత్.. తమ అత్యుత్తమ స్కోరును నమోదుచేసింది. ఇక ఛేదనలో లంక ధాటిగానే ఆడినా కీలక సమయాల్లో వికెట్లు కోల్పోయి ఒత్తిడికి గురైంది. ఆ జట్టు నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 191 రన్స్ చేసింది. కెప్టెన్ చమారి ఆటపట్టు (37 బంతుల్లో 52, 3 ఫోర్లు, 3 సిక్స్‌లు), హాసిని పెరీరా (33), ఇమేషా దులానీ (29) రాణించారు. భారత బౌలర్లలో వైష్ణవి శర్మ (2/24), అరుంధతి రెడ్డి (2/42)కి తలా రెండు వికెట్లు దక్కాయి. సిరీస్‌లో ఆఖరిదైన ఐదో మ్యాచ్ ఈనెల 30న ఇదే వేదికలో జరుగుతుంది.పదివేల పరుగుల క్లబ్‌లో.ఈ మ్యాచ్‌లో స్మృతి మరో అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. 27 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఆమె అంతర్జాతీయ క్రికెట్‌లో (మూడు ఫార్మాట్లలో కలిపి) పదివేల పరుగులు పూర్తిచేసిన నాలుగో క్రికెటర్‌గా (భారత్ నుంచి రెండో ప్లేయర్)గా రికార్డులకెక్కింది. మహిళా క్రికెట్‌లో ఈ ఘనతను అందుకున్నవారిలో మిథాలీ రాజ్ (314 ఇన్నింగ్స్‌ల్లో 10,868), న్యూజిలాండ్ బ్యాటర్ సుజీ బేట్స్ (343 ఇన్నింగ్స్‌ల్లో 10,652), ఇంగ్లండ్‌కు చెందిన చార్లెస్ ఎడ్వర్డ్స్ (316 ఇన్నింగ్స్‌ల్లో 10,273) మంధాన కంటే ముందున్నారు.అయితే ఈ నలుగురిలో అత్యంత వేగంగా పదివేల పరుగుల మైలురాయిని అందుకున్నది మాత్రం స్మృతి (280 ఇన్నింగ్స్‌ల్లోనే)యే కావడం విశేషం. అలాగే ఈ మ్యాచ్‌లో 3 సిక్సర్లు కొట్టిన ఆమె.. భారత్ తరఫున ఈ ఫార్మాట్‌లో అత్యధిక సిక్స్ (80)లు కొట్టిన హర్మన్‌ప్రీత్ రికార్డు (78)ను అధిగమించింది.సంక్షిప్త స్కోర్లుభారత్: 20 ఓవర్లలో 221/2 (స్మృతి 80, షెఫాలీ 79, షెహానీ 1/32, మధుశాని 1/40)బీశ్రీలంక: 20 ఓవర్లలో 191/6 (ఆటపట్టు 52, హాసిని 33, వైష్ణవి 2/24, అరుంధతి 2/42)

# కేవలం రూ.91 రీఛార్జ్‌తో 28 రోజుల వ్యాలిడిటీ డేటా కాలింగ్ అన్ని బెనిఫిట్స్!




జియో పోర్ట్‌ఫోలియోలో అనేక రీఛార్జ్ ప్లాన్‌లు ఉన్నాయి. కంపెనీ చౌక, ఖరీదైన ప్లాన్‌లను అందిస్తుంది. కానీ బ్రాండ్ కొన్ని ప్రత్యేకమైన ఎంపికలను కూడా అందిస్తుంది. అలాంటి ఒక ప్లాన్ గురించి తెలుసుకుందాం. ఈ ప్లాన్ తక్కువ ధరకు దీర్ఘకాల చెల్లుబాటు వ్యవధితో వస్తుంది. ఈ జియో ప్లాన్ ధర రూ.100 కంటే తక్కువ. జియో రీఛార్జ్ ప్లాన్ల జాబితాలో రూ.91 ప్లాన్ ఉంది. ఈ ప్లాన్ 28 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఇది కాలింగ్, డేటా, వంటి ప్రయోజనాలను అందిస్తుంది.ఈ జియో ప్లాన్ 3 డేటాతో వస్తుంది. అయితే, మొత్తం చెల్లుబాటు వ్యవధిలో మీరు ఈ డేటాను ఒకేసారి పొందలేరు. బదులుగా కంపెనీ రోజుకు 100 %వీదీ% డేటాను అందిస్తోంది. అదనంగా 200 %వీదీ% డేటాను అందిస్తోంది. ఈ ప్లాన్ 28 రోజుల పాటు 2.8 డేటా, 200%వీదీ% అదనపు డేటాను అందిస్తుంది. మొత్తం చెల్లుబాటు కాలానికి కస్టమర్లకు అపరిమిత వాయిస్ కాలింగ్, 50 సందేశాలు కూడా లభిస్తాయి.శీతాకాలంలో ఈ కూరగాయను పండించండి.. తక్కువ ఖర్చుతో రెట్టింపు ఆదాయం!మీ వాష్ బేసిన్ ట్యాప్‌పై మొండి మరకలు పోవాలా? అద్భుతమైన ట్రిక్స్!డేటా పరిమితిని చేరుకున్న తర్వాత వినియోగదారులు 64 వేగంతో డేటాను పొందుతారు. ఈ జియో ప్లాన్ అందరు వినియోగదారులకు అందుబాటులో లేదని గమనించండి. కంపెనీ ఈ ప్లాన్‌ను ప్రత్యేకంగా జియోఫోన్ వినియోగదారుల కోసం ప్రారంభించింది. అందరికి అనుకుంటే పొరపాటే.మీరు జియోఫోన్ యూజర్ అయితేనే ఈ ప్లాన్ పొందవచ్చు. అయితే ఈ ప్లాన్ సాధారణ జియో యూజర్లకు అందుబాటులో లేదు. రెగ్యులర్ జియో యూజర్లు ఇతర ప్లాన్‌లను ప్రయత్నించాల్సి ఉంటుంది. జియో కొన్ని విలువైన ప్లాన్‌లను కూడా అందిస్తుంది. కంపెనీ రూ.189 ప్లాన్‌ను అందిస్తుంది. ఇది 28 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్ 2%+దీ% డేటా, అపరిమిత కాలింగ్, రోజుకు 300 %జామీ%లను అందిస్తుంది. జియో ఫోన్ వినియోగదారులకు ఇది అత్యంత చౌకైన ఎంపిక.

# వినియోగదారులకు అలర్ట్ కొత్త ఏడాదిలో మారనున్న 10 కీలక మార్పులు!




సంవత్సరం జనవరిలో కేవలం తేదీ మార్పుకే పరిమితం కాదు. కొత్త సంవత్సరంతో బ్యాంకింగ్, జీతాలు, డిజిటల్ చెల్లింపులు, రైతులు, సాధారణ వినియోగదారులకు సంబంధించిన అనేక ముఖ్యమైన నియమాలు మారబోతున్నాయి. ఇవి మీ దైనందిన జీవితాన్ని, ఖర్చు ప్రణాళికను ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తాయి. ప్రభుత్వం, నియంత్రణ సంస్థలు ఈ మార్పులను అమలు చేయడానికి సిద్ధమవుతున్నాయి. 2026 కొత్త సంవత్సరంలో కనిపించే 10 ప్రధాన మార్పులను అర్థం చేసుకుందాం.1. రుణ ఉపశమనం, %ఖీణ% నియమాలలో మార్పులు:కొత్త సంవత్సరం ప్రారంభంతో అనేక ప్రధాన బ్యాంకులు రుణ వడ్డీ రేట్లను తగ్గించాలని సూచించాయి. దీనివల్ల గృహ, వ్యక్తిగత రుణాలు సాపేక్షంగా చౌకగా మారవచ్చు. ఇంకా స్థిర డిపాజిట్ వడ్డీ రేట్లు కూడా మారతాయి. కొన్ని బ్యాంకులు మెరుగైన రాబడిని అందించవచ్చు. మరికొన్ని స్వల్ప తగ్గింపును అందించవచ్చు.2. 8వ వేతన సంఘం: ఉద్యోగులు, పెన్షనర్లకు ఆశ:2026 ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త తెస్తుంది. 8వ వేతన సంఘం జనవరి 1, 2026 నుండి అమలు చేయబడుతుందని భావిస్తున్నారు. దీనివల్ల జీతాలు, పెన్షన్లు, అలవెన్సులలో గణనీయమైన సవరణలు రావచ్చు. 8వ వేతన సంఘం కింద జీతాల పెంపుదల కోసం అధికారిక సంఖ్య ఇంకా ఖరారు కాలేదు. అయితే ప్రాథమిక అంచనాల ప్రకారం 20%-%35% పెరుగుదల సాధ్యమే. 7వ వేతన సంఘంలో ఫిట్‌మెంట్ కారకం 2.57 కాగా, 8వ వేతన సంఘంలో ఇది 2.4, 3.0 మధ్య ఉంటుందని అంచనా. 2026-27 ఆర్థిక సంవత్సరంలో కూడా బకాయిలు అందుతాయని భావిస్తున్నారు.3. ఇప్పుడు పాన్-ఆధార్ లింక్ చేయడం తప్పనిసరి:జనవరి 1, 2026 నుండి చాలా బ్యాంకింగ్, ప్రభుత్వ సేవలకు పాన్, ఆధార్ లింక్ చేయడం తప్పనిసరి అవుతుంది. అలా చేయడంలో విఫలమైతే ఖాతా సంబంధిత సేవలు పరిమితం కావచ్చు లేదా నిలిపివేయవచ్చు.4. క్రెడిట్ స్కోర్ అప్‌డేట్‌లు ఇప్పుడు వేగం:క్రెడిట్ స్కోర్ అప్‌డేట్‌ల వేగాన్ని పెంచుతున్నారు. గతంలో స్కోర్ ప్రతి 15 రోజులకు అప్‌డేట్ అవుతుంది. ఇప్పుడు అది వారానికోసారి అప్‌డేట్ చేయవచ్చు. సకాలంలో చెల్లించడం వల్ల కలిగే ప్రయోజనాలు వేగంగా కనిపిస్తాయి. అలాగే రుణ ఆమోదం ప్రక్రియ మరింత ఖచ్చితమైనదిగా ఉంటుంది.5. ధరలు చౌకగా మారే అవకాశం.ఏకీకృత టారిఫ్ వ్యవస్థలో మార్పు గ్యాస్ ధరలపై ప్రభావం చూపవచ్చు. మీడియా నివేదికల ప్రకారం, కిలోపై భారీగానే తగ్గే అవకాశం ఉంది. కూడా తగ్గవచ్చు. ఇది వాహన యజమానులు, %ఙ్రా+% వినియోగదారులకు ప్రయోజనం చేకూరుస్తుంది.6. డిజిటల్ చెల్లింపులపై కఠినమైన నియమాలు:డిజిటల్ మోసాలను అరికట్టడానికి, , మొబైల్ నంబర్లు, బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన నియమాలను కఠినతరం చేస్తారు. సిమ్ ధృవీకరణ, డిజిటల్ గుర్తింపుపై ప్రత్యేక దృష్టి ఉంటుంది. ఇది ఆన్‌లైన్ మోసాల కేసులను తగ్గిస్తుంది.7. సోషల్ మీడియాలో వయోపరిమితులకు సన్నాహాలు:16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా వాడకంపై వచ్చే ఏడాది ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను ప్రవేశపెట్టవచ్చని మీడియా నివేదికలు సూచిస్తున్నాయి. పిల్లల ఆన్‌లైన్ భద్రతను పెంచడానికి వయస్సు ధృవీకరణ, తల్లిదండ్రుల నియంత్రణలు వంటి లక్షణాలను తప్పనిసరి చేయవచ్చు.8. పెట్రోల్-డీజిల్ వాహనాలపై కొత్త పరిమితులు:కాలుష్యాన్ని నియంత్రించడానికి ప్రధాన నగరాల్లో పాత లేదా వాణిజ్య పెట్రోల్-డీజిల్ వాహనాలపై ఆంక్షలు పెరగవచ్చు. ఇది క్యాబ్‌లు, డెలివరీ సేవలు, లాజిస్టిక్స్ సేవలపై కూడా ప్రభావం చూపుతుంది.9. రైతుల కోసం అప్‌డేట్ నియమాలు:కొన్ని రాష్ట్రాల్లో వంటి పథకాల ప్రయోజనాలను పొందడానికి ఒక ప్రత్యేకమైన రైతు %×ణ% అవసరం కావచ్చు. పంట బీమా పథకంలో కూడా మార్పులు సాధ్యమే. అడవి జంతువుల వల్ల కలిగే నష్టాన్ని సకాలంలో నివేదించడం వల్ల కవరేజ్ లభిస్తుంది.10. గ్యాస్, ఇంధనం, పన్నులలో మార్పులు:ఎప్పటిలాగే , వాణిజ్య గ్యాస్, విమాన ఇంధన ధరలు జనవరి 1న సవరించబడే అవకాశం ఉంది. అదనంగా ముందుగా నింపిన కొత్త ఫారమ్ పన్ను దాఖలును సులభతరం చేస్తుంది. అయితే పరిశీలన, సమ్మతి మరింత కఠినంగా మారవచ్చు.

# మీ క్రెడిట్ కార్డును వాడుకోమని మీ ఫ్రెండ్‌కు ఇస్తున్నారా




ఇటీవలి ఆదాయపు పన్ను కేసు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. ఒక చార్టర్డ్ అకౌంటెంట్ ఒక వ్యక్తి క్రెడిట్ కార్డ్ లావాదేవీ కోసం ఆదాయపు పన్ను నోటీసు అందుకున్నట్లు నివేదించారు. ఈ కేసులో తన క్రెడిట్ కార్డుపై రూ.50 లక్షలకు పైగా ఖర్చు చేసినప్పటికీ, అతను ఎప్పుడూ ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయలేదు. దర్యాప్తులో అతను తన క్రెడిట్ కార్డుతో తన స్నేహితుల ఖర్చులకు డబ్బులు చెల్లిస్తున్నాడని తేలింది. కార్డ్ రివార్డులు, క్యాష్‌బ్యాక్ సంపాదించడానికి అతను ఇలా చేశాడు, దీనిని సాధారణంగా కార్డ్ రొటేషన్ అని పిలుస్తారు. అయితే వ్యవస్థ ఎటువంటి సంబంధిత ఆదాయం లేకుండా ఇంత పెద్ద ఖర్చును గుర్తించినప్పుడు, ఆదాయపు పన్ను శాఖ అనుమానం వ్యక్తం చేసి దర్యాప్తు కోసం విషయాన్ని తన కస్టడీలోకి తీసుకుంది. ఆ ఖర్చును సోర్స్ చేయలేదని భావించి ఆదాయపు పన్ను శాఖ డిమాండ్ నోటీసు జారీ చేసింది.ఈ రోజుల్లో క్రెడిట్ కార్డ్ చెల్లింపులకు సంబంధించిన ఈ నోటీసులు సర్వసాధారణం అవుతున్నాయి. సాధారణంగా కొనుగోళ్లపై రివార్డులుగా పొందిన డిస్కౌంట్‌లపై పన్ను ఉండదు, కానీ క్యాష్‌బ్యాక్ లేదా రివార్డులను డబ్బుగా మార్చి, విలువ ఒక సంవత్సరంలో రూ.50,000 దాటితే, అవి పన్నుకు లోబడి ఉండవచ్చు. ఆడిట్ సమయంలో క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్‌లను సమర్పించినప్పుడు, వాటిపై పెద్ద క్యాష్‌బ్యాక్‌లు కనిపించడం కూడా పన్ను ఆందోళనలను రేకెత్తిస్తుంది.ఈ రోజుల్లో క్రెడిట్ కార్డ్ చెల్లింపులకు సంబంధించిన ఈ నోటీసులు సర్వసాధారణం అవుతున్నాయి. సాధారణంగా కొనుగోళ్లపై రివార్డులుగా పొందిన డిస్కౌంట్‌లపై పన్ను ఉండదు, కానీ క్యాష్‌బ్యాక్ లేదా రివార్డులను డబ్బుగా మార్చి, విలువ ఒక సంవత్సరంలో రూ.50,000 దాటితే, అవి పన్నుకు లోబడి ఉండవచ్చు. ఆడిట్ సమయంలో క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్‌లను సమర్పించినప్పుడు, వాటిపై పెద్ద క్యాష్‌బ్యాక్‌లు కనిపించడం కూడా పన్ను ఆందోళనలను రేకెత్తిస్తుంది.ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 285 ప్రకారం.. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు సంవత్సరానికి రూ.10 లక్షలకు పైగా జరిగే పెద్ద లావాదేవీలను పన్ను శాఖకు నివేదించాలి. ఇందులో క్రెడిట్ కార్డ్ రూ.10 లక్షలకు పైగా జరిగే పెద్ద లావాదేవీలను పన్ను శాఖకు నివేదించాలి. ఇందులో క్రెడిట్ కార్డ్ చెల్లింపుల వివరాలు ఉంటాయి, ఖర్చు ప్రత్యేకతలు కాదు. దీని అర్థం మీరు స్నేహితుడికి చెల్లింపు చేసినప్పటికీ, అది మీ కి లింక్ చేయబడి ఉంటుంది. మీరు వేరే విధంగా నిరూపించకపోతే ఆ ఖర్చు మీదేనని శాఖ భావిస్తుంది.

మంగళవారం, డిసెంబర్ 30, 2025
నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక







# రాజాసాబ్ ట్రైలర్ 2.0...

## ఇది మరో లెవెల్!

హారర్, కామెడీ, రొమాన్స్ అంశాలతో కూడిన ఎంటర్‌టైనర్‌గా చిత్రం2026 సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రపంచవ్యాప్త రిలీజ్‌పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న కొత్త చిత్రం 'ది రాజాసాబ్' నుంచి ట్రైలర్ 2.0 విడుదలైంది. హారర్, కామెడీ, రొమాన్స్ అంశాల కలబోతగా ఉన్న ఈ ట్రైలర్, సినిమాపై అంచనాలను మరింత పెంచింది. భారీ విజువల్స్, అద్భుతమైన వీఎఫ్ఎక్స్‌తో కూడిన ఈ ట్రైలర్‌ను చూసి అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ చిత్రాన్ని 2026 జనవరి 9న సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.దర్శకుడు మారుతి తనదైన మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో ఈ సినిమాను తీర్చిదిద్దినట్లు ట్రైలర్‌ను బట్టి అర్థమవుతోంది. "నువ్వు ఒంటరివి కావు" అనే ట్యాగ్‌లైన్‌తో మొదలైన ఈ వీడియో, ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని ఇస్తానని హామీ ఇస్తోంది. ప్రభాస్ వింటేజ్ లుక్స్, కామెడీ టైమింగ్ ఆకట్టుకుంటున్నాయి. తమన్ అందించిన నేపథ్య సంగీతం ట్రైలర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది.పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రభాస్ సరసన మాళవికా మోహనన్, నిధి అగర్వాల్, రిధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. బాలీవుడ్ ప్రముఖ నటులు సంజయ్ దత్, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. తెలుగుతో పాటు హిందీ, తమిళ్, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# 'అప్పలసూరి'గా జగపతిబాబు...

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'. భారీ అంచనాల మధ్య రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా నుంచి చిత్రబృందం ఒక కీలక అప్డేట్ ఇచ్చింది. ఈ చిత్రంలో ప్రముఖ నటుడు జగపతిబాబు పోషిస్తున్న పాత్రను, ఆయన ఫస్ట్ లుక్‌ను సోమవారం అధికారికంగా విడుదల చేసింది.ఈ సినిమాలో జగపతిబాబు 'అప్పలసూరి' అనే శక్తివంతమైన, ప్రభావవంతమైన పాత్రలో కనిపించనున్నారు. ఆయన నటన మరోసారి మాస్టర్‌క్లాస్‌గా నిలుస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేసింది. విడుదల చేసిన పోస్టర్‌లో జగపతిబాబు తనదైన విలక్షణమైన లుక్‌తో ఆకట్టుకుంటున్నారు. అసలు, ఆ పోస్టర్ లో ఉన్నది జగపతిబాబే అనేలా ఆయన మేకప్ ఉంది. ఈ పాత్ర సినిమాకు చాలా కీలకం కానుందని తెలుస్తోంది. ఈ పాన్-ఇండియా చిత్రంలో రామ్ చరణ్‌కు జోడీగా జాన్వీ కపూర్ నటిస్తుండగా, కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్‌కుమార్ ఓ ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రాన్ని 2026 మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. భారీ తారాగణంతో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో విపరీతమైన ఆసక్తి నెలకొంది.




# 'శంబాల' పై ప్రభాస్ ప్రశంసలు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒకప్పుడు ఏడాదికి ఒక సినిమా అంటేనే అభిమానులకు పండగగా ఉండేది. కానీ ఇప్పుడు మాత్రం ప్రభాస్ వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా మారిపోయారు. భారీ బడ్జెట్ చిత్రాలు, విభిన్న కథలతో తన కెరీర్‌ను కొత్త దిశలో తీసుకెళ్తున్నారు. మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ప్రభాస్ తాజా చిత్రం 'రాజాసాబ్' విడుదలకు సిద్ధంగా ఉంది.హారర్, కామెడీ జానర్‌లో రూపొందిన ఈ చిత్రంలో ప్రభాస్ ఓ డిఫరెంట్ అవతార్‌లో కనిపించనున్నారు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాకు థమన్ సంగీతం అందించగా, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టి.జి. విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్ సినిమాపై అంచనాలను గణనీయంగా పెంచాయి. జనవరి 9న ఈ చిత్రం థియేటర్లలో సందడి చేయనుంది.ఇదిలా ఉండగా, తాజాగా ప్రభాస్ చేసిన ఒక సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. తన సినిమాల పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ, తోటి నటుల విజయాలను గుర్తించి అభినందించడం ప్రభాస్‌కు కొత్త కాదు. ఈసారి కూడా అదే చేశారు. టాలీవుడ్ హీరో ఆది సాయికుమార్ నటించిన 'శంబాల' సినిమా విజయం సాధించడంపై ప్రభాస్ స్పందించారు.ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా "ఆది అండ్ టీమ్‌కు కంగ్రాట్యులేషన్స్... 'శంబాల' సినిమా అద్భుతమైన విజయం సాధించింది" అంటూ ప్రశంసలు కురిపిస్తూ మూవీ పోస్టర్‌ను షేర్ చేశారు. ఆది సాయికుమార్, అర్చన అయ్యర్ జంటగా నటించిన 'శంబాల' సినిమాకు యుగంధర్ ముని దర్శకత్వం వహించారు. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభిమోజు, మహీధర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న విడుదలైన ఈ సినిమా ప్రేక్షకుల నుంచి మంచి స్పందనను పొందడమే కాకుండా, బాక్సాఫీస్ వద్ద కూడా నిలకడగా వసూళ్లు రాబడుతోంది.



# శ్రీవారిని దర్శించుకున్న ఛాంపియన్స్




తిరుమల శ్రీవారిని 'ఛాంపియన్' చిత్ర బృందం దర్శించుకుంది. సోమవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో సినిమా హీరో రోషన్, హీరోయిన్ అనస్వర రాజన్.. స్వామివారి సేవలో చిత్ర యూనిట్ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. తితిదే అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను వారికి అందజేశారు.

# రూ.600 కోట్లకు అల్లు అర్జున్-అట్లీ సినిమా డిజిటల్ రైట్స్?




టాలీవుడ్ హీరో అల్లు అర్జున్, కోలీవుడ్ మాస్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్ లో కొత్త చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో దీపికా పదుకొనే, మ ృణాల్ ఠాకూర్, రష్మిక మందన్న, జాన్వీ కపూర్ తదితర స్టార్ హీరోయిన్లు మెరవనున్నారని సమాచారం. అట్లీ, హాలీవుడ్ స్థాయి టెక్నీషియన్లను ఉపయోగించి అత్యాధునిక వీఎఫ్ఎక్స్ హంగులతో ఈ చిత్రాన్ని విజువల్ వండర్‌గా తీర్చిదిద్దుతున్నాడు. 2027 వేసవిలో రిలీజ్ కానున్న ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ మూవీ ఓటీటీ హక్కుల విషయంలో సరికొత్త రికార్డు స ృష్టించబోతున్నట్టు సమాచారం. నెట్‌ఫ్లిక్స్ డిజిటల్ రైట్స్ కోసం ఈ చిత్రానికి ఏకంగా రూ. 600 కోట్ల ఆఫర్ చేసినట్టు తెలుస్తోంది. ఇది అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2' కోసం పొందిన రూ. 275 కోట్ల రికార్డును రెట్టింపు కంటే ఎక్కువగా అధిగమించడం విశేషం. అదే జరిగితే... దాదాపు రూ. 1,000 కోట్ల బడ్జెట్‌లో రూపొందుతున్న ఈ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం ఇండియన్ సినీ చరిత్రలో అత్యధిక ఓటీటీ రేట్ సాధించిన సినిమా అవ్వనుంది.ఈ భారీ డీల్ వార్త సోషల్ మీడియాలో ఫ్యాన్స్ మధ్య పెద్ద చర్చకు కారణమవుతోంది. అల్లు అర్జున్ అభిమానులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ "ఇది మా హీరో రేంజ్" అంటూ సోషల్ మీడియా వేదికగా కామెంట్లు పెడుతున్నారు.

# లెనిన్ కోసం భాగ్య శ్రీ వెయిటింగ్..!

అందం, అభినయం ఉన్నా కూడా హిట్ అందుకోవడంలో కాస్త వెనుకబడి ఉంది అందాల భామ భాగ్య శ్రీ బోర్స్. పరొక్ట్ స్టార్ హీరోయిన్ మెటీరియల్ అయిన ఈ అమ్మడు తొలి సినిమా మిస్టర్ బచ్చన్ తోనే యూత్ ఆడియన్స్ కి హాట్ ఫేవరేట్ అయ్యింది. మిస్టర్ బచ్చన్ సరిగా మెప్పించలేకపోయినా విజయ్ దేవరకొండ కింగ్ డం తో సత్తా చాటుతుందని అనుకోగా ఆ సినిమాలో ఆమెది హీరోయిన్ కి తక్కువ సైడ్ రోల్ కి ఎక్కువ అన్నట్టుగా చేశారు. కనీసం ఆ సినిమాలో హీరో హీరోయిన్ మధ్య ఉన్న సాంగ్ కూడా తీసేసి భాగ్య శ్రీ ఫ్యాన్స్ ని హర్ట్ అయ్యేలా చేశారు.
ఆ సినిమా రిజల్ట్ ని ఊహించని భాగ్య శ్రీ కాస్త అప్సెట్ అయ్యింది. ఐతే నవంబర్ లో రెండు వారాల గ్యాప్ లో రెండు సినిమాలతో అలరించింది భాగ్య శ్రీ. అందులో ఒకటి కాంత కాగా మరొకటి రామ్ తో చేసిన ఆంధ్రా కింగ్ తాలూకా. రామ్ సినిమా కాస్త సందడి చేసినా కాంత ఎలా వచ్చిందో అలానే వెళ్లింది. ఆంధ్రా కింగ్ తాలూకా మంచి సినిమానే కానీ అది ఎందుకో ఆడియన్స్ సరిగా రిసీవ్ చేసుకోలేదు. ఆంధ్రా కింగ్ లో భాగ్య శ్రీ లుక్స్ ఆకట్టుకున్నాయి. ఐతే అమ్మడు నెక్ట్స్ అక్కినేని అఖిల్ తో లెనిన్ సినిమా చేస్తుంది. చేస్తున్న సినిమాలన్నీ రిలీజ్ ముందు బజ్ రావడం ఆఫ్టర్ రిలీజ్ నీరస పడేలా చేయడం భాగ్య శ్రీ కెరీర్ లో ఇప్పటి వరకు అది రిపీట్ అవుతూ వచ్చింది. ఐతే లెనిన్ విషయంలో అది జరగకూడదని అనుకుంటుంది భాగ్యం. కాంత, ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా ఆమె గ్లామర్ తో పాటు యాక్టింగ్ టాలెంట్ ని ఆడియన్స్ గుర్తించారు. లెనిన్ తో కమర్షియల్ హిట్ పడితే.. సో లెనిన్ తో కమర్షియల్ హిట్ పడితే అమ్మడు తిరిగి ఫాంలోకి వచ్చినట్టే అవుతుంది. అందుకే లెనిన్ సినిమా కోసం భాగ్య శ్రీ ఆసక్తిగా ఎదురుచూస్తుంది. అసలైతే అఖిల్ లెనిన్ కూడా నవంబర్ రిలీజ్ ప్లాన్ చేశారు కానీ పోస్ట్ ప్రొడక్షన్ ఇంకా కాస్త షూటింగ్ అవ్వకపోవడంతో నెక్ట్స్ ఇయర్ ఫిబ్రవరి లేదా సమ్మర్ రిలీజ్ అనుకుంటున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్, అన్నపూర? స్టూడియోస్ కలిసి లెనిన్ సినిమా నిర్మిస్తున్నారు. మురళి కిషోర్ అబ్బూరు డైరెక్ట్ చేస్తున్న లెనిన్ సినిమా నుంచి అప్పట్లో వచ్చిన టీజర్ ఇంప్రెస్ చేసింది. ఈ సినిమాలో ముందు హీరోయిన్ గా శ్రీలీలను అనుకోగా ఆమెతోనే టీజర్ వదిలారు. కానీ కొంత షెడ్యూల్ అయ్యాక శ్రీలీల డేట్స్ అడ్జెస్ట్ అవ్వట్లేదని ఆమె ప్లేస్ లో భాగ్య శ్రీని తీసుకున్నారు. మరి భాగ్య శ్రీ ఎదురుచూస్తున్న హిట్ సినిమా లెనిన్ అవుతుందా లేదా అన్నది ఆ సినిమా రిలీజ్ అయ్యాక తెలుస్తుంది.



# మార్చి 6న అల్లు శిరీష్ వివాహం



నటుడు అల్లు శిరీష్ త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్న విషయం తెలిసిందే. తన ప్రియురాలు నయనికతో అక్టోబర్‌లో నిశ్చితార్థం ఘనంగా జరిగింది. తాజాగా శిరీష్ తన పెళ్లి తేదీని వెల్లడించారు. వచ్చే ఏడాది మార్చి 6న వివాహం జరగనున్నట్లు తెలిపారు. ఇన్‌స్టాలో ట్రెండ్ అవుతోన్న ఓ పాటతో అల్లు అయాన్, అర్హలతో రీల్ చేస్తూ అధికారికంగా చెప్పారు. 'బాబాయ్ సంగీత్ ఎప్పుడు ఉంటుంది' అని వాళ్లు అడగ్గా.. 'మనం దక్షిణాది వాళ్లం.. అలాంటివి చేసుకోం' అని శిరీష్ అన్నారు. అయితే, పెళ్లి ఎక్కడ జరుగుతుంది అనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఇక అల్లు అర్జున్ - స్నేహారెడ్డి వివాహం కూడా 2011లో మార్చి 6నే జరగడం విశేషం.శిరీష్-నయనికల ప్రేమ ప్రయాణం వరుణ్- లావణ్యల పెళ్లి సమయంలో ప్రారంభమైంది. వీరి పెళ్లికి నటుడు నితిన్ సతీమణి షాలినితో కలిసి హాజరయ్యారు. షాలినితో ఆమె స్నేహితురాలు నయనిక కూడా వచ్చారు. తొలిసారి ఆమెను అప్పుడే చూసినట్లు శిరీష్ తెలిపారు. ఆ పరిచయం స్నేహంగా మారి ఇద్దరి మధ్య ప్రేమ చిగురించినట్లు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. 'మా పరిచయం ఎలా మొదలైందంటూ ఏదోఒక రోజు మా పిల్లలు అడిగితే ఇదే చెబుతా. నన్ను తమ సర్కిల్‌లో చేర్చుకున్న నయనిక స్నేహితులందరికీ థాంక్స్' అని చెప్పారు.

Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com